25-6Pg1exHMNWJQE.qxd:25-6Pg1exHMNWJQE.qxd 01/01/01 8:11 AM Page 1

ఆదివారం
గత వారం రోజుల్లో జరిగిన ముఖ్య ఘట్టాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 146 పేజీలు: 12 వెల: 6.50

హజ్ యాత్రలో 1,301 మంది మృతి

కేరళ పేరు మార్పునకు అసెంబ్లీ తీర్మానం 9లో



## కొలువుదీరిన కొత్త సభ

- ప్రమాణం చేసిన ప్రధాని, మంత్రులు
- 18వ లోక్‌సభ సమావేశాలు ఆరంభం
- ప్రొటెం స్పీకర్ నియామకంపై విపక్ష కూటమి నిరసన
- 26న స్పీకర్ ఎన్నిక, 27న ఉభయ సభల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. 18వ లోక్‌సభ తొలిరోజు సమావేశాల్లో ఎంపిలు, కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారాలుచేసారు. సమావేశాల ప్రారంభానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెమ్‌స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు షురూ అయ్యాయి.కేబినెట్ మంత్రులప్రమాణ స్వీకారాలు మెహతాబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ప్రమాణస్వీకారం అనంతరం ప్రధానిమోడీ, లోక్‌సభలో ఇతర నాయకులు మెహతాబ్‌ను అభినందిస్తూ ప్రసంగాలుచేసారు. తర్వాత ప్రధాని నరేంద్రమోడీ ముందుగా ప్రమాణస్వీకారంచేసారు. ఆతర్వాత కేంద్ర మంత్రులు మొత్తంగా తొలిరోజు ప్రమాణాలుచేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు ఎర్రన్నాయుడు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విద్యుత్‌మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులతోతో ప్రొటెమ్ స్పీకర్‌ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఇక వచ్చే రెండురోజులపాటు జరిగే సమావేశంలో ఇతర సభ్యుల >>2



సోమవారం పార్లమెంటుకు పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పలనాయుడు

## పార్లమెంటులో తెలుగు పరిమళం

### పంచెకట్టుతో వచ్చిన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అప్పల నాయుడు

### పురందేశ్వరి సహా నలుగురు ఎంపీలు తెలుగులో ప్రమాణం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లోక్‌సభ సభ్యులు ప్రమాణ స్వీకారం సమయంలో తెలుగుదనం వెల్లివిరిసింది.ఎపి నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు,సభ్యులు సోమవారం అచ్చతెలుగు ఆహార్యంలో వచ్చి తేట తెలుగులో ప్రమాణ స్వీకారం చేసారు.ఈ ముచ్చట దేశవ్యాప్తంగా ఎపి, తెలంగాణ, తెలుగువారున్న అనేక ప్రాంతాల్లోని ప్రజలను ఉప్పొంగింప చేసింది. తొలిపదాలతో "---అనే" అంటూ మన వాళ్లు ప్రమాణం చేస్తుంటే వర్తమానం భాషాభిమానం ఉప్పొంగింది. యాస మరిచి అందంగా ఈ దృశ్యాలను హృదయాల్లో పదిల పరుచుకుంది.18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రోటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేసిన మహా విశేషాన్ని సృష్టించారు.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు (టిడిపి), పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి), బండి సంజయ్ (బిజెపి), భూపతిరాజు శ్రీనివాసవర్మ (బిజెపి) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల >>2



సోమవారం కేబినెట్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు

## త్వరలో 7 శ్వేత పత్రాలు

- పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్న సిఎం చంద్రబాబు
- మంత్రిమండలి కీలక నిర్ణయం
- మెగా డిఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, సామాజిక పించను మొత్తాల పెంపు
- హెల్త్ విశ్వవిద్యాలయానికి తిరిగి ఎన్టీఆర్ పేరు
- గంజాయి నియంత్రణకు హోంమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.అధికారంలోకి రాగానే వాగ్దానాలను అమలు చేసేందుకు తాను తొలిసారి సంతకాలు చేసిన అయిదు అంశాలు తక్షణం అమలులోకి వస్తాయన్నారు.నూతనంగా రాష్ట్రంలో అధికారంలో వచ్చిన టిడిపి, జనసేన,బిజెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశం సోమవారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ భేటీలో పలు కీలకంశాలపై చర్చించారు.రాష్ట్ర ఆర్దిక పరిస్దితి,



కేబినెట్ మీటింగ్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

లాఅండ్ ఆర్డర్, పోలవరం,అమరావతి, విద్యుత్తు, పర్యావరణం, మద్యం అంశాలను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు అయిదు కీలక డాక్యుమెంట్లపై సంతకాలు చేసారు.

వీటిపై ఒక్కొక్కటిగా క్యాబినెట్‌లో చర్చ జరిగింది. తొలి సంతకం చేసిన మేగా డిఎస్సీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డిఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జూలై1 నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు.ఫించన్ల పెంపుపై మంత్రి వర్గంలో చర్చించారు.మేగా డిఎస్సీలో కేటగిరి వారిగా గమనించినప్పుడు ఎస్టీటీ 6371, పిఇటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781,పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52, ఇతర పోస్టులు ఉన్నాయి. >>2



సోమవారం శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వచ్చిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి, పలువురు ఎమ్మెల్యేలు 10

## గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

-మంత్రి కొల్లు రవీంద్ర బాధ్యతల స్వీకారం



సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టంచేసారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు. సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022వ సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న ఓఎన్జీసీ పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం నేచురల్ గ్యాస్ నిబంధన 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి >>2



సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన చలనచిత్ర నిర్మాతలు

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అండ

### తనను కలిసిన సినీ నిర్మాతలకు డిప్యూటీ సిఎం పవన్ హామీ

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.తెలుగు చిత్రరంగం నుంచి వచ్చిన తనకు పరిశ్రమ బాధలు తెలుసునన్నారు.తాను ఇప్పటికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన వాడిననే విషయం మరువద్దన్నారు.ఒక సినిమా నిర్మాణం దాని వెనుక కష్టాలు,నిర్మాతలు,దర్శకులు,నటులు పడుతున్న ఇక్కట్లు,సినిమాలు విడదలయి అవ్వకముందే జరిగే నేగిటివ్ ప్రచార ప్రభావంపై ఎటువంటిదో తనకు తెలుసున్నారు.తప్పకుండా ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అందరి సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు అడుగులు వేస్తామన్నారు.సినిమా చంద్రబాబుకు సినిమా వారి అభ్యున్నతి గురించి మంచి దూర దృష్టితో కూడిన ఆలోచన ఉందన్నారు.పవన్ కల్యాణ్‌తో తెలుగు సినీ నిర్మాతలు సోమవారం మధ్యాహ్నం తరువాత భేటీ అయ్యారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీరంగం విస్తరణకు ఉన్న అవకాశాలు, తదితర కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొన్న నిర్మాతలు..అక్కడి నుంచి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అప్పుడే తొలి క్యాబినెట్ భేటీ ముగిసిన తర్వాత అక్కడికి చేరుకున్న పవన్‌తో సమావేశమయ్యారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను పవన్‌కు నివేదించారు.

ఈ సమావేశంలో సినిమా టొగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సైతం ఉన్నారు. పవన్‌ను కలిసిన వారిలో ప్రముఖ నిర్మా తలు అల్లు అరవింద్, అశ్వనీదత్, సురేశ్‌బాబు, ఏఎం రత్నం, >>2

## తొలిసంతకాలు చేసిన లోకేష్

♦ మంత్రిగా బాధ్యతలు స్వీకారం ♦ విద్యాలయాలకు అత్యంత ప్రాధాన్యమిస్తానని వెల్లడి

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఐటి,విద్యా,ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సోమవారం సచివాలయంలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. పలు దస్త్రాలను ఆయన పరిశీలించారు. మెగా డిఎస్సీ సంబంధిత దస్త్రంపై నారా లోకేష్ మొదటి సంతకం చేసారు. 16,347 పోస్టుల భర్తీకి విధివిధానాలను క్యాబినేట్ ముందుపెట్టే ఫైల్‌పై ఆయన సంతకం పెట్టారు. అంతకు ముందుకు సచివాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు పండితులు వేద మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికారు. చాంబర్ లోకి నారా లోకేష్ ప్రవేశించిన తరువాత వేదాశీస్సులు అందించారు.

ఈ నడుమ బాధ్యతలను స్వీకరించిన అనంతరం నారా లోకేష్‌కు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు,తెలుగుదేశం పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.మంత్రులు వంగలపూడి అనిత,గుమ్మిడి సంధ్యారాణి, సవిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్,భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక లోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించే ముందు తనకుర్చికివేసిన కవర్లు తీసివేసారు. ఇలా ఎప్పుడు చేయవద్దని అందరి మాదిరిగానే తనకుర్చి ఉండాలన్నారు. తమ మంత్రిత్వశాఖలకు చెందిన పలు అంశాలపై లోకేష్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు.ప్రతి అంశాన్ని ప్రాధాన్యతతో కూడినదిగా భావించి పనిచేద్దామన్నారు.లోకేష్ బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఏపీలో పాఠశాలనుంచి ఉన్నత విద్య వరకు నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఐటిరంగంలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మానవ వనరుల రంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని ఉపాధ్యాయవర్గాలతో చర్చిస్తామన్నారు. మంత్రిగా లోకేష్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంలో ఉపాధ్యాయ, విద్యార్ధి సంఘాల



సోమవారం మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారా లోకేష్

నాయకులు ఆయనను స్వయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. వారితో లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ. విద్యార్ధి వర్గాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## ఉచిత సీట్ల జీవో రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీచేసిన జీవోను రద్దు చేస్తూ ఎపి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం పరిధిలో అన్‌ఎయిడెడ్ పాఠశాలలపై 25శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తూర్పుగోదావరి జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. ప్రభుత్వం జీవోలు జారీ 2022-23.2023-24 విద్యాసంవత్సరాలకుగాను ప్రైవెట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలను ప్రభుత్వ నిర్ణయాన్ని ఎపి హైకోర్టు తప్పుబట్టింది.ఈ నిర్ణయాన్ని తొందర పాటు చర్యగా అభివర్ణించింది. ఈ కేసులో పిటిషనర్ల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలను విన్పించారు.ఈ కేసులో జీవోలను రద్దు చేసినందున ప్రభుత్వ ఉత్తర్వులు అమలులో ఉండవని హైకోర్టు స్పష్టం చేసింది.

25-6pg2exHMNWJQE.qxd:25-6pg2exHMNWJQE.qxd 01/01/01 8:09 AM Page 1





సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వచ్చిన విజయనగరం ఎంపి అప్పల నాయుడు

# తెలుగు పరిమళం

>> క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.తొలుత ఎపి ఎంపీలకు అవకాశం రాగా..అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్ కలిశెట్టి అప్పల నాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయులు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంటుకు వచ్చారు. నేటి తరానికి అప్పుడెప్పుడో మన పుచ్చలపల్లి సుందరయ్య తదితర ప్రజా ప్రతినిధులు చట్టలకు సైకిళ్లపై వెళ్లిన గాథలు ఆశ్చర్యం కలిగించేవి. వారి అడుగు జాడల్లో యువ ప్రజాప్రతినిధులు లోక్‌సభ హాజరు కావడం అద్భుత దృశ్యం.

# ప్రభుత్వం అండ

>> ఎస్.రాధాకృష్ణ, దిల్ రాజు, ఎన్వీ ప్రసాద్, భోగవల్లి ప్రసాద్, డీవీవీ దానయ్య, సుప్రియ, బన్ని వాసు, నాగవంశీ, వంశీకృష్ణ, రవిశంకర్, నవీన్ యర్నేని తదితరులు ఉన్నారు. పవన్‌తో భేటీ అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ 'డిప్యూటీ సిఎం పవన్‌ను సినీ పరిశ్రమ తరపున అభినందించాం. అందరం కలిసి సరదాగా కాసేపు మాట్లాడుకున్నాం. సిఎం చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని పవన్‌ను కోరాం. అన్ని అసోసియేషన్లు కలిసి వచ్చి సిఎం చంద్రబాబును అభినందిస్తామని చెప్పాం. త్వరలోనే అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు. త్వరలో సినీ పరిశ్రమకు సంబంధించి సమస్యలపైర సిఎంతో చర్చిస్తాం, పరిశ్రమకు చాలా సమస్యలున్నాయి. సినిమా టికెట్లు రేట్ల పెంపు అనేది మాకు చాలా చిన్న విషయం. సీఎంను కలిసినపుడు రిప్రజెంటేషన్ రూపంలో మా సమస్యలు తెలియజేస్తాం" అన్నారు.

# త్వరలో 7 శ్వేత పత్రాలు

>> వీటన్నింటిని ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు.జులై1 నుంచి పెంచిన పింఛన్లు అందజేయాలని నిర్ణయించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు.'ఎన్టీఆర్ భరోసా' పేరుతో ఇక ఈ పథకం అమలులో ఉంటుంది.వృద్ధులు,వితంతువు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు,హిజ్రాలు, హెచ్‌ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల పింఛనను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు.వీరికి ఏప్రిల్ నుండే పెంపును అమలు చేయనున్నారు.జులై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెల్లలో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జులైలో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు.పూర్తి స్థాయిలో అస్వస్థత గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌ఛైర్‌లో ఉన్న వారికి ఇంతే రూ.5వేల పింఛను రూ.15వేలకు పెంచారు,కిడ్నీ,తలసేమియా, గుండె మార్పిడి చేసుకున్న వారికి,డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.కుష్టు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేల పింఛను ఇవ్వనున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలను మంత్రివర్గంలో చర్చించారు.వాటిని ఆమోదించారు. విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్ధరిస్తూ మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలు,అవినీతి,వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పేందుకు శ్వేత పత్రాలు విడుదల చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మొత్తం ఏడు అంశాల్లో శ్వేత పత్రాలు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ శ్వేతపత్రాల రూపకల్పనకై మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. మంత్రుల కమిటీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.ఇందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నెల 28 నుండి జులై18 వరకు ప్రతిరోజు, మూడు రోజులకు ఒక సారి పత్రాలు విడుదల గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు హోంమంత్రి అనిత నేతృత్వంలో మంత్రివర్గ ఉప కమిటీ వేశారు.ఈ కమిటీలో విద్యామంత్రి నారా లోకేష్ కూడా సభ్యుడిగా ఉంటారు. గిరిజన, ఆరోగ్య, రెవెన్యూ శాఖ మంత్రులు కమిటీలో ఉంటారు. మంత్రివర్గ సమావేశానికి ఉప ముఖ్య మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఆయనకు తొలిసారి శాసనసభకు రావడం,తొలిసారి కేబినెట్ సభా ప్రాంగణంలో అధికారికంగా హాజరు పుస్తకంలో సంతకం చేసి రావడం గమనార్హం.అయిదేళ్ల తరువాత నాలుగవ సారి ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్‌లో పలు కీలకాంశాలపై చర్చ జరిగింది. గతంలో శాసనమండలిలో సభ్యునిగా మంత్రి వర్గంలో పనిచేసిన నారా లోకేష్ ఈ సమావేశంలో ఎంఎల్ఏగా గెలిచి మినిస్టర్‌గా పాల్గొన్నారు.కేబినెట్ సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చినప్పుడు పలు విషయాలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు ప్రజా పాలనా వ్యవస్థను నిర్వీర్యం చేసాయన్నారు.పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం కీలకంగా మనం అడుగులు ముందుకు వేయాలన్నారు.



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

# అయోధ్య రామాలయం పనులు వచ్చే యేడాది మార్చి కల్లా పూర్తి

## - కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, జూన్ 24:** అయోధ్య రామమందిరం నిర్మాణ పనులను కమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా ఆదివారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రామమందిరం మొదటి అంతస్తు నిర్మాణం 90 శాతం పూర్తయ్యిందని పేర్కొన్నారు. వచ్చే జూలై నాటికి తొలి అంతస్తు పూర్తిగా సిద్ధమవుతుందన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2025 మార్చి నాటికి ప్రాకారం తోసహా మందిర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ఆ తర్వాత తొలి అంతస్తులో రామ్ దర్బార్ విగ్రహాలను పాలరాతిలో తయారు చేయనున్నట్లు నృపేంద్ర పేర్కొన్నారు.

ఇందుకోసం రాజస్థాన్‌కు చెందిన నలుగురు శిల్పులతో చర్చలు జరిపారని.. టెండర్ ప్రక్రియ సైతం జారీ చేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరు లోగా టెండర్లు తెరువనున్నట్లు చెప్పారు. విగ్రహ తయారీకి శిల్పిని ఎంపిక చేస్తారన్నారు. ఇదిలా ఉండగా.. గర్భాలయంలో కొలువుదీరిన రామ్ ల్లాను దర్శించుకునేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ప్రస్తుతం నిత్యం లక్షమందికిపైగా భక్తులు తరలివస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇప్పటిరకు దాదాపు రెండు కోట్ల మందికిపైగా దర్శనం చేసుకున్నారు.

# మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తాం

## - ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 24:** 18వ లోక్‌సభ తొలి సమావేశాల కోసం మోడీ పార్లమెంటుకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయం తీసుకుంటామని ప్రధాని అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో 18వ లోక్‌సభ సమావేశమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు మోడీ స్వాగతం పలికారు. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మా విధానాలను, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్తఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి అని మోడీ అన్నారు. ఇక 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతామన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతామన్న ప్రధాని భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు రేపటితో 50 ఏళ్లు అని ప్రధాని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను అన్యాయంగా జైల్లలో పెట్టారు. 50 ఏళ్ల కిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# 26 నుంచి పవన్ వారాహి అమ్మవారి దీక్ష

**అమరావతి, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఈనెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజులపాటు ఆయన దీక్ష చేయనున్నారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు,ద్రవహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ వారాహి విజయయాత్ర చేపట్టారు.ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

# కొలువుదీరిన కొత్త సభ

>> ప్రమాణ స్వీకారాలకు సీనియర్ సభ్యులు రాధామోహన్‌సింగ్; ఫగ్గన్‌సింగ్ కులస్తేలు సహకరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్‌ప్రకటించింది. కాగా తొలిరోజు 280 మంది సభ్యులవరకూ ప్రమాణం చేయాల్సి ఉంది. అయితే అందరూ హాజరుకాలేదు. 26వ తేదీ స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు వేస్తారు. 27న రాజ్యసభ కూడా ప్రారంభం అవుతుంది. 26నే పూర్తికాలపు స్పీకర్ ఎన్నిక తర్వాత సభా కార్యక్రమాలుయధావిధిగా సాగుతాయి లేదా తదుపరి తేదీకి వాయిదాపడతాయి. కాగా 27వ తేదీనే ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా సోమవారంనుంచి ప్రారంభం అయిన సమావేశాలు వచ్చే జులై 3వరకూ కొనసాగుతాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధర్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు వంటివి కొనసాగుతాయి. కాగా లోక్‌సభలో గంటకు 28 మంది ఎంపిలుప్రమాణం చేసేలా షెడ్యూలు ఖరారుచేసారు. తొలిరోజు 280 మంది తర్వాత రోజు మిగిలిన అందరిచేత ప్రమాణం చేయిస్తారు. ఉదయం 11నుంచి సాయంత్రం ఆరువరకూ ప్రమాణస్వీకరాలు జరుగుతాయి. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతిప్రసంగం తర్వాత సభ వర్షాకాల సమావేశాలనిమ్తిం జులై 22వ తేదీ సమావేశం అవుతుంది. అప్పుడే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్యానెల్ ఛైర్‌పర్సన్లుగా హాజరుకాని విపక్ష సభ్యులు**

కాగా విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్‌సభ్యుడు కోడికున్నిన్ సురేష్‌నుకాదని మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా ప్రకటించడాన్ని ప్యానెల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్లనే విపక్షనేతలు సురేష్, టిఆర్‌బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్‌లు నేటిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్యానెల్ ఛైర్స్‌ర్సన్స్‌గా పాల్గొన లేదు. అంతేకాకుండా పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తుననిరసనకు దిగారు. ఎనిమిదిసార్లు ఎన్నికైన సురేష్‌ను కాదని బిజెపిరాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, ఎన్డీయే అనుసరిస్తునవిధానాలనువ్యతిరేకిస్తామని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని కూటమి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. విపక్ష ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంటు సముదాయంలోని పాతభవనం వద్ద కలుసుకుని అక్కడినుంచి కొత్తభవనం వరకూ ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకూ మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరుప్రతులు చేతపట్టుకుని కొంతసేపు నిరసన ప్రదర్శనచేసారు. అనంతరం ఒకేసారి విపక్ష సభ్యులు లోక్‌షభలోకి వెళ్లారు. 293 మంది సభ్యులతో ఎన్డీయే పక్షం కొనసాగుతుంటే ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 మంది సభ్యుల బలం ఉంది. వీరిలో కాంగ్రెస్‌బలం 99 మందివరకూ ఉన్నారు. అలాగే బిజెపికివ న్డీయే కూటమిలో 240 మందివరకూ మద్దతు ఉంది. దీన్నిబట్టిచూస్తే ప్రతిపక్షాలకు ఉపసభా పతి పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వస్తోంది. లేనిపక్షంలో స్పీకర్ ఎన్నికకు ఏకాభిప్రాయసాధన వీలుపడదని, పోటీకి ఇండియా కూటమి అభ్యర్థిని దించాల్సిందేనని నేతలు నిర్ణయించారు. దీన్నిబట్టిచూస్తే 26వ తేదీ ప్రమాణస్వీకారాలుపూర్తయిన తర్వాత స్పీకర్ ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# గనులు, ఎక్సైజ్ పూర్తి ప్రక్షాళన

>> 2040 సంవత్సరం వరకూ ఈ లైసెన్స్ పునరుద్ధరణ చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మద్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మద్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాల కనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్థవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

తమకు ఇటువంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి రాష్ట్ర ప్రజలకు శిరసాభినందనాలు చేస్తున్నట్లు తెలిపారు. నేడు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్రను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ డైరక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాధవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/06/24

| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 082921 | 1st Prize Rs.100000/- 324491 |
| 2nd Prize Rs.7000/- 74643 | 2nd Prize Rs.7000/- 32029 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04579 04755 10415 14651 15208 | 01081 06298 19919 28500 28538 |
| 40946 45408 64990 88290 93941 | 44490 57018 81240 91156 92176 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0244 0461 0533 0539 3278 3694 3809 | 2032 2785 2931 4494 5216 6623 7605 |
| 6339 6974 7964 | 8173 9217 9444 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2184 3074 3493 3779 3922 5360 6470 | 0558 0844 2287 3080 3680 4176 4637 |
| 7116 9204 9367 | 7084 7834 9835 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 0995 2409 3685 5343 8050 9363 | 0013 1471 3378 4661 6129 7207 8479 |
| 0128 1047 2424 3878 5413 8061 9422 | 0019 1478 3410 4736 6139 7407 8592 |
| 0133 1087 2478 3897 5730 8076 9452 | 0061 1497 3497 4839 6341 7451 8604 |
| 0138 1161 2510 4194 6197 8390 9565 | 0152 1631 3609 4893 6346 7551 8743 |
| 0156 1188 2587 4215 6293 8405 9588 | 0174 1662 3642 4899 6533 7592 8893 |
| 0222 1195 2709 4351 6330 8477 9641 | 0185 1812 3671 4907 6534 7620 8923 |
| 0232 1213 2969 4628 6658 8494 9655 | 0249 2080 3768 5098 6589 7705 9169 |
| 0239 1287 2991 4754 6791 8520 9668 | 0392 2119 3899 5220 6690 8010 9287 |
| 0272 1518 3143 5000 6911 8552 9716 | 0394 2396 3990 5231 6850 8070 9457 |
| 0294 1536 3220 5085 7007 8601 9983 | 0474 2598 4026 5257 6926 8139 9534 |
| 0311 1539 3332 5088 7105 8787 | 0640 2981 4141 5294 6935 8251 |
| 0451 1556 3510 5161 7248 8901 | 0897 3069 4147 5305 6953 8319 |
| 0542 1656 3556 5181 7360 8978 | 0940 3171 4256 5860 7076 8329 |
| 0727 1988 3558 5279 7384 9067 | 1299 3179 4349 5915 7116 8361 |
| 0883 2225 3601 5301 7408 9289 | 1325 3229 4557 6062 7170 8432 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/06/24

| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 992948 | 1st Prize Rs.100000/- 131575 |
| 2nd Prize Rs.7000/- 88803 | 2nd Prize Rs.7000/- 03828 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01725 02869 04981 07232 23162 | 17100 20107 37280 39670 45576 |
| 43712 52911 70609 76151 81088 | 75127 82597 83991 92786 95015 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0154 1327 3119 3502 5280 5665 5763 | 1586 1677 2425 2903 3635 3751 7888 |
| 7244 8700 9564 | 7911 8483 8894 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0518 3512 3572 3660 3713 4975 6430 | 0133 0910 2249 2771 3313 3379 4749 |
| 7329 7464 7571 | 5082 7503 9037 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1359 2786 4595 5941 7275 9141 | 0024 1893 2824 4356 6235 7666 9121 |
| 0174 1522 2898 4609 6185 7277 9167 | 0051 1956 3172 4495 6250 7667 9426 |
| 0220 1553 2903 4693 6261 7384 9360 | 0083 2018 3231 4496 6385 7689 9482 |
| 0235 1586 2995 4710 6289 7408 9485 | 0228 2059 3340 4561 6394 7854 9636 |
| 0304 1626 3087 4780 6329 7494 9506 | 0425 2061 3448 4599 6434 8147 9789 |
| 0362 1636 3138 4792 6375 8013 9672 | 0456 2180 3457 4702 6478 8149 9813 |
| 0399 1676 3228 4837 6404 8054 9763 | 0643 2264 3712 4812 6530 8347 9922 |
| 0441 1813 3841 4910 6493 8181 9769 | 0989 2270 3835 4846 6585 8379 9927 |
| 0555 1891 3959 4939 6545 8202 9908 | 1131 2282 3851 4865 6589 8413 9989 |
| 0681 2081 4124 5023 6571 8203 9970 | 1215 2312 3987 4878 6799 8476 9993 |
| 0930 2128 4191 5381 6606 8391 | 1216 2427 4080 4895 6847 8478 |
| 0953 2338 4272 5637 6663 8734 | 1279 2453 4091 5235 7095 8647 |
| 1157 2419 4474 5688 7051 8899 | 1360 2477 4097 5678 7178 8729 |
| 1203 2655 4563 5893 7230 8975 | 1370 2530 4117 5871 7216 8902 |
| 1210 2766 4568 5918 7246 9020 | 1459 2802 4300 5996 7610 8939 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/06/24

| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.100000/- 458284 | 1st Prize Rs.50000/- 672324 |
| 2nd Prize Rs.7000/- 05690 | 2nd Prize Rs.7000/- 31471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09545 22995 50610 53867 59875 | 03411 03885 34003 54330 65107 |
| 72160 72896 81682 91608 99655 | 70552 75337 78414 85502 95737 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0083 0251 0494 0645 1432 2132 3381 | 0284 0652 2954 3275 3529 4600 5261 |
| 3705 4778 5430 | 6673 9109 9305 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1417 1695 3650 4667 5179 6333 6843 | 1216 2400 2960 4146 4741 6329 8175 |
| 7559 7648 8732 | 9154 9441 9767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1818 3247 4406 5666 7503 9306 | 0026 1145 3613 5323 6764 7733 9247 |
| 0193 1878 3290 4456 5681 7752 9416 | 0202 1391 3663 5358 6805 7763 9350 |
| 0364 2035 3404 4494 5774 7768 9425 | 0398 1626 3792 5399 6821 7805 9580 |
| 0655 2068 3411 4613 6284 7884 9538 | 0419 1856 4133 5428 6822 7945 9635 |
| 0811 2076 3414 4882 6290 7950 9541 | 0436 1944 4196 5865 6882 7992 9669 |
| 1004 2237 3541 4991 6305 8075 9603 | 0518 1952 4235 5909 7080 8180 9761 |
| 1015 2295 3567 5225 6552 8271 9784 | 0520 2016 4239 6140 7088 8206 9787 |
| 1098 2354 3772 5226 6592 8655 9799 | 0522 2488 4244 6166 7106 8238 9872 |
| 1176 2470 3913 5244 6623 8663 9967 | 0567 2536 4410 6219 7221 8286 9924 |
| 1211 2603 3957 5258 6716 8694 9983 | 0648 2607 4431 6249 7272 8512 9990 |
| 1254 2654 3958 5267 6718 8734 | 0650 2716 5006 6350 7353 8873 |
| 1345 2661 4076 5289 6789 8778 | 0802 2767 5070 6396 7363 9003 |
| 1367 2671 4165 5296 6825 8916 | 0843 3130 5109 6477 7516 9023 |
| 1504 2706 4214 5495 7426 8933 | 0869 3423 5221 6510 7586 9062 |
| 1751 2888 4260 5610 7431 9005 | 0979 3490 5228 6645 7643 9112 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 967450 | 1st Prize Rs.50000/- 583638 |
| 2nd Prize Rs.7000/- 59905 | 2nd Prize Rs.7000/- 92518 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06815 11634 14012 14646 20948 | 04145 06611 07998 22033 46399 |
| 23688 69000 76007 95407 98571 | 47121 54234 54930 57029 78475 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1107 1648 2031 3024 3743 4101 5256 | 0054 0064 2848 3307 4338 5883 6336 |
| 7368 8558 9999 | 7117 7543 9062 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0041 0346 1930 4598 5063 5340 5922 | 0344 1886 2591 4885 5371 6159 7670 |
| 6519 7874 8585 | 9218 9227 9684 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0215 1358 2732 4299 5257 6646 8642 | 0031 1322 3060 4140 5952 6921 8585 |
| 0278 1416 2827 4300 5583 6668 8912 | 0034 1373 3182 4538 6027 6992 8601 |
| 0302 1419 2977 4366 5700 7231 8931 | 0075 1385 3187 4598 6157 7262 8821 |
| 0308 1491 3291 4402 5870 7451 8956 | 0147 1488 3203 4751 6353 7555 8851 |
| 0505 1534 3380 4452 5876 7567 9032 | 0156 1953 3357 4830 6392 7713 8878 |
| 0532 1718 3483 4496 5879 7580 9191 | 0223 1964 3575 4879 6449 7732 9185 |
| 0584 1789 3516 4507 5902 7692 9411 | 0577 2110 3596 5165 6529 7955 9743 |
| 0703 2113 3609 4597 5907 7840 9425 | 0587 2433 3677 5407 6634 8005 9819 |
| 0722 2127 3667 4804 6021 7845 9486 | 0671 2549 3806 5601 6701 8114 9861 |
| 0753 2218 3855 4821 6081 8012 9927 | 0833 2691 3822 5709 6724 8129 9884 |
| 0807 2303 3879 4846 6428 8069 | 0855 2722 3845 5746 6733 8160 |
| 0965 2381 3894 4975 6436 8201 | 0940 2730 3922 5819 6760 8266 |
| 1057 2391 3932 4985 6495 8284 | 1034 2859 3927 5875 6767 8374 |
| 1083 2448 4085 5115 6580 8366 | 1107 2936 3961 5903 6814 8387 |
| 1118 2666 4217 5172 6608 8500 | 1261 3055 4123 5913 6868 8393 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/06/24

| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.50000/- 662447 | 1st Prize Rs.50000/- 237740 |
| 2nd Prize Rs.7000/- 34998 | 2nd Prize Rs.7000/- 56707 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25516 30708 47280 56870 72487 | 09277 39161 41758 41996 49410 |
| 74025 74077 82319 83074 97263 | 53332 63760 71859 83748 96618 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0549 0995 1561 1579 3985 5277 5343 | 0468 0990 1716 3174 6372 6463 6762 |
| 6403 7791 8908 | 7042 7137 9171 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0641 1058 1458 1815 2055 4024 6903 | 1681 1945 2053 3586 3636 3865 4457 |
| 7197 7918 8031 | 4786 5478 5561 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1578 3166 4432 5790 7710 9352 | 0032 1427 3039 5135 6318 7978 8967 |
| 0120 1688 3202 4477 5946 7961 9384 | 0088 1457 3120 5148 6496 8039 9047 |
| 0156 1697 3231 4566 6144 8126 9396 | 0148 1612 3277 5177 6525 8071 9332 |
| 0275 1723 3263 4581 6307 8180 9420 | 0181 1644 3291 5222 6630 8165 9354 |
| 0358 2054 3335 4723 6424 8221 9455 | 0233 1698 3606 5251 6667 8337 9640 |
| 0443 2099 3412 4835 6447 8244 9727 | 0253 1877 3815 5347 6732 8348 9676 |
| 0541 2495 3461 5107 6766 8257 9728 | 0542 2007 3966 5567 6851 8363 9695 |
| 0627 2496 3597 5125 6863 8578 9816 | 0608 2159 4187 5642 6923 8431 9829 |
| 0807 2526 3910 5225 6983 8686 9821 | 1010 2261 4232 5808 7016 8459 9874 |
| 0857 2593 3926 5226 7018 8689 9936 | 1148 2386 4253 5940 7301 8657 9937 |
| 1012 2611 3997 5240 7043 8854 | 1163 2481 4298 5981 7341 8672 |
| 1085 2962 4048 5263 7292 9080 | 1211 2525 4307 6142 7587 8682 |
| 1217 3040 4185 5360 7497 9157 | 1218 2576 4365 6145 7697 8695 |
| 1373 3087 4309 5386 7565 9257 | 1266 2807 4427 6165 7803 8775 |
| 1536 3104 4344 5673 7645 9332 | 1420 2863 4651 6290 7891 8843 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/06/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 795513 | 1st Prize Rs.50000/- 859981 |
| 2nd Prize Rs.7000/- 62426 | 2nd Prize Rs.7000/- 48954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16483 27360 27951 49815 51855 | 15116 26709 37825 48393 59338 |
| 62138 73547 84554 84845 95818 | 61292 61774 72251 83574 94545 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3713 4359 4535 4949 4985 5505 5666 | 0577 1375 2227 2560 3152 5239 6487 |
| 6129 6973 9404 | 7079 7086 7721 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0257 0575 1824 2576 3724 5679 5912 | 3805 4556 4704 4709 4726 5040 6313 |
| 6816 7049 9421 | 6334 6707 7200 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1617 3071 4127 5613 7150 9354 | 0373 1523 3110 4442 5626 7969 9538 |
| 0123 1638 3215 4435 5665 7211 9518 | 0378 1569 3253 4588 5774 7989 9552 |
| 0319 1644 3243 4619 5669 7552 9589 | 0400 1721 3275 4677 5775 8040 9586 |
| 0392 1789 3311 4689 5761 7606 9627 | 0415 1732 3418 4743 6004 8044 9601 |
| 0514 1821 3324 4714 5895 7944 9749 | 0489 1867 3571 4837 6076 8318 9668 |
| 0664 1943 3478 4781 5919 8012 9750 | 0624 1883 3686 4844 6085 8343 9735 |
| 0684 2194 3546 4926 5993 8051 9759 | 0637 1976 3721 4957 6165 8386 9783 |
| 0935 2311 3571 4988 6006 8127 9784 | 0815 2310 3793 5013 6695 8521 9892 |
| 0942 2439 3648 5198 6070 8244 9864 | 1054 2329 3795 5062 6732 8530 9914 |
| 1175 2445 3771 5268 6144 8452 9940 | 1133 2388 3798 5131 6763 8543 9984 |
| 1181 2493 3790 5338 6151 8642 | 1170 2550 3932 5191 7168 8756 |
| 1224 2563 3879 5345 6263 8653 | 1243 2759 4117 5218 7389 9079 |
| 1339 2624 3901 5375 6707 8754 | 1336 2854 4211 5572 7436 9195 |
| 1347 2805 3951 5399 6716 9138 | 1382 2911 4263 5574 7507 9474 |
| 1515 2926 3959 5524 7082 9237 | 1464 2988 4303 5593 7823 9488 |

## వారం - వర్జ్యం

తేది : 25-06-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.11.11,
శ్రవణం మ.2.32,
వర్జ్యం సా.6.17-7.47,
దు.ఉ.8.21-9.14, 2) రా.12.09-1.02
శుభసమయం : ఉ.6.20-7.20,
సా.5.30-6.35
రాహుకాలం : సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులు ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్య సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన అవరోధాలు కొంత వరకు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-6Pg3exHMNWJQEP.qxd:25-6Pg3exHMNWJQEP.qxd 01/01/01 6:24 AM Page 1



## గుంతకల్లు-కర్నూలు మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

### - కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి

**గుంతకల్లు రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** రాష్ట్రం లోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లుల మధ్య రద్దు చేసిన రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని ప్రయాణికుల కోరుతున్నారు. గతంలో గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య నెంబర్ 77414/57467 పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంతకల్లు-కాచిగూడ- గుంతకల్లుల మధ్య 07671/70 రెండేసి చొప్పున పాసింజర్ రైలు సర్వీసులు తిరిగేవి. కోవిడ్-19 కారణంగా రైల్వే శాఖ ఈ రైళ్లను కూడా రద్దు చేసింది. కాలక్రమేణా గుంతకల్లు-కాచిగూడ-గుంతకల్లు రైళ్లను పునరుద్ధరించినప్పటికీ, గుంతకల్లు-కర్నూలు- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను పునరుద్ధరించలేదు. సరికదా, హైదరాబాద్ డివిజన్ పరిధిలోని గద్వాల- మహబూబ్‌నగర్‌ల మధ్య జరుగుతున్న డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం పనులను సాకుగా చూపి వీటిని కూడా రద్దు చేశారు. దీంతో నిత్యం గుంతకల్లు-ద్రోణాచలం-కర్నూలు-గుంతకల్లు మధ్య రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, దినసరి కూలీలు వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రైల్వే నిర్వహణ విభాగం అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కనీసం గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు మధ్య పాసింజర్ రైలు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# మంచిరోజులొస్తాయి.. భయపడొద్దు

### - కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం
### - మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :** మనకు మంచిరోజులొస్తాయి, ఎవరూ భయపడకూడదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉందని, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. మళ్లీ ప్రజల్లోకి వస్తానని, భవిష్యత్తు మనదేనని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు జగన్ ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతోపాటు వైఎస్ఆర్‌సీపీ తోడుగా ఉంటుందని, వైఎస్ జగన్ భరోసాఇచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్యనేతలు పాల్గొన్నారు.

**- ఆప్యాయంగా పలకరింపు:** జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆప్యాయంగా పలకిరస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. పులివెందులకు భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను ఓపికతో జగన్ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

**- ముగిసిన వైఎస్ జగన్ పర్యటన :** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చి మూడు రోజుల పాటు అందుబాటులో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వినతులు స్వీకరించారు. జగన్‌ను కలిసేందుకు మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి భారీగా అభిమానులు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం వరకు ప్రజాదర్బార్ నిర్వహించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరులోని నివాసానికి చేరుకున్నారు.

**- ముఖ్య నాయకులపై ఆగ్రహం :** వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులపై ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ కష్టపడిన వారికి కాకుండా వేరే వారికి పనులు కట్టబెట్టడం జరిగిందని పలువురు ఆరోపించడంతో ఈ విషయమై ముఖ్య నేతలను జగన్ మందలించినట్లు తెలుస్తోంది. అలాగే వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఎందుకు తమ దృష్టికి తీసుకురాలేదని ఆ నేతలపై జగన్ అసహనం వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు ఆలయంపై ఇఒ అవగాహన

### - భక్తులకు సమయపాలనపై ఆరా



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదికాలం నుండి కొనసాగుతున్న స్వామివారి నిత్య కైంకర్యాలు, ఆర్జితసేవలు సుప్రభాత సేవనుండి ఏకాంతసేవ వరకు వివరాలను టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అవగాహన కల్పించుకున్నారు. స్వామివారి ఆలయం, చరిత్ర, విశిష్టత, వాస్తుశిల్పం, సంబంధిత విశేషాలపై సవివరంగా సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం అతిథి గృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమావేశం నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి సేవలు, దర్శన సమయం వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా ఆలయ చరిత్ర, వైఖానస ఆగమం, జీయంగార్ల వ్యవస్థ, వివిధ ఆచార వ్యవహారాలు, నిత్య,వార,మాస ,వార్షిక సేవా కార్యక్రమాలు నిర్వహణపై అవగాహన కల్పించుకున్నారు. ఆలయంలో ఉదయం సేవలు, విఐపి దర్శనం, సర్వదర్శనం, ఆర్జితసేవలు ఇతర దర్శనాలు కల్పించే విషయంగా సమీక్షించారు. అమలవుతున్న దర్శనాల సమయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో తిరుమల ఆలయంలో మరింత ప్రక్షాళన చేసి, సామాన్య భక్తులకు ఆలయంలోనికి చేరువగా వెళ్ళే మార్గాన్ని అన్వేషించి, వీలైనంత త్వరగా సంతోష దర్శనం చేయించనున్నారనేది తెలుస్తోంది.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలు సమర్పిస్తున్నారు. సోమవారం ఉదయం జార్ఖండ్‌కు చెందిన సరళ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం టిటిడి ట్రస్టులకు 20లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల్లో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు, అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు అందించారు. సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఒ శ్యామలరావుకు డిడిలు అందజేశారు.



## కొండపై వైఎస్సార్సీ నేతల మఠాలను స్వాధీనం చేసుకోవాలి :జనసేన

**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తుల పేరుతో పలు మఠాధిపతులు, స్వామీజీలు నిర్మించిన మఠాలు వైసిపి నేతల చేతుల్లో ఉన్నాయని, వాటిని టిటిడి స్వాధీనం చేసుకోవాలని జనసేననేతలు డిమాండ్ చేశారు. తిరుమలలోని గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖ శారదాపీఠంకు చెందిన స్వరూపానందస్వామి మఠం అక్రమంగా నిర్మించారని, అంతేగాక అదనంగా స్థలం ఆక్రమించుకుని మరింతగా నిర్మాణలు చేశారని జనసేన నేతలు ఆరోపించారు. తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు,కిషోర్,మంజుతో కలసి విశాఖ శారదాపీఠం మఠం, ఇతర మఠాలను తనిఖీ చేశారు. తిరుమలలో స్వరూపానందస్వామి నిబంధనలను,చట్టాన్ని అతిక్రమించి స్టార్ హోటళ్ళను తలపించేలా కొండపై అక్రమంగా కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. వైసిపి నేతలు మఠాల పేరుతో పెద్ద ఎత్తున భక్తులను దోపిడీ చేస్తున్నారని, అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారన్నారు.



వీటన్నిటినీ జనసేన అడ్డుకుని అక్రమ కట్టడాలను తొలగించేలా టిటిడి ఇఒ శ్యామలరావు దృష్టికి తీసుకెళతామన్నారు. మఠాలు నిర్వహిస్తున్న వారు మాత్రం కొండపై భక్తుల వద్ద పెద్దఎత్తున దోపిడీకి పాల్పడు తున్నారని కిరణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలను అడ్డుకుని నియంత్రిస్తుందన్నారు.

## గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన డా. హరి జవహర్‌లాల్

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ కార్యదర్శిగా నియమితులైన ఎల్ఎఫ్‌బి, ఐఎమ్ఎస్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ డా.ఎం.హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో ఆయన సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్ స్థానంలో డా.హరి జవహర్ లాల్ నియమితులయ్యారు. సోమవారం రాజ్‌భవన్‌కు చేరుకున్న డా.హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి. నారాయణ స్వామి, గవర్నర్ ఎడిసిలు మేజర్ దీపక్ శర్మ, శ్రీ ఎన్.వి రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టరు హరి జవహర్‌లాల్‌కు ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది డాక్టర్ హరి జవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌గా ఆధ్వర్యంలో వారి కార్యదర్శిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేసారు.



గవర్నర్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డా. హరి జవహర్‌లాల్

## బిజెపిలో చేరాల్సిన కర్మ, అవసరం నాకు లేదు

### - వైఎస్సార్సీ ఎంపి పి.మిథున్‌రెడ్డి



**విజయ వాడ, జూన్ 24, ప్రభాత వార్త ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరాల్సిన కర్మ, అవసరం తనకు లేవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు పి.మిథున్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పార్లమెంట్‌లో తాను పనిచేస్తానని తెలిపారు. లోక్‌సభ సభ్యునిగా ప్రమాణం చేసేందుకు పార్లమెంట్ సమావేశాలకు హాజరైన మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజంపేట ప్రజల మద్దతుతో మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యానన్నారు. హ్యాట్రిక్ విజయాలతో పార్లమెంటులో అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. మా పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలన్నారు. జాతీయ,రాష్ట్ర ప్రయోజనాలు ఉండే బిల్లులకు మద్దతిస్తామన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే వ్యతిరేకిస్తామన్నారు. బిజెపిలో నేను చేరతానంటూ కూటమి నేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారన్నారు.గతంలో తాను విపక్షంలో ఉన్నప్పుడు ఇదే రకమైన ప్రచారం చేసారన్నారు.వైఎస్ జగన్ నన్ను సొంత తమ్ముడిలా భావిస్తారన్నారు.తిరిగి తమ పార్టీకి పూర్వవైభవం జగన్ నేతృత్వంలో వస్తుందన్నారు. రాజంపేటలో అత్యధికంగా రహదారులు నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.మేము ప్రజలకు మంచి చేసామన్నారు.జగన్‌ను ప్రజలు ఇప్పటికి మాట మీద నిలబడే నేతగా అభిమానిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం షరతులు పెట్టలేదన్నారు.

కచ్చితంగా అతి కొద్ది కాలంలోనే ప్రజలు చంద్రబాబు మోసాన్ని గ్రహిస్తారన్నారు. మళ్ళీ, మళ్ళీ తాము రాష్ట్ర ప్రయోజనాలకే కట్టుబడి ఉన్నామని చెబుతున్నామన్నారు. ఆ దిశలోనే తమ పార్టీ పార్లమెంటులో వ్యవహరిస్తుందన్నారు.

## వీలైనంత త్వరగా భక్తులకు స్వామి దర్శనం

### - రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించాలి: టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల.జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగవైకుంఠమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా, త్వరగా స్వామి దర్శనమ్ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన ఇఒ తాజాగా సోమవారం తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నంద కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డితో కలసి తనిఖీ చేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,

ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరాతీశారు. యాత్రికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు నిర్దేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్నప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించిన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇఒ ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## కసాయి భర్తను కడతేర్చిన భార్య

**శ్రీకాకుళం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** కన్న కొడుకును హతమార్చడన్న కోపం.. గతంలో తననే అనుమానిస్తూ వేధించాడన్న కక్ష కలిసి భర్తనే హత్య చేసేందుకు ఓ భార్యను ప్రేరేపించాయి. ఫలితంగా కొంగ్ర కుప్పయ్య (55) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఎచ్చెర్ల మండలం కుప్పిలి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణానికి సంబంధించి పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం కుప్పిలి గ్రామానికి చెందిన కుప్పయ్య ఆదివారం రాత్రి ఇంటి డాబాపై నిద్రిస్తున్న సమయంలో అతని భార్య హారమ్మ (51) అర్ధరాత్రి సమయంలో కత్తితో అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తర్వాత నిందితురాలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుప్పయ్య, హారమ్మలకు నలుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా కుప్పయ్యకు భార్య ప్రవర్తనపై గతం నుంచి అనుమానం ఉండేది. పలుమార్లు ఆ విషయంలో భార్యను నిలదీసి గొడవలు పెట్టినా సొంత కుటుంబ సభ్యులు, ఊరిపెద్దలు తన భార్య హారమ్మనే సమర్థిస్తూ తనను మందలించడాన్ని తట్టుకోలేకపోయాడు.దాంతో కుటంబం మొత్తాన్ని అంతం చేయాలనుకున్నాడు. ఏడాది క్రితం జూన్ 27న అర్ధరాత్రి ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో కుప్పయ్య సరుగుడు తోటలు నరికే కత్తితో తొలుత పెద్దకుమారుడు తాతారావుపై దాడి చేసి నరికేశాడు. ఈ అలికిడికి మెలకువ వచ్చిన మిగతా కుటుంబ సభ్యులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా ఏ మాత్రం వెనక్కి తగ్గని కుప్పయ్య రెండో కొడుకు కామరాజుపై దాడి చేసి గాయపరిచాడు. దాంతో భయాందోళనతో మిగతావారు కేకలు పెట్టడం, చుట్టుప్రక్కకల వారు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో కుప్పయ్య పారిపోయాడు. రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది రోజుల్లోనే అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కేసు విచారణలో ఉండగానే కొన్ని నెలల క్రితం బెయిల్‌పై విడుదల య్యాడు. కానీ స్వగ్రామమైన కుప్పిలికి వెళ్లకుండా కుటుంబాన్ని పట్టించుకోకుండా శ్రీకాకుళం నగరంలోని కూలి పనులు చేసుకుంటూ గడపసాగాడు. ఈ తరుణంలో కుప్పిలిలో జరిగే అసిరితల్లి అమ్మవారి పండుగలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుప్పయ్య స్వగ్రామానికి వచ్చి ఇంటిలోనే ఉండడం ప్రారంభించాడు. అయితే పండుగలు పూర్తి అయినా కుప్పయ్య ఇంటి నుంచి కదలకపోవడాన్ని భార్య హారమ్మ ప్రశ్నించింది. తాను శ్రీకాకుళం తిరిగి వెళ్లనని ఇక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటానని కుప్పయ్య స్పష్టం చేశాడు. కానీ భర్త ఇంట్లో తనతో పాటు ఉండడం హారమ్మకు ఏమాత్రం ఇష్టం లేదు. గతంలో అనుమానాలతో తనను వేధించడం, అభ్యంతరం చెప్పిన కుమారుడిని హతమార్చాడన్న కారణంతో భర్త తమతో కలిసి ఉండడం హారమ్మకు ఇష్టం లేదు. దాంతో అర్ధరాత్రి నిద్రిస్తున్న కుప్పయ్యపై దాడి చేసి హతమార్చింది. స్వయంగా వచ్చి లొంగిపోయిన హారమ్మ ఇచ్చిన సమాచారం ప్రకారం సీఐ రామచంద్రరావు, పోలీస్ సిబ్బంది కుప్పిలి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. కేసు నమోదు చేసారు.



# కొండపై హాకర్ల రాజ్యం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి తమ కష్టాలు చెప్పుకుని మొక్కులు తీర్చుకుందామని వచ్చే భక్తులకు హాకర్ల దోపిడీ ఎక్కువైంది. ఎంతో భక్తిభావంతో... పవిత్రమైన మనసుతో తిరుమలకు చేరుకున్న భక్తులను అక్కడా ఇక్కడా అని గాకుండా కొండపై కాలుమోపగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ల నుండి స్వామివారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన తరువాత ఆలయం పరిసరాల్లో హాకర్లు పలురకాలుగా వెంటపడి ఇబ్బందులు పెడుతున్నారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ పరిసరాల్లో అనధికార హాకర్లు తమ ఇష్టారాజ్యంగా తయారై శీతల పానీయాలు, తినుబండరాలు,చివరకు స్వామి వారి పూజకు వినియోగించే వెండి వస్తువులు కూడా భక్తులకు బలవంతంగా అంటగడు తున్నారంటే వారి దోపిడీ ఏ పాటిదో అర్థమ వుతుంది. గత ఐదేళ్ళలో హాకర్లు ఎక్కువై వ్యాపారాల్లో గొడవలకు దిగి హత్యాయత్నాలకు పాల్పడిన ఘటనలు జరిగాయి. ఏకంగా సిఆర్ఒ, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో కూడా హాకర్లు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలో ఇద్దరు హాకర్లు గొడవకు దిగిన ఉదంతం తెలిసిందే. ఇలా హాకర్లను కట్టడిచేయడంలో టిటిడి విజిలెన్స్‌గానీ, పోలీసులు గానీ సాహసం చేయడం లేదంటే రాజకీయ ఒత్తిళ్ళు భయం తోనేననేది వాస్తవం. హాకర్లను, అనధికార హాకర్లను కట్టడిచేయాలని రెండురోజుల క్రిందట తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, తిరుమల కమిటీ నాయకులు రాజుయాదవ్, వెంకీ రాయల్ కలసి ఏకంగా టిటిడి ఇఒకు ఫిర్యాదు చేశారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో సర్వదర్శనం భక్తులు 40వేలమందివరకు ఉంటున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు 25వేలమంది వరకు ఉంటారు. క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే సాంప్రదాయ దుస్తులు ధరించకపోతే పంచలు విక్రయాలు అధికార లైసెన్స్‌ఉన్న వ్యాపారులే చేయాలి.

### అనధికార వ్యాపారాలపై కొరడా ఝుళిపిస్తారా?

## మృత్యుంజయస్వామికి అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం మృత్యుంజయ స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్య కళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషే కాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసారు.

## ఈ షాప్‌లపై విజిలెన్స్ దాడులు!

### - నిషేధిత సిగరెట్లు స్వాధీనం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 24, ప్రభాతవార్త :** నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆకస్మిక దాడులు నిర్వహించి నిషేధిత సిగరెట్లను స్వాధీన పర్చుకున్నారు. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని మూడు షాపులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూశాఖ, లీగల్ మెట్రోలజీ అధికారులు, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక గొల్లగూడెంలోని రామకృష్ణ వీధిలో గల ఎంఎస్ నిషిక ఎంటర్‌ప్రైజెస్‌ను తనిఖీ చేసి ఏడు బ్రాండ్లకు చెందిన బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్లు సుమారు రూ.14,33,600ల విలువైన వాటిని స్వాధీన పర్చుకున్నారు. తాళ్లరేవుకు చెందిన నున్నా వెంకట బుచ్చిరాజు గుంటూరుకు చెందిన వెంకట్ అనే వ్యక్తి నుంచి సిగరెట్లను సేకరించి, తన అల్లుడు ఎస్విఆర్ఎన్ఎస్ సోబిత్ ద్వారా నిషిక ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార ప్రాంగణంలో ఉంచి రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నాడని అధికారులు తెలిపారు.సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ఎం యాక్ట్ -2009 క్రింద నమోదు చేశారు.

అలాగే యర్రమిల్లి వారి వీధిలో గల మెస్సర్స్ వరలక్ష్మి జనరల్ మర్చంట్స్‌ను తనిఖీ చేసి బ్రాండెడ్ కాని హార్బర్ గోల్డ్, గోల్డ్ ఫిల్టర్, గోల్డ్ విమల్ మొదలగు నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించారు.

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క.

-జాన్సన్

# ప్రకృతితో పరాచకాలొద్దు!


విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి.ఇందుకు తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ వినాశనం వల్ల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలు తొలచి రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసే నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా కనుమరుగైపోతున్నదని స్పష్టంచేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీ లోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత కార్యక్రమం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టిగా కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతోపాటు భూకంపాలు కూడా తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికపరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో 2021లో ఒక్కరోజే ఏకంగా457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపు దాల్చి ముంచెత్తివేసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్న, చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబాయి నగరానికి ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. అలాగే తుఫాన్ల బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో గతంలో సంభవించిన తుఫాను సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతం శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాథూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇలా ఎన్నో వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరా ఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో, భూకంపాలు ఎప్పుడు ముంచు కొస్తాయో చెప్పలేని పరిస్థితి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే వాతావరణంలో అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈసారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అటు పంచాంగ శాస్త్ర కర్తలు, ఇటు వాతావరణ శాస్త్రజ్ఞులు అందరూ అంచనా లు వేసారు. అందుకు తగ్గట్టుగానే రోహిణికార్తెలో వర్షాలు కురియడంతో చాలా ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న, వేరుశనగ లాంటి మెట్టపంటలతో పాటు వరి వేసుకునేందుకు నారుమళ్లు కూడా తయారు చేసుకున్నారు. నైరుతి రుతుపవనాలు అదిగో వస్తున్నాయి, ఇదిగో వస్తున్నాయని, కేరళకు వచ్చేశాయంటూ పదేపదే చెప్పారు. అయితే ఏమైందోఏమోకానీ ఆ వర్షాలు అడ్రసు లేకుండాపోయాయి. వానల సంగతి అటుంచి ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. రోహిణికార్తెలో ఉండాల్సిన ఎండలు మృగశిర కార్తెలో విజృంభించాయి. వడగాల్పులతో మరణాలు చోటుచేసుకుంటున్నాయంటే ఉష్ణోగ్రత ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఏదిఏమైనా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## అవును అది గౌరవ సభ

**ఇది** గౌరవ సభ అని నూతన శాసనసభ నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ కొత్త శాసనసభ కొలువు తీరిన వాతావరణం పరిశీలిస్తే ప్రజాస్వామ్య దేవాలయం ఇంకా పవిత్రంగా నూతన సభలోఉండటం చాలాసంతోషం. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డిపై సభ చూపిన గౌరవం, మర్యాద గతశాసనసభకు పూర్తి భిన్నంగా ఉంది.గతసభలో ప్రతిపక్ష సభ్యులను వేధించిన విధానం, చంద్రబాబు, సతీమణిని, కుటుంబ సభ్యులను అవమానపరిచిన తీరు మనసులో పెట్టుకొని ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులను, జగన్‌ని అవమానపరచడం కానీ, మాటలు, నినాదాలతో ఎటువంటి గలాభా చేయవద్దని చంద్రబాబు తమ సభ్యులకు సూచించడం వారి హుందాతనాన్ని ప్రజాస్వామ్యదేశాలయాన్ని గౌరవించడం ఎంతో గొప్ప చర్య.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండ

## రైళ్ల రద్దుతో అవస్థలు

**ఈస్ట్‌కోస్ట్** రైల్వే పరిధిలోని వాల్తేరు రైల్వే డివిజన్‌లో వేలాది మంది నిత్యం ప్రయాణించే పేరొందిన రైళ్లను రద్దు చేస్తున్నారు. రైల్వేశాఖ ఆదాయమే ప్రధానమన్నట్టుగా వ్యవహరిస్తోంది. అధిక ఆదాయంవచ్చే వందే భారత్‌రైళ్లు నడపడం పైనే శ్రద్ధ చూపిస్తోంది. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన విజయవాడ డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భద్రతాపరమైన తనిఖీలు నిర్వహిస్తున్నారంటూ యేడాది కాలంగా సామాన్యులు ప్రయాణించే ప్రసిద్ధ రైళ్లను రద్దు చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు సాధారణ ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో రైళ్లు నడిచేలా చర్యలు తీసుకోవాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## ఆటోలలో భద్రత ప్రశ్నార్థకం

**విద్యార్థులను** బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటోడ్రైవర్ల అత్యాశతల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండుమంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు.ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పన్నుల మోత

**గత కొంతకాలంగా** కేంద్రప్రభుత్వం వారు దాదాపు ప్రతి వస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతివస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచనిపరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డూరమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలోనేమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివద్ధి చెందుతుండటం కడుశోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతరదేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి. మన దేశంలో బ్యాంక్‌పాస్ బుక్ తీసుకోవాలన్నా 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## మాతృభాషపై మక్కువ

**నిజాయితీగా** మాట్లాడితే మాతృభాష వద్దు అన్నా అందరికీ వస్తుంది. పూర్వంరోజుల్లో బ్రాహ్మణులు పంతుళ్లు,కర్ణాలు ఇళ్లకి వెళ్లి ఎక్కాలు, శతకాలు, వారు సంస్కృతంలో మాట్లాడితే చాలా బాగుంటుందనే భావనతో వారి భాష నేర్చుకోవాల్సిన అవసరం సామాన్య ప్రజలకు పల్లె ప్రజలకు ఉండేది. ఇప్పుడు వాటి అవసరంలేదు. ప్రతిఇంట్లో చదువుకునే వాళ్లు పెరిగినారు.మాతృభాష మాట్లాడగలరు.అనుమానం ఏమీలేదు. లగ్జరీస్ లైఫ్ గడపడానికి ఎదుటి వాళ్లను మోసం చేయడానికి మాత్రమే ఇంగ్లీష్ భాష మాట్లాడడం అవసరం. నిజానికి ఇప్పుడు అవసరమైనది అందరూ మాట్లాడవలసిన భాష హిందీ.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## పెరిగిపోతున్న నేరాలు

**ఇటీవల కాలంలో** కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడం చూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం.రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగిడబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడం లేదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పోలీసులకు ప్రాథమిక సూత్రాలు

**చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడవడం బాధ్యతగా నిర్వహిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు ముగిసిన వేళ పోలీసులు ఒకే ఒక మౌలికసూత్రాన్ని ఆలంబనగా చేసుకొని రాజ్యాంగబద్ధంగా విధులను నిర్వహించడం ఇకనుంచైనా మొదలు పెట్టే ప్రజలు సంతోషిస్తారు. పోలీసుల విధులను గౌరవిస్తూ సహకారం అందించడానికి ప్రయత్నిస్తారు. ఆ ఒక్క మౌలిక సూత్రం ఏమిటంటే పోలీసులు చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండటమే. అయితే కొందరు మేధావులు 'మరి ప్రభుత్వానికి పోలీసుల జవాబుదారీతనం ఉండదా?' అని తెలివిగా అడగవచ్చు. పోలీసులు చెప్పాల్సిన జవాబు 'తప్పకుండా' అని మాత్రమే! ఎందుకంటే ప్రభుత్వాలు చట్టబద్ధంగా ప్రజాస్వామ్యం పరధులలో ప్రజల అభీష్టం మేరకు అంటే ఓటు ద్వారా వచ్చినవే! ప్రభుత్వాలూ చట్టానికి జవాబుదారీగా ఉండక తప్పదు. మరి పోలీసులు చట్టాలను కాదని అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు? పోలీసులు (కొంతమంది) జవాబుగా ప్రభుత్వం శాసిస్తున్నది. అందుకే సక్రమం అనుకొని ఆ అరెస్టుల్లాంటివి చేస్తున్నాం అని చెబుతున్నారు. ప్రభుత్వం చట్టప్రకారం పోలీసులను శాసిస్తే విధి నిర్వహణలో భాగంగా పోలీసులు చేయక తప్పదు. అలా కాకుండా చట్టపరిధిని అతిక్రమించి శాసనాలను ఉల్లంఘించే చర్యలను వారి స్వలాభం కోసం చేయమంటే చేయడం కుదరదు అని విధుల నిర్వహణలో భాగంగా చెప్పక తప్పదు. పోలీసులు చట్టాలను అమలు చేయడానికి నియమించబడ్డవారు.ఉల్లంఘించడానికి కాదు. ఈ ప్రస్తావనా, విశ్లేషణా ప్రస్తుత పరిస్థితులలో పోలీసులు తమ పరధులు దాటి,చట్ట ఉల్లంఘనకు తలపడ్డుండటం వల్ల చేయక తప్పడం లేదు. వాస్తవాలు, చట్టాలూ, విధులూ అన్నీ ఒక పేజీలో భాగమే! ఆ పేజీనే పోలీసులు పదేపదే గుర్తు చేసుకోవాలి.సుప్రీంకోర్టు 2024 ( మే నెలలో ప్రజల స్వేచ్ఛకు సంబంధించి కీలకమైన తీర్పులు ఇచ్చింది. మొదటగా ఒక తీర్పును పరిగణనలోకి తీసుకున్నప్పుడు ముద్దాయిని కస్టడీలోకి, చార్జిషీటు వేయకమునుపు కొన్ని క్రిమినల్ కేసులలో తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్ట పరిచింది. కింది కోర్టులు ఈ జడ్జిమెంటులోని డైరెక్టివ్‌ను ఆచరిస్తే, నిజంగా కేసులు దర్యాప్తు చేసే పోలీసులకు పెద్ద ఊరట లభిస్తుంది. అరెస్టు రాద్ధాంతాన్ని సృష్టించే రాజకీయ నాయకుల నోళ్లకు తాళాలు వేసినట్లు అవుతుంది. ప్రతి ముద్దాయినీ అరెస్టు చేసే అవసరం లేదన్న ప్రాథమిక సూత్రం నిజాయితీగా పోలీసులు ఆచరిస్తే సగం బెడద తగ్గుతుంది. ప్రజలు పోలీసులతో సన్నిహితంగా మెలిగే అవకాశాలు మెండవుతాయి. పోలీసులు చట్టాన్ని అమలుపరుస్తుండటం కేవలం ప్రజల రక్షణ కోసమే. ముద్దాయి శిక్షించబడేంతవరకూ, అమాయకుడిగానే పరిగణించక తప్పదని చట్టం చెబుతున్నది. రెండవ తీర్పు అరెస్టు ముందుకు రాతపూర్వకంగా ఎందుకు అరెస్టు చేయవలసి వస్తున్నదో కారణాలు అరెస్టు చేయబడు





తున్న వ్యక్తికి తెలపాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22ను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించడం జరిగింది. పిఎంఎల్‌ఎ (ప్రివెంషన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్)కు సంబంధించిన ఈ తీర్పులో ఈ నిబంధన స్పష్టపరచబడి ఉంది. ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్టు చేయబడ్డ వ్యక్తి అరెస్టుకు కారణాలు కస్టడీ ముందుకానీ తర్వాత కానీ తెలపక తప్పదు. చార్జిషీట్ వేసేటప్పుడు ముద్దాయిని కోర్టులో హాజరు పర్చాల్సిన అవసరం లేదని కూడా చట్టాలు చెబుతున్నాయి. పోలీసులతో ప్రజలకు కానీ, పోలీసులకు ప్రభుత్వాలతో కానీ పేచీ వచ్చేది ఈ అరెస్టుల మూలంగానే అని చెప్పక తప్పదు. అక్రమ అరెస్టులు ఎవరో చెప్పారని, ఎవరినో సంతోషపర్చడానికో పోలీసులు తలపెట్టే పోలీసుల వృత్తి ధర్మాన్ని అతిక్రమించినట్లే. కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టడానికి పోలీసులు అన్న భావనను తొలగించాల్సిన అవసరం పోలీసు శాఖకుఉంది. పోలీసులు 'రక్షకులు' మానత్రమే అన్నఆలోచనను వారి నడవడిక ద్వారా,చేతల ద్వారా చట్టప్రకారం విధులు నిర్వర్తించడం ద్వారా,ప్రజలకు బలం కలిగించే అవకాశాన్ని, వారికి దగ్గరయ్యే అవకాశాన్ని పోలీసులు వృత్తి ధర్మాన్ని చట్టాలనూ మర్చిపోవడం వల్ల కోల్పోతున్నారు. సంఘంలో చట్టాలను కఠినంగా పోలీసులు కేవలం 10శాతం మంది వ్యక్తుల మీద మాత్రమే అమలు పర్చాల్సిన అవశ్యకత ఉంది. మిగతా 90 శాతం ప్రజలకు పోలీసులతో సంబంధాలు కేవలం నామమాత్రంగానే ఉంటాయి. చిన్న చిన్న పెట్టీ కేసులలో మరీ కఠినంగా వ్యవహరించడం ఈనాటి సమాజం హర్షించదు.వారిలో చాలా మందికి చట్టాలు ఏమిటో, ఏవిధంగా వాటిని పోలీసులు అమలు పర్చాలనో, విద్యాబుద్ధులు నేర్చుకోవడం వల్ల తెలుసుకోగలుగుతున్నారు. అందుకే పోలీసుల ప్రవర్తనను నిశితంగా పరిశీలించడమేగాకుండా విచక్షణారహితంగా పోలీసులు ప్రవర్తిస్తే గర్హిస్తున్నారు. పోలీసులు ఆ విషయాన్ని గమనంలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మేలు చేసేపోలీసు వ్యవస్థగా మారాలంటే పోలీసులు విధాయకంగా కొన్నినిబంధనలను పాటించక తప్పదు. స్నేహపూర్వకంగా పోలీసు స్టేషన్‌కు వచ్చేవారితో మెలగడం చాలా అవసరం. ఫ్రెండ్లీ పోలీసు అనిమాటల్లో చెప్పడంకాదు చేతల్లోచూపాలి. సివిల్ తగాదాల్లో, ఆస్తుల తగాదాల్లో తలదూర్చటం కూడదని చట్టాలు చెబుతున్నాయి. అలాంటి తగాదాలు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉన్నప్పుడే జోక్యం చేసుకోవాలి.ప్రస్తుతం పోలీసుల అనవసర జోక్యం (అనేక కారణాల వల్ల) వారికి చెడ్డపేరు తెస్తుంది. చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడవడం బాధ్యతగా నిర్వహిస్తారు. ●

# రుణమాఫీతో రైతులంతా సాఫీ



సాదం వెంకట్

ఎవరన్నా మంచి పని చేస్తే ఆ రుణం తీర్చలేంది అంటాం. అరచేతిలోకూర పెడితే ఆరునెలలు గుర్తు ఉంటది అంటారు. కూరకే ఆరు నెలలు గుర్తు పెట్టుకుంటే అధికారం అనే మహా అవకాశం ఇచ్చిన రైతుల రుణ మాఫీ 66 లక్షలనుంచి 26 లక్షలకు కుదించాలనుకోవటం, అసమంజస అడ్డంకులు రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టాలనుకుంటేఎలా? వ్యతిరేకతను అనుకూలం చేసుకోవడమే జీవితం. పాలన వ్యవస్థ కూడా అంతే. అలా చేస్తే మీ పురోగమనాన్ని చేతులారా తిరోగమానపర్చన్నట్లే వ్యతిరేకతకు స్వాగతం పలికినట్లే. హామీలు వాగ్దానాల వల్ల అందనత అధికారాన్ని ఇస్తే ఎక్కినా తొక్కుతాము అంటే చరిత్ర క్షమించని దాఖలాలే ఎక్కువ. కొంత వెనుకా ముందుఅంతే. పెడతానంటే ఆశ కొడతానంటే భయం అనే చందంగా రుణమాఫీ చేస్తారనే ఆశతో సగానికి సగం తగ్గిస్తారనే భయంతో రుణమాఫీ కోసం అన్నదాతలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ తీరు గందరగోళ అగమ్యగోచరంగా ఉంది.ప్రభుత్వం రుణమాఫీ కోసం అధికారులతో రివ్యూ మీటింగుల కన్నా నేరుగా ప్రజల నుంచే తెలుసుకోవడం మంచిది. ఎన్నికల ప్రచారంలో అధికారానికి వచ్చే నెల రోజులు ముందు వరకు కాంగ్రెస్ ఈ రోజే రుణం తీసుకోండి అధికారానికి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ఆరు గ్యారంటీలు కాకుండా 130కిపైగా ప్రజలకు హామీలిచ్చారు. వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంది. ప్రజల్లోకి ఆశలు రేకెత్తించింది. ఆరు నెలలు అయినా మోక్షం లేకపోవడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. దానికి ప్రభుత్వం ఎన్నికలు రావడం తదితర కారణాలు చెబుతుంది. ఈ ఆరు గ్యారంటీలు కాకనే 130 హామీలు ఇచ్చారు. నేడు ప్రధానంగా రైతుల్లో వ్యవసాయ రుణమాఫీ గురించి విపరీతంగా చర్చ జరుగుతుంది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవానికి ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న





మాట కూడా వాస్తవమే. రైతు రుణమాఫీలో కొన్ని లోటుపాట్లు ఉన్నది వాస్తవమే. ఉద్యోగులకు, టాక్స్ పేయర్స్‌కి భూస్వాములకు, ఎమ్మెల్యే, ఎంపిల తదితరులకు రద్దు చేయడం సమంసజమే. ప్రభుత్వ ఖజానాలో డబ్బులేదు కనుక ఐదు ఎకరాల నిబంధన పెడితే కూడా పెట్టండి. కానీ పనిలో పనిగా రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉండాలని సవాలక్ష సాంకేతిక కారణాలు చూపడం సమంజసం కాదు. పేదరికమే ప్రధాన నిబంధనగా ఐదు ఎకరాల భూమి క్రైటీరియగా తీసుకుని రుణమాఫీ చేయాలి. రుణమాఫీ చేస్తేనే రైతులు ఆర్థికంగా సాఫీ అవుతారు. ప్రభుత్వానికి సహకరిస్తారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి అమలు చేయకపోతే సమంజసంగా ఉండదు. కానీ రేషన్‌కార్డు పట్టాదారు పాసుపుస్తకం ఉన్నోళ్లకే ఇస్తాం అనడం వ్యతిరేక చర్య అవుతుంది. పెడితే ఐదు ఎకరాలు నిబంధన పెట్టండి. దానితో పేదరికమే గిటురాయిగా ఉంటుంది. ఇంకా ఏ నిబంధనలు అవసరం లేదు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు అవుతుంది. అవి ఇవ్వకుండా ఆ కార్డు కావాలని నిబంధన ఎలా పెడతారు. ఇది ఎలా ఉంది అంటే వ్యాపారాల్లో ప్రకటనలో పెద్ద ఆడ్ ఇచ్చి చిన్నగా టర్మ్స్ అండ్ కండిషన్స్ అప్లై అన్నట్టుగా ఉంది. ఈ నిబంధనల తీరు పేదరికం ఆధారంగా ఐదు, ఆరు ఎకరాలు నిబంధన పెట్టొచ్చు. మొన్నటిదాకా కెసిఆర్ 66 లక్షలాది మందికి ఏ నిబంధనలేకుండా ఇచ్చారు. దాన్ని సగానికిపైగా కుదించుతానంటే ప్రతిపక్షాలు దుమ్ము ఎత్తిపోస్తాయి. రైతుల్లో కాంగ్రెస్ వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. ఈ నిబంధనలు పెట్టి సగానికిపైగా రుణమాఫీ ఇవ్వమని ఓటు అడగలేదుగా అని పౌరసమాజం నుండి ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తోంది. 1980 తర్వాత ప్రాంతీయ పార్టీల హావా పెరిగింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల స్థాయికి కుదించబడ్డాయి. దాంతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల శకం ఏర్పడింది. అక్కడ స్థానం సంపాదించుకోవడం కోసం ప్రాంతీయ పార్టీలు ఒకరికిమించి ఒకరు ప్రజలను ఆకర్షించడం కోసం వాగ్దానాలు చేస్తుంటారు. సహజంగా ప్రజలు హామీలకు ఆకర్షితులై ఓట్లువేస్తుంటారు. కాంగ్రెస్ రుణమాఫీ అందులో భాగమే. ఇంతకుముందు కాంగ్రెస్‌కి కమ్యూనిస్టులు ఇతర చిన్నచితక పార్టీలు నామమాత్రపు పోటీ ఉండేది. అందుకే కాంగ్రెస్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. వాగ్దానాలు హద్దుమీరి అమలు చేయలేనిస్థితికి పార్టీలు దిగజారుతున్నాయి. అందువల్ల చెప్పింది ఒకటి చేసేది మరొకటి అనే స్థితికి నెట్టబడుతున్నాయి. ●

# ఆ సమస్యల చీకటి జీవోకు మూడేళ్లు!

దాసరి శంకర్

రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసమని ఉద్యోగులు ఉపాధ్యాయుల కేటాయింపులో భాగంగా గత ప్రభుత్వం ఆగమేఘాల మీద డిసెంబరు 6-2021 సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వులు 317వ జీవోను తేవడం జరిగింది. నూతన జోన్ల విభజనలో భాగంగా స్థానికత అనే అంశాన్ని మర్చిపోయి కేవలం సీనియార్టీకి పెద్దపీట వేసి అనేక సమస్యలను కేంద్ర బిందువుగా తయారు చేసుకుంది అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం. ఏ స్థానికత కోసమైతే ఏ ఉద్యోగాల కోసమైతే నీళ్లు, నిధులు నియామకాల కోసం 60 యేళ్ల సుదీర్ఘపోరాటంతో అలసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి అప్పటి కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం నుంచి శుభవార్తఅందించి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. ఇకనైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగుల జీవితాలు మారుతాయి అనే ఆశతో తెలంగాణ ఉద్యమ సమయంలో భాగంగా తెలంగాణ సకలజనుల సమ్మె సైరన్, పెన్‌డౌన్, అనేక కార్యక్రమాలు చేసిన ఉద్యోగులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. 317వ జీవోతో ఉద్యోగులను నమ్మించి వెనక నుండి జీవితంలో ఊహించని వెన్నుపోటు పొడిచింది.ఎవరి స్థానంలో వారు ఉండి సాఫీగా ఉద్యోగం చేసుకుంటున్న క్రమంలో ఆ రోజు రాత్రికిరాత్రే నూతనజోన్ల విభజనల పేరుతో ఉద్యోగుల మొబైల్ నెంబర్‌కి ఆర్డర్ కాపీలను రాత్రికిరాత్రే సిద్ధం చేసి బదలీల ఆర్డర్ కాపీలను పంపివ్వడం తెలంగాణలోని ఉద్యోగ లోకమంతా ఒకేసారిగా ఉలికిపడింది. 317 చీకటి జీవోను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకురావడంతో అన్యాయంగా మా స్థానికతను మేము జీవితాంతం కోల్పోవాల్సిందేమోనని కొంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మనస్థాపంతో అకాల మరణం చెందారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల 317 జీవోతో అనేక మంది ఉద్యోగులు వందల కిలోమీటర్ల దూరప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. ఈ జీవోవల్ల బాధిత ఉద్యోగుల బతుకులు చీకటిగా మారాయి. అందుకే ఇప్పటికీ ఈ 317 జీవోను చీకటి జీవోగానే పిలుస్తున్నారు. ఆనాడు ఈ 317 జీవో రావడం వలన ఉద్యోగులు ఒక చోట, కుటుంబ సభ్యులు మరొక్క చోట, గుట్టకొక్కరు, పుట్టకొక్కరైనారు. అయినప్పటికీ బాధిత ఉద్యోగులం ప్రభుత్వ పేరును నిలబెట్టడం కోసం అనేక పథకాలు అమలుపరచడంలో భాగంగా కృషి చేశారు. 317 జీవో రావడంతో మేము మనోధైర్యానికి గురికాకుండా కుటుంబాలను విడిచిపెట్టి మరీ, ఉద్యోగ నిమిత్తం ప్రతిరోజు వందల కిలోమీటర్ల మేరకు సుదీర్ఘప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసి ఉద్యోగాన్ని కాపాడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నిత్యం ప్రయాణం చేయడం ద్వారా శారీరక, మానసిక, సమస్యలతో బాధపడుతూ బలవంతంగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ 317 జీవో వలన వేలాది ప్రభుత్వ ఉద్యోగులు స్థానికతను కోల్పోవడాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో వారి ఎన్నికల





మేనిఫెస్టోలో పొందుపర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి మీ స్థానికతను మీకు కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్ల 317 జీవో బాధిత ఉద్యోగులు వారివంతుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో సవరించడానికి ముగ్గురు రాష్ట్ర మంత్రులతో కూడిన ఒక సబ్ కమిటీని నియమించి నూతన వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వెబ్‌పోర్టల్‌ను క్రియేట్ చేయడం వలన బాధిత ఉద్యోగులలో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక 317 జీవోను ఉద్యోగులను ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఉద్యోగుల్లో ఆనందం స్పష్టంగా కనబడుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బాధిత ఉద్యోగులకు స్థానికతను కల్పించాలని సబ్ కమిటీ పలుమార్లు సమావేశమై తీర్మానం చేసుకొని ఒక నూతన వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేసి బాధిత ఉద్యోగుల నుండి ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరడం జరిగింది.ఆ వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుండి అప్లికేషన్లను తీసుకోవడం కోసం ఆ వెబ్ పోర్టల్‌లో గ్రౌండ్‌లో మెడికల్, స్పౌజ్, మ్యూచువల్, అదర్స్ అనే ఆప్షన్‌తోపాటు స్థానికత అనే ఆప్షన్ పొందుపరిచారు. స్థానికత అనేఆప్షన్‌లో ఉద్యోగి ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదువుకొని ఉంటే ఆ జిల్లా, ఆజోన్, ఆ మల్టీజోన్, కిందికి వస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకపక్క ఈ ప్రక్రియ అంత జరుగుతున్నప్పటికీ మరోపక్క అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలనే కొత్త అంశం తెరమీదికి కొన్ని ఉద్యోగసంఘాల నాయకులు, కొన్ని శాఖల లీడర్‌లుతీసుకురావడం వలన 317జీవో బాధిత ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. 317వ జీవోను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్న క్రమంలో 317జీవో బాధిత ఉద్యోగుల మీద విషంచిమ్మడానికి కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు కొన్నిశాఖల యూనియన్ నాయకులు, సాధారణ బదలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడం వలన విద్యాశాఖలో, మొదటిసారిగా ఉపాధ్యాయుల్లో ఇప్పటికే సాధారణ బదలీలు చేపట్టారు. ఉపాధ్యాయుల్లో కూడా 317వ జీవో స్థానికత సమస్య ఇప్పటికీ అలాగే ఉన్నప్పటికీ కూడా కొంత మందిగుర్తింపు కలిగిన ఉద్యోగసంఘాల లీడర్లవల్లప్రభుత్వం విద్యాశాఖలో సాధారణ బదలీలు చేపట్టడం బాధాకరం, కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు సాధారణ బదలీలు వెంటనే చేపట్టాలని ప్రతిరోజూ రాష్ట్ర సచివాలయానికి పరుగులు పెడుతున్నారు.ప్రభుత్వం అన్ని శాఖలలో సాధారణ బదలీలు కొంత సమయం వరకు వేచి ఉండి, ముందుగా 317వ జీవోను పరిష్కరించి బాధిత ఉద్యోగులందరికి తిరిగి స్థానికతను కల్పించినట్లయితే ప్రస్తుతంరాష్ట్రంలో ఉన్న ఖాళీలను 317వ జీవో బాధిత ఉద్యోగులతో భర్తీ చేసినట్లయితే బాధిత ఉద్యోగులందరికీ తగిన న్యాయం జరుగుతుందని బాధిత ఉద్యోగులందరూ కోరుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం 317వ జీవో బాధిత ఉద్యోగుల సమస్యను గుర్తించి త్వరలోనే బాధిత ఉద్యోగులకూ సొంత జిల్లాలకు, సొంత జోన్లకు సొంత మల్టీజోన్లకు బదలీ చేసిన తర్వాతే అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలి. ఒకవేళ ప్రభుత్వం సాధారణ బదలీలు చేపట్టినట్లయితే 317వ జీవోతో బదలీపై వెళ్లిన ప్రస్తుతం ఉన్న ఆఖాళీలు దక్కకుండాపోతాయని జీవో బాధిత ఉద్యోగులందరూ భయాందోళన చెందుతున్నారు. ●

june25MN 5 PG -GNT.qxd:june25MN 5 PG -GNT.qxd 01/01/01 8:53 AM Page 1



# గుంటూరు వార్త



## సిఎం చంద్రబాబును కలిసిన పల్నాడు ఎమ్మెల్యేలు

నరసరావుపేట, జూన్ 24 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా శాసనసభ్యులు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. ఈ సందర్భంగా వివరాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. సచివాలయంలో సిఎం చంద్రబాబును తనతో పాటు పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు జి.వి.ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్‌లు కలిశామన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని



పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలను తెలియజేశామన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన వివిధ అంశాలను తెలియజేశామన్నారు. రాష్ట్రంలో పల్నాడు జిల్లా రాజకీయ కక్ష్యలతో హత్యలకు నిలయంగా గతంలో ఉండేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ళ కాలంలో ప్రతిరోజూ హింస, దాడులు, దౌర్జన్యాలతో పల్నాడు జిల్లా మొత్తం రక్తసిక్తమైందన్నారు. నియోజకవర్గాలను గత పాలకులు దాడులకు, దౌర్జన్యాలకు నిలయంగా మార్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా ప్రజలు తెలుగుదేశం పార్టీని నమ్మి క్లీన్ స్వీప్‌ను పార్టీకి అందించారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి కోసం పల్నాడు జిల్లాలో ప్రతినిధులుగా తాము వేస్తున్న అడుగులకు ప్రభుత్వం వైపు నుండి తగిన ప్రోత్సాహకాన్ని, అండదండలను ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం

మంగళగిరి, జూన్ 24, ప్రభాతవార్త : సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవ సందర్భంగా మంగళగిరి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విభజిత భారతదేశపు అఖండత్వం కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. భరతమాత కన్న



మహనీయుల్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఒకరని, మాతృభూమి సేవలో నిజమైన యోధుడిగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీరీ విలీనం కోసం సాగిన పోరాటంలో అగ్రభాగంలో నిలిచి బలిదానం అయ్యారు. శా ్యమ్ ప్రసాద్ ముఖర్జీ ఏ లక్ష్యంతో కోసమైతే బలిదానం చేశారో దాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణ తొలగించి వారికి ఘనమైన నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఓబిసి హాస్టల్ కో-కన్వీనర్ కోవిలాకారు రాకేష్, మునగాల నాగేశ్వరరావు, పడమట రాధాకృష్ణ, పంచల మధుసూదన్, జంజనం కార్తీక్, బిట్ర శ్రీనివాసరావు, కటకం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపూరుపాలెం ఘటనపై బిసి సంక్షేమ సంఘం ఖండన

మంగళగిరి, జూన్ 24, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్, చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామానికి చెందిన చేనేత కులానికి చెందిన 21సంవత్సరాల అమ్మాయిపై జరిగిన అమానుష దాడి, హత్యను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పారేపల్లి మహేష్ మాట్లాడుతూ బహిర్భూమికై వెళ్ళిన యువతిపై దాడిచేసిన గంజాయి ముఠాను తీవ్రంగా శిక్షించాలని కోరారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సత్వరమే స్పందించి బాధితులను పరామర్శించి రూ.10లక్షల చెక్కును అందజేయడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. అలాగే హోంమంత్రి చెప్పిన విధంగా 48గంటల్లో



దోషులను పట్టుకోవడం అభినందనీయంవని ప్రశంసించారు. సమాజంలో పెరిగిపోతున్న ఇలాంటి అకృత్యాలను ఆపడానికి మరెవరు ఇటువంటి అఘయిత్యాలకు పూనుకోకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి ముఠాలను పట్టుకొని తగు రీతిలో శిక్షించి గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ చేయాలనే పట్టుదలతో ఉన్న మంగళగిరి శాసనసభ్యులు రాష్ట్రమంత్రి నారా లోకేష్ ప్రత్యేకశ్రద్ధ పెడుతున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. కొత్తగా కొలువైన రాష్ట్ర ప్రభుత్వం బిసిలపై జరిగే ఆకృత్యాలను రూపుమాపడానికి బిసి రక్షణ చట్టాన్ని సత్వరమే రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ యువజన అధ్యక్షుడు ఆలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఈపూరుపాలెంలో యువతిపై అత్యాచారం చేసి కిరాతంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్య

మంగళగిరి, జూన్ 24, ప్రభాతవార్త : చీరాల మండలం, ఈపూరుపాలెంలో చేనేత సామాజిక వర్గానికి చెందిన యువతిపై అత్యాచారం చేసి కిరాతంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని రాష్ట్రతెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆషాబాల అన్నారు. టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈపూరుపాలెంలో మహిళపై అత్యాచారం, హత్య ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో హోంమంత్రి



అనిత ఘటనా ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు బాధిత మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.10లక్షల ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఉన్నప్పటికీ నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. 48గంటల్లో నిందితులను అరెస్టు చేస్తామని ప్రకటించిన 36గంటల్లోనే నిందితులను పట్టుకోవడం చంద్రబాబు కు మహిళల పట్ల ఉన్న గౌరవం, నిబద్ధత అన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత ను రాష్ట్ర మహిళలు అందరి తరుపున అభినందించారు. నారాలోకేష్, చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో మహిళలు బయటకు రావాలంటేనే భయపడేవారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో యలమంచిలి పద్మజ, పోలు దుర్గ తదితరులు పాల్గొన్నారు.


## 'గ్రామసభలపై సచివాలయం కార్యదర్శులకు అవగాహన కల్పించండి'



పెదకాకాని, జూన్ 24, ప్రభాతవార్త: పెదకాకాని మండల పరిధిలోగల పలుగ్రామాల్లోని సచివాలయ కార్యదర్శులకు గ్రామసభలపై అవగాహన కల్పించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వారుసోమవారం ఎంపిడీవో ఆధికారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదికప్రధానకార్యదర్శి షేక్ సలిం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామ సచివాలయాల్లోకార్యదర్శులు గ్రామసభలో నిర్వహించటంలో అవగాహన లేక విఫలం చెందారని. గ్రామసభల్లో గ్రామ సర్పంచులు అధ్యక్షవహించాల్సి ఉండగా కార్యదరు ్శలు ఆబాధ్యతలు నిర్వహించారని అన్నారు. గ్రామసమస్యలపై, గ్రామఅభివృద్ధి గురించి ప్రజలనుంచి ఓటింగ్ జరగకపోవటం అనే లోపాలు జరిగాయనితెలిపారు. గ్రామసభ నిర్వహణపై గ్రామ కార్యదర్శులకు అవసరమైన పక్షంలో సరైనఅవగాహన కల్పించుటకు మాప్రజాస్వామ్యపరిరక్షణ ఐక్యవేదిక అనుభవజ్ఞులు చేత సహకారం అందిచడానికి సిద్ధంగా ఉందని అన్నారు. తద్వారా గ్రామసభని సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్, కోశాధికారి ఉన్నం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన హోం మంత్రి అనిత. విజయవాడ పోలీసు సిటీ కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ, డిసిపి ఆదిరాజ్ రాణా (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)



సోమవారం వెలగపూడి సచివాలయంలో మొదటి బ్లాక్‌లో సిఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం చిత్రం.



డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన తెలుగు చిత్రపరిశ్రమ నిర్మాతలు, ప్రముఖులు



సచివాయలంలోని 4వ బ్లాక్, రూమ్‌నెంబర్ 208 ఛాంబర్‌లో మానవవనరులు, ఐటి , ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## డాక్టర్ కొమాండూరి శేషాద్రికి లయబ్రహ్మ భూసురపల్లి ఆదిశేషయ్య పురస్కారం

గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త : ప్రఖ్యాత డోలు విద్వాంసులు, డోలు వాద్య కళానిధి, లయ జ్ఞాన కేసరి, లయ బ్రహ్మ కీర్తిశేషులు భూసురపల్లి ఆదిశేషయ్య పురస్కారం 2024 సంవత్సరానికి గాన విద్యా వాచస్పతి డాక్టర్ కొమాండూరి శేషాద్రికి బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరసా ్వమి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై నగదు పురస్కారంతోపాటు ఘనంగా సత్కరించారు. సభకు సాహిత్యవేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ తండ్రి పేరున గతంలో పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, కమలాకరరావు, భీమరాజు సూర్యారావు, పద్మశ్రీ షేక్ మహబూబ్ సుభాని, పద్మశ్రీ షేక్ కాలేశాబి మహబూబ్ దంపతులకు 2023సంవత్సరంలో ద్వారం దుర్గాప్రసాదరావులకు పురస్కారాలు అందజేశామని తెలిపారు. 2024సంవత్సరానికి ప్రముఖ సంగీత, వయోలిన్, గాత్ర విదా ్వంసులు



డాక్టర్ కొమాండూరి శేషాద్రికి అందజేస్తున్నట్లు వివరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన గావించగా రామరాజు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఆచార్య ఎం.కోటేశ్వరరావు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భూసురపల్లి విజయలక్ష్మి, రాహుల సురేష్‌బాబు, ప్రదీప్తి ప్రహ్లాదుడు, మౌనిక వేదవ్యాసుడు తదితరులు పాల్గొన్నారు. సభానంతరం నాదస్వర విద్వాంసులు నాదెండ్ల శ్రీనివాసరావు, పాకల శ్రీహరి, దోళ్ళు కలవకూరి శ్రీనివాసులు, భీమవరపు అశోక్‌లచే నిర్వహించిన నాదస ్వర కచేరి రసజ్ఞులను విశేషంగా అలరించింది.

## భారత్‌లో క్యాన్సర్ కేసులు పెరుగుతుండడం ఆందోళనకరం

గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త : ప్రత్యేకంగా భారత్‌లో క్యాన్సర్ కేసులు భారీగా పెరుగుతున్నాయని క్యాన్సర్ ముక్త్ భారత్ ఫౌండేషన్ సంస్థ దేశవ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం వెల్లడించిన వివరాల పట్ల అవగాహన సంస్థ ఆందోళన వ్యక్తంచేస్తుంది. ప్రాసెస్ ఫుడ్, అధిక ఒత్తిడితో కూడిన అనారోగ్యకరమైన జీవనశైలితో భారత్‌లో 40ఏళ్ళలోపు వారిలో క్యాన్సర్ కేసులు పెరుగుతు నా ్నయని వైద్యులు పేర్కొంటున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. అనారోగ్యకరమైన యాడెడ్, ప్రిజర్వేటివ్స్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువతను చైతన్యవంతుల్ని చేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మంత్రి లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త : మాజీ పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ఇటీవల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్రమంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈ



తరహా వ్యాఖ్యలు చేసేటప్పుడు ఆలోచించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జల్ది అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాత్రికేయులతో మాటా ్లడారు. ఎస్సీలకు సంబంధించి పలు పథకాలను ఎత్తివేయడమే కాకుండా ఆయా కార్పొరేషన్లు వైసీపీ నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. విదేశీ విద్యకు ఉన్న అంబేద్కర్ పేరును తొలగించి జగనన్న పేరు పెట్టినప్పుడు నందినగం సురేష్ ఏం చేశారని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా బూట్ పాలిష్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. దళితులకు మేలు చేసే టిడిపి నాయకులను విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమానికి తొలుత నందిగం సురేష్ డౌన్ డౌన్, దళిత ద్రోహి నందిగం సురేష్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు పలికారు.

## పార్కింగ్ పనుల పరిశీలన

గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 23, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పార్కింగ్ పనులను వేగంగా చేపట్టాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిఎంసీ ప్రధాన



కార్యాలయంలో జరుగుతున్న పార్కింగ్ పనులను పరిశీలించి డిఈఈ రమేష్‌బాబు, ఏఈ రాంబాబులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిఎంసి ప్రధాన కార్యాలయంలో సరైన పారి ్కంగ్ వసతిలేక కార్యాలయ సిబ్బంది, వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. కార్లు, ద్విచక్రవాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. టాయ్‌లెట్స్ కూడా మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు..

## శ్రీరామలింగేశ్వరస్వామికి అభిషేకాలు

గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంకేఆర్ అయ్యప్ప స్వామి ఫౌండేషన్, ఆలయ కమిటీ చైర్మన్ మెట్టుకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి



9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నిత్యపూజలు, భక్తిశ్రద్ధలతో గోపూజ అనంతరం కలశపూజ అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ఆలయ అర్చకులు కె.శివకుమార్ శర్మ, కె.చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. విశేషంగా పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం రుద్ర, నవగ్రహ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టుకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళవారం ఉదయం శ్రీ పర్వతవర్థిని అమ్మవారికి, శ్రీసుబ్రహ్మణే ్యశ్వరస్వామికి విశేషాభిషేకాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 47 ఫిర్యాదులు

గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 23, ప్రభాతవార్త : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు ప్రజల నుండి 47 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజనీరింగ్ విభాగం 16, రెవెన్యూ విభాగం 1, ప్రజారోగ్య విభాగం 11, ఉపాసెల్ విభాగం 4, అకౌంట్స్ విభాగానికి 1 ఫిర్యాదు అందాయని వాటిని నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ అధికారులను ఆదేశించారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు
28th ANNIVERSARY
సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తున్న "వార్త దినపత్రిక" యాజమాన్యంకు, రిపోర్టర్లకు మరియు సిబ్బందికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు...
తాడిబోయిన రాధిక, మున్సిపల్ చైర్‌పర్సన్, తెనాలి
బి.శేషన్న, మున్సిపల్ కమిషనర్, తెనాలి
కె.అనూష, అసిస్టెంట్ కమిషనర్, తెనాలి
కె.హెలెన్ నిర్మల, మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారిణి
డి.శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్
ఎ.రామచంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్
వై.అనుపమ, శానిటరీ ఇన్స్పెక్టర్
వై.లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్
జి.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్
పి.సుధాకర్, హెల్త్ అసిస్టెంట్
యం.సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్
షేక్ బాజిహుస్సేన్, హెల్త్ అసిస్టెంట్
మరియు ప్రజారోగ్య శాఖ సిబ్బంది, తెనాలి

వార్షికోత్సవ శుభాకాంక్షలు
28th ANNIVERSARY
సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తున్న "వార్త దినపత్రిక" యాజమాన్యంకు, రిపోర్టర్లకు మరియు సిబ్బందికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు...
తాడిబోయిన రాధిక, మున్సిపల్ చైర్‌పర్సన్, తెనాలి
బి.శేషన్న, మున్సిపల్ కమిషనర్, తెనాలి
కె.అనూష, అసిస్టెంట్ కమిషనర్, తెనాలి
ఎస్.ఎల్.సుబ్బారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, తెనాలి
జడ్.సుధాకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, తెనాలి
సి.హెచ్.సునీల్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, తెనాలి
పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు మరియు సిబ్బంది, పురపాలక సంఘం, తెనాలి

వార్త
వార్త దిన పత్రిక 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తున్న
వార్త దిన పత్రిక యాజమాన్యంకు, రిపోర్టర్లకు మరియు సిబ్బందికి
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు
బి.శేషసాయి, పరిశీలకులు
లీగల్ మెట్రాలజీ శాఖ, (తూనికలు, కొలతలు), తెనాలి

## మార్మోగిన శ్రీ రామనామం

నాదెండ్ల,జూన్24,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో గత సంవత్సరం రూ 2కోట్ల వ్యయంతో పూర్తి రాతితో నిర్మించిన శ్రీ కోదండ రామాలయం తొలి వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారులు దర్శి ఉమామహేశ్వర శర్మ అనిల్‌కుమార్ శర్మలు స్వామివార్లను పట్టువస్త్రాలతో అలంకరించి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు



నిర్వహించారు. గ్రామంలో షుమారు రెండు శతాబ్దాల క్రితం నిర్మించిన కోదండ రామాలయం శిధిలావస్థకు చేరడంతో దీని స్దానంలో గ్రామస్దులు 2023 జూన్ 7వ తేదినాటికి నూతనంగా రాతికట్టడంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేశారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారిచే విగ్రహం, జీవ స్దంభ ప్రతిష్ట గావించారు. కాగా తొలి వార్షికోత్సవం సందర్భంగా ఉదయం యాగశాలలో శాంతి హోమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి కళ్యాణ మహోత్సవం జరిగింది. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని ప్రతి ఇల్లు బందుమిత్రులతో కళకళలాడింది.

## రైస్‌మిల్లులో 110 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం



సత్తెనపల్లి, జూన్ 24 ప్రభాతవార్త : మండలంలోని కొమెరపూడి గ్రామంలో విఘ్నేశ్వర రైస్‌మిల్లులో 110 బస్తాల రేషన్ బియ్యాన్ని సోమవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పిడియస్ రైస్‌ను రీసైక్లింగ్ చేసి అమ్ముతున్నారన్న సమాచారంతో రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సిఎస్‌డిటి ఆధ్వర్యంలో రైస్‌మిల్లులో తనిఖీలు చేశారు. మిల్లు యజమాని గంగాధర్‌రెడ్డి, గుమస్తా లేళ్ళ కృష్ణారెడ్డిలు నిల్వల గురించి ఎటువంటి రికార్డులు చూపలేదు. దీంతో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 6ఏ కేసును వారిపై నమోదు చేశారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, శ్రీహరిరావు, ఇతర అధికారులు తనిఖీలలో పాల్గొన్నారు.

## భోజనం ప్యాకెట్ల పంపిణీ



సత్తెనపల్లి, జూన్ 24 ప్రభాతవార్త : అమ్మ చేయూత ఛారిటబుల్ స్వచ్ఛంధ సంస్ధ ఆధ్వర్యంలో అన్నార్తులకు భోజన ప్యాకెట్ల పంపిణీని సోమవారం నిర్వహించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, తాలూకా సెంటర్, బస్టాండ్ ప్రాంతాలలో ఈ కార్యక్రమం జరిగింది. క్యాలిబర్ జానీ - ముంతాజ్ బేగం వివాహం వార్షికోత్సవం సందర్భంగా భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. నాయకులు ప్రత్తిపాటి హరేకృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పి.రత్తయ్య, పేరుబోయిన ప్రకాష్, శివ, ఎస్.శ్రీనివాసరావు, షేక్.చిన్నషరీఫ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



పెదకూరపాడు, జూన్ 24 ప్రభాతవార్త : పెదకూరపాడు జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, యూనిఫాం, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా టెక్ ్ట బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్‌లు, యూనిఫాం, షూస్ పంపిణీ చేయడం సంతోషమన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని చదువుతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం కె.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.సాంబశివరావు, రాధాకృష్ణ, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటం బహూకరణ



రాజుపాలెం, జూన్ 24 ప్రభాతవార్త : రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్ అధికారులకు బహూకరించారు. రాజుపాలెం పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావుకు ఆ చిత్రపటాన్ని అందజేసినట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌కు పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావుతో పాటు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే తెదేపా లక్ష్యం : మద్దిరాల గంగాధర్

పెదకూరపాడు, జూన్ 24 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే తెదేపా లక్ష్యమని తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. సోమవారం ఆయన సచివాలయంలో రాష్ట్ర భూగర్భ, గనులు, ఎక్సైజ్‌శాఖామంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్రని గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దుశ్శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. గంగాధర్ మాట్లాడుతూ బిసిలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా తగినటువంటి గుర్తింపు ఉండే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పార్టీ కోసం పని చేసినటువంటి ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. బిసి డిక్లరేషన్‌లో ఇచ్చినటువంటి అన్ని వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కేశవులు, కొర్రపాటి రఘురామయ్య, ఏడుకొండలు, గోపి తదితరులు పాల్గొన్నారు.



## శిశు సంక్షేమశాఖామంత్రి సంధ్యారాణిని కలిసిన సునీత



పెదకూరపాడు, జూన్ 24 ప్రభాతవార్త : స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణిని సోమవారం తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలను తెలియజేశారు. దీనిపై మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.లక్ష్మినరసమ్మ, కె.హేమలత, జి.అనంతలక్ష్మి, బి.కళ్యాణి, టి.రాణి, జి.కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ ఆర్థికసాయం



వినుకొండ,జూన్24,ప్రభాతవార్త: పట్టణం లోని శ్రీనివాసనగర్‌లో అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన కాలం శ్రీనివాసరావు కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ దా ్వరా బియ్యం, వంటసామాన్లు, రూ. 5వేల నగదు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి బాధిత కుటుంబానికి అదంజేశారు. లీలావతి మాట్లాడుతూ పేదలకు ఏ ఆపద వచ్చినా శివశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉచిత కళ్ళ ఆపరేషన్లు తదితర సేవ కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా చేపడుతున్నామని చెప్పారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీ కోసం'



నరసరావుపేట, జూన్ 24 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా అధికారులు అడుగులు వేయాలని కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ అన్నారు. సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. అన్నిశాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు సాధించాలన్నారు. ప్రజా సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నామన్నారు. నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు నడుచుక వాలన్నారు. జిల్లాలోని ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో దూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలను తీసుకొని వచ్చారని కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ తెలిపారు. డిఆర్‌ఓ వినాయకం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన



నరసరావుపేట, జూన్ 24 ప్రభాతవార్త : పట్టణంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించారు. ప్రకాష్‌నగర్‌లో మృతుని కుటుంబాన్ని ఆయన పలకరించారు. కనుమూసిన ముక్కు హనుమాయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా స్థానిక పార్టీ నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. ఆయన వెంట పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు ఉన్నారు.

## ప్రజా సమస్యలను మానవత్వంతో ఆలోచించి పరిష్కరించాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 24 ప్రభాతవార్త : ప్రజా సమస్యలను మానవత్వంతో ఆలోచించి పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతరశాఖల అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటివారికి తగిన పరిష్కారాన్ని చూపాలన్నారు. కలెక్టర్ కార్యాలయం వరకు వస్తే తమ సమస్య తప్పకుండా పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు నిత్యం సమస్యలతో ఇబ్బంది పడ్డారని తెలిపారు. అప్పటి అధికారపార్టీ నాయకులు సామాన్యులకు వారే ఒక సమస్యగా ఉండేవారని గుర్తు చేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలందరికీ రూ.5ల భోజనం పెడుతున్నామని, గ్రీవెన్స్‌కు వచ్చే వారి కోసం త్రాగునీరు, మజ్జిగ, భోజనం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.



## భారీ ఆధిక్యత దిశగా విశాఖ క్రికెట్ జట్టు

నరసరావుపేట, జూన్ 24 ప్రభాతవార్త : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో అండర్-16 బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. తొలి మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాల జట్ల మధ్య పోటీలు జరిగాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పశ్చిమగోదావరి జిల్లా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులోని ఎం.ఎస్.నాగసాకేత్ ఒక్కడే 20 పరుగులు సాధించారు. విశాఖ బౌలర్లు గౌతమ్ ఆర్య ఆరు వికెట్లు తీసుకున్నారు. శ్యామ్‌దినేష్ మూడు వికెట్లు సాధించారు. విశాఖ జట్టు తన బ్యాటింగ్ తొలి ఇన్నింగ్స్ ప్రారంభించి రెండు వికెట్ల నష్టానికి 391 పరుగులు చేసింది. కె.భానుశ్రీహర్ష 209, దీరజ్ 156 పరుగులు సాధించారు. విశాఖ జట్టుకు 349 పరుగుల ఆధిక్యత లభించింది. మ్యాచ్‌లను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావులు పర్యవేక్షించారు.

## యువతీ, యువకులకు ఉచిత శిక్షణ, ఉపాధి

రొంపిచర్ల, జూన్ 24 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ - ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అధికారి కె.సంజీవరావు తెలియజేశారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేటలో ఎన్ఎస్‌పి కాలనీలోని ట్రైనింగ్ సెంటర్‌లోనూ, వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి అక్కడ ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, సత్తెనపల్లికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ, గురజాలకు సంబంధించి పిడుగురాళ్ళ జూనియర్ కళాశాలలోనూ, మాచర్లకు సంబంధించి అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, పెదకూరపాడుకు సంబంధించి క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాలలోనూ డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్ప్ డెస్క్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, మిషన్ ఆపరేటర్లు తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు తెలియజేశారు.

## విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే జీవి

వినుకొండ,జూన్24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఆ దిశగానే త్వరలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు, ప్రక్షాళన జరగనున్నట్లు ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలియజేశారు. సోమవారం పట్టణంలోని ఒకటోవార్డు బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత ్వం మంజూరు చేసిన స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమె ్మల్యే మక్కెన మల్లికార్జునరావులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ తదితర వస్తువులు గల విద్యాకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని త్వరలోనే సమూల మార్పులు చేస్తామని చెప్పారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు శివశక్తి ఫౌండేషన్ ద్వారా స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత ్వం ఎటువంటి పక్షపాతదోరణి లేకుండా పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన కిట్లను పక్కన పెట్టకుండా విద్యార్థులకు పంపిణీ చేయడమే ఇందుకు నిదర్శమన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కలి ్పస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 5 సంతకాలకు ఆమోదంతో నవశకానికి నిజమైన ఆరంభం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్24,ప్రభాతవార్త: రాష్ట్ర తొలిమంత్రి వర్గ సమావేశంలోనే ముఖ్యమంత్రి మొదటిరోజు చేసిన ఐదు సంతకాలకు ఆమోదంతో నవశకానికి నిజమైన ఆరంభం పలికారని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. ఐదు సంతకాలకు ఆమోదంతోపాటు ఆరోగ్యవిశ్వ విద్యాలయానికి ఎన్‌టిఆర్ పేరు పునరుద్ధరించాలన్న నిర్ణయంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడారని ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులకు ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర తొలిమంత్రి వర్గ సమావేశం సందర్భంగా సోమవారం పల్నాడుజిల్లా సహచర శాసనసభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్తిపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మందికి 1వతేదిన రూ 7వేల చొప్పున ఇంటికే ఫించన్ అందించడం ద్వారా భారతదేశం సంక్షేమ చరిత్రలోనే కూటమి ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించనున్నదని అన్నారు. ప్రజలకిచ్చిన మాటను, అంతే స్ఫూర్తితో నిలబెట్టుకుంటున్న ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామ్యమైనందుకు ఎంతో గర్వపడుతున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. అంతకుముందు సహచర ఎమ్మెల్యేలతో నూతన డిజిపి ద్వారకా తిరుమలరావును కలసి శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడులో ఎన్నికల అనంతరం పరిస్థితులను వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు.

## 'పట్టణ ప్రాంత మౌలిక వసతులపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి'

చిలకలూరిపేట,జూన్24,ప్రభాతవార్త: ఐదేళ్లుగా పూర్తిగా నిరాదరణకు గురైన పట్టణప్రాంత మౌలిక వసతుల కల్పనపై ప్రజాప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తాగునీరునుంచి రహదారులు, గృహనిర్మాణాం వరకు అన్నివిషయాల్లో ఇకపై ప్రజలు స్పష్టమైన మార్పులు చూస్తారన్నారు. మరీ ముఖ్యంగా తాగునీటి వ్యవస్దను పూర్తిస్ధాయిలో మెరుగుపరిచి ప్రజారోగ్యానికి భరోసా అందిస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సోమవారం శాసనసభ్యులు ప్రత్తిపాటిని పట్టణంలోని శివప్రియనగర్ వాసులు కలిశారు. గణపవరం వెళ్లే మార్గంలో ఉన్న శివప్రియ నగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రత్తిపాటికి వినతిపత్రం అందచేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారులు ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి దృష్టికి తీసుకువచ్చారు. మౌళిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారూ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. గడిచిన ఐదేళ్లుగా నిధుల కేటాయింపుల్లో వైకాపా ప్రభుత్వం నేతల అలసత్వం కారణంగానే పట్టణాలలో సమస్యలు మేట వేశాయని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన ఆరకొర నిధులుకూడా దారిమళ్లించడం జరిగిందన్నారు. వారి కమీషన్ల కక్కుర్తికే సరిపోవడం వల్ల ప్రజల సమస్యలు తీర్చే నాధుడే లేకపోయారని అన్నారు. ఇకపై అలాంటి పరిస్దితి ఉండదని, గ్రామీణ, పట్టణ ప్రాంత స్దానిక సంస్దల నిధులన్నీ అక్కడి అవసరాలకే ప్రజాప్రభుత్వం ఖర్చు చేస్తుందని, అభివృద్ధి పనులన్నీ తిరిగి పట్టాలెక్కుతాయని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.



## 'ప్రత్తిపాటి'కి మహాత్మాజ్యోతిరావు పూలే చైతన్య సేవాసంఘం అభినందన

చిలకలూరిపేట,జూన్24,ప్రభాతవార్త: ప్రత్తిపాటి శాసనసభ్యుడుగా నాలుగోవసారి ఎన్నికైన సందర్భంగా మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును సోమవారం పట్టణానికి చెందిన శ్రీ మహాత్మాజ్యోతిరావు పూలే చైతన్యసేవా సంఘం సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీపూలే, సావిత్రిబాయి మెమెంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావు, ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు, మాజీ సమైక్యా ంధ్ర బిసి సంక్షేమసంఘం ఉపాధ్యక్షుడు మద్దుల వెంకట కోటయ్య, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, రాష్ట్ర సంచారజాతుల మహిళా గౌరవ అధ్యక్షురాలు తెప్పలి కాసులు, బీసి సంఘ మహిళా అధ్యక్షురాలు గుంజి పద్మ, బిసి సంఘం నాయకులు వంకదారి పుల్లయ్య, ఉప్పాల మనీశ్వరరావు, ఉండవల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రత్తిపాటిని సత్కరించారు.

## 'గేట్'లో 2వ ర్యాంకు సాధించిన రవితేజకు రూ.లక్ష ఆర్థికసాయం

చిలకలూరిపేట, జూన్24, ప్రభా తవార్త: పట్టణానికి చెందిన గాంధీక్లబ్స్ చైర్మన్ బంగారుబాబు సోదరుడు మారుతీరావు కుమారుడు ఇటీవల జరిగిన గేట్ 2024 లో ఆల్ ఇండియా స్ధాయిలో రెండవ ర్యాంకు సాధించారు. ఉన్నత చదువులు చదివేందుకు పట్టణానికి చెందిన ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు ద్వారా గుంటూరుకు చెందిన బిబియం ట్రస్ట్‌ను ఆర్థిక సహాయం నిమిత్తం సంప్రదిం చారు. సోమవారం బొమ్మిడాల భానుమూర్తి ట్రస్ట్ చైర్మన్ భానుమూర్తి రవితేజకు రూ లక్ష విలువైన చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా బంగారుబాబు మాట్లాడుతూ బిబియం ట్రస్ట్ చైర్మన్ భానుమూర్తి గారికి, ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు తడవర్తి రాంబాబుకు, న్యాయవాది కొలిశెట్టి సతీష్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.



## గణపవరంలో రెండు ఇళ్లలో చోరీ



### రూ.10లక్షలు విలువైన బంగారు, వెండి, నగదు అపహరణ

నాదెండ్ల,జూన్24,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో ఆదివారం రాత్రి రెండు ఇళ్లలో చోరి జరిగింది. కాగా ఈ విషయం సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. తాళాలు వేసిన రెండు ఇళ్లను దొంగలు టార్గెట్ చేసి షుమారు రూ10లక్షల విలువైన సొత్తును దొంగిలించుకొని వెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. గణపవరం మువ్వా వారి వీధిలో నివాసం ఉంటున్న పాలచర్ల వెంకట రఘురామిరెడ్డి స్దానిక స్పిన్నింగ్ మిల్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఈనెల 19వ తేదిన హైదరాబాద్‌లో ఉంటున్న తన మనవరాలి పుట్టినరోజు వేడుకలకు వెంకట రఘురామిరెడ్డి భార్యతో కలసి ఆ వేడుకలకు వెళ్లారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి సోమవారం తెల్లవారు ఝామున ఇంటికి చేరుకున్నారు. ఇంటిముందు ద్వారానికి వేసిన తాళాలు వేసినట్లే ఉండగా, దుండగులు ఇంటి వెనుకనుంచి ప్రవేశించి గడ్డపారతో వెనుకవాకిలి తలుపులు పగులగొట్టి బీరువా తాళాలను కూడా పగులగొట్టి ఉండటం రఘురామిరెడ్డి భార్య భర్తలు గుర్తించారు. బీరువాలో ఉన్న రెండులక్షల ముప్పైవేలు నగదు, ఎడున్నర సవరుల బంగారు అభరణాలు, రెండు కిలోల వెండివస్తువులు చోరికి గురైనట్లు గుర్తించారు. ఈ విషయమై నాదెండ్ల పోలీసులకు రఘురామిరెడ్డి పిర్యాదు చేశారు. కాగా సినిమా హల్ రోడ్‌లో ఉన్న మరో ఇంటిలో కూడా చోరి జరిగింది. ఆ రోడ్‌లో నివసిస్తున్న చిలుకూరి రమేష్ (సిద్దయ్య) కూడా స్దానిక స్పిన్నింగ్ మిల్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తన కుమారుడు అమెరికానుంచి రావడంతో అందరూ గుంటూరు వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా మెయిన్‌గేట్ తాళాలు, మెయిన్‌రోడ్ తాళాలు పగులగొట్టి ఉండటం గమనించారు. ఇంటిలో ఉన్న బీరువాను కూడా పగులగొట్టి బీరువాలోని వస్తువులన్నింటిని కూడా చిందరవందరగా పడవేశారు. అయితే ఆ ఇంటిలో ఎలాంటి నగదు, ఆభరణాలు లేకపోవడంతో తాళాలు పగులగొట్టిన గడ్డపారను కూడా దొంగలు అక్కడే పడవేసి వెళ్లిపోయారు. కానీ ఇంటిలో ఉన్న వస్తువున్నింటిని ధ్వంసం చేశారు. రమేష్ కూడా పోలీసులకు పిర్యాదు చేశారు. కాగా రూరల్ సిఐ కే శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల ఎస్ఐ జి బలరామిరెడ్డి తన సిబ్బందితో వచ్చి రెండు గృహాలలో జరిగిన సంఘటనలను పరిశీలించారు. వారినడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా గుంటూరు నుంచి క్లూస్‌టీం బృందం వచ్చి రెండు గృహాలలో సాక్షాలను సేకరించారు. రెండు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాదెండ్ల ఎస్ఐ బలరాంరెడ్డి తెలిపారు.



## ఆంధ్రా ఎమ్మార్పీయస్ కమిటీల రద్దు

నరసరావుపేట టౌన్, జూన్ 24 ప్రభాతవార్త : ఆంధ్రా ఎమ్మార్పీయస్ అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ఆంధ్రా ఎమ్మార్పీయస్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అనుబంధ కమిటీలు, సంఘాలు, మహిళా కమిటీలు గ్రామ స్థాయి నుండి రద్దు చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా త్వరలోనే అన్ని అనుబంధ కమిటీలు, యువజన కమిటీలు నియమిస్తామని ఈ సందర్భంగా అధ్యక్షులు కాల్వ రవి తెలిపారు.

june25MN 7 PG - GNTFFFFF.qxd:june25MN 7 PG - GNTFFFFF.qxd 01/01/01 8:18 AM Page 1



## సిఎం చంద్రబాబును కలిసిన పల్నాడు ఎమ్మెల్యేలు

మాచర్ల, జూన్ 24 ప్రభాతవార్తః నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జీవీ ఆంజనేయులు, చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, బాష్యం ప్రవీణ్‌లు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును వెలగపూడిలోని సచివాలయంలో కలిశారు. భారీ మెజార్టీలతో గెలుపొందిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఎమ్మెల్యేలు పల్నాడు ప్రాంత ప్రజుల ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ప్రణాళికాబద్ధంగా పల్నాడు ప్రాంతాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేలకు దిశా నిర్ధేశం చేశారు.

## 'కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తా'

రెంటచింతల, జూన్ 24 ప్రభాతవార్తః గ్రామ వ్యవసాయ సహాయకులుగా రెంటాలలో రైతులకు ఎనలేని సేవలందించి ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయడంలో ఎప్పుడూ ముందంజలో ఉండే



గొట్టం లక్ష్మారెడ్డి ఆకస్మిక మృతి అందరినీ కలిసివేసిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ రైతు సంఘం అధ్యక్షుడు కేవీవీ ప్రసాద్ అన్నారు. వ్యవసాయ శాఖలో వివిధ హోదాల్లో 11 సంవత్సరాలపాటు పనిచేసి అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబీకుల్లో కారుణ్య నియామకం కింద ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు. సోమవారం రెంటచింతలలోని లక్ష్మారెడ్డి గృహానికి వెళ్లి ఆయన చేసిన సేవలకు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 50 వేలను లక్ష్మారెడ్డి సతీమణి నీలిమకు అందజేశారు. ఎప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల కోశాధికారి ఆంజనేయులు, ఉద్యానవన సహాయకులు శంకర్, పవన్, వ్యవసాయ సహాయకులు ప్రసన్న, జగన్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సంక్షేమంపై బకాయిల భారం!

## -మరోవైపు కూరగాయల ధరల భారం

రెంటచింతల, జూన్ 24 ప్రభాతవార్తః వానాకాలంలో ఎండలకు ధీటుగా కూరగాయల ధరలు సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. ఏ కూరగాయ అయినా రూ. వందకు పైమాటే. ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో సంక్షేమ హాస్టళ్లకు కూరగాయలు సరఫరా చేయలేమంటూ ఏజెన్సీ నిర్వాహకులు చేతులు ఎత్తేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లతోపాటు గురుకులాలు, కేజీబీవీ, మోడల్ హాస్టళ్లకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించి ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకు కూరగాయల సరఫరా బాధ్యతను అప్పగించింది. ఈ మేరకు కూరగాయల ధరలు తగ్గితే ఏజెన్సీలకు వెసులుబాటు అవుతుంది. ధరలు పెరిగితే నష్టం జరుగుతుందని బావించిన ఏజెన్సీలు కూరగాయలు సక్రమంగా సరఫరా చేయడం లేదు. దీంతో వార్డెన్లు తమ నగదు వెచ్చించి కూరగాయలు కొనాల్సి వస్తుంది. గత నవంబరు నుంచి సంక్షేమ హాస్టళ్ల భోజన బకాయిలను బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి రోడ్ల పాలయ్యారు. సుమారు రూ. 80 లక్షల దాకా రావాల్సి ఉందని సంక్షేమ అధికారులు చెబుతున్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలో బీసీ బాలుర, బాలికల, గిరిజన గురుకులాలు ఉన్నాయి. ఈ హాస్టళ్లలో సుమారు 750 మంది బాలబాలికలు చదువుతున్నారు. కాస్మోటిక్ చార్జీలు కూడా చెల్లించకపోవడంతో చింపిరి జుట్టుతోనే పాఠశాలలకు వెళ్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని వార్డెన్‌లు, విద్యార్థులు ఆశిస్తున్నారు.

## రంగులు మారనున్న రాజకీయం

### నియోజకవర్గంలో వైఎస్సార్సీపి నేతలచూపు ఎటువైపు?

కారంపూడి, జూన్ 24 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని మార్పులు చోటు చేసుకున్నాయి. 2004 నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ పార్టీలు అధికారాన్ని చేపట్టాయి. 2024 ఎన్నికలను తెలుగుదేశం పార్టీ రాజకీయ కుటుంబానికి చెందిన బలమైన నాయకుడు జూలకంటి బ్రహ్మారెడ్డిని రంగంలోకి దింపి గెలుపునకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు కృషి చేశారు. 2019 నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుపొందుతూనే ఉన్నారు. రాజకీయ మార్పులు, సమీకరణలో నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. 10 ఏళ్లపాటు చెలాయించి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ నేతలు డమ్మీలుగా మారడంతో కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. మే 14న వైఎస్సార్‌సీపీ నేతలు కారంపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ధ్వంసం చేయడం, పార్టీ నేతలకు చెందిన వాహనాలు దగ్ధం చేయడంతో పార్టీ శ్రేణులు గ్రామాలు వదిలి వెళ్లారు. కొందరిని పోలీసులు అరెస్టులు చేయడం, మరికొందరు జైల్లో



గడుపుతుండగా అత్యంత ముఖ్యమైన నేతల ఆచూకీ నేటికీ పోలీసులు గుర్తించలేకపోతున్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా రావడం మాచర్ల కంచుకోటలో తెలుగుదేశం పార్టీ పాగా వేసి 33318 ఓట్ల మెజార్టీతో కార్యకర్తలు ఊహించని విధంగా బ్రహ్మారెడ్డి గెలుపొందడాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోయూరు. ప్రస్తుతం తమ పరిస్థితి ఏమిటంటూ తలలు పట్టుకుంటున్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేశారు. మూడున్నర సంవత్సరాల పదవీకాలం ముగియడంతో మరో సంవత్సరంన్నర పదవీకాలం ఉండటం, తెలుగుదేశం పార్టీ నేతల అడుగుజాడల్లో ఎలా పాలన చేయాలని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ఆలోచనలో పడ్డారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నేతల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. ముందుకుపోతే పార్టీలోనికి ఆహ్వానిస్తారా లేక తిరస్కరిస్తారా అని ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ నేతలు ఉన్నారు. దీనికితోడు గ్రామాలలో చేసిన తప్పొప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. పదేళ్ల వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీని నమ్మలేని వైసీపీ నేతలతో ఇబ్బందులు పడ్డ గ్రామ, మండలస్థాయి నేతలు ప్రస్తుతం వడ్డీతోసహా తీర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ద్వారాలు మూసుకుపోవడంతో ఆయా సామాజిక వర్గాల నేతలతో మంతనాలు జరిపి జనసేన, బీజేపీ వైపు కన్నేసినట్లు సమాచారం.

## డివిజన్ గ్రీవెన్స్‌కు 8 అర్జీలు: సబ్‌కలెక్టర్ ప్రకర్‌జైన్



తెనాలి, జూన్ 24, ప్రభాతవార్త : మండల స్థాయిలో పరిష్కారానికి నోచుకోని క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే దిశగా డివిజన్ స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్‌లో అటువంటి అర్జీలకు ప్రాధాన్యత ఉంటుందని ఎన్నికల కోడ్ తరువాత నూతన ప్రభుత్వం ఆదేశాల మేరకు మరలా గ్రీవెన్స్ సేవలను ప్రారంభించుకుంటున్నామని సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ విభాగాల అధికారులు పాల్గొనగా సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ ఎనిమిది అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చిన అర్జీలు రెవెన్యూ విభాగానికి సంబంధించినవని వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో 11 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీటిలో ఎనిమిది అర్జీలు రెవెన్యూ విభాగానికి చెందినవిగాను, మూడు అర్జీలు వ్యక్తిగత అంశాలకు చెందిన అర్జీలుగా గుర్తించి ఆయా విభాగాలకు పంపించినట్లు తెలిపారు. మండల స్థాయిలోని వివిధశాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు పలువురి అభినందన

తెనాలి, జూన్ 24, ప్రభాతవార్త : ఐటీ, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం తెలుగు యువత కార్యదర్శి పాలుడుగు ప్రణీత్ సెక్రటేరియల్‌లో మంత్రి లోకేష్‌ను



మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు తను వంతు కృషి చేస్తారన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు అందించే చిక్కిల నుండి బ్యాగుల వరకు అన్ని స్కాములేనని, వైసిపి పాలనలో కాలేజీలు, యూనివర్శిటీలు గంజాయికి నిలయాలుగా మారాయన్నారు. గాడి తప్పిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి విద్యా రంగాన్ని లోకేష్ సమర్ధ వంతంగా ముందుకు నడిపించగలుగుతారన్నారు. విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి నాణ్యతా ప్రమాణాలు పెంచి దేశంలోనే రాష్ట్ర విద్యాశాఖను అగ్రగామిగా నిలబెడతారన్న ఆశాభావాన్ని పాలడుగు ప్రణీత్ వ్యక్తం చేశారు.

## అవినీతిపరులు పొన్నూరుకు దూరంగా ఉండాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, జూన్ 24,ప్రభాతవార్త: ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అవినీతి రహిత పాలనే ధ్యేయంగా పనిచేయాలని, అవినీతిపరులు పొన్నూరుకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు హడావిడిగా సచివాలయాల్లో చేసిన రిజిస్ట్రేషన్ వివరాలను సపరేట్‌గా ఇవ్వాలని తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్‌ను ఆదేశించారు. గృహనిర్మాణశాఖాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ళ నిర్మాణానికి ఏజెన్సీలకు ఏ ప్రాతిపదికన కాంట్రాక్టు ఇచ్చారని అధికారులను నిలదీశారు. లబ్ధిదారుల తీర్మానాలు, కాంట్రాక్టర్ ఒప్పందాలు బయటపెట్టాలన్నారు. గృహనిర్మాణంపై అధికారులు



పూర్తిస్థాయిలో సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. లబ్ధిదారులు, కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందం చేయడంలో గృహనిర్మాణశాఖకు ఉన్నటువంటి ఉత్సాహం ఏమిటన్నారు. కాంట్రాక్టర్ల దోపిడికి అధికారులు సహకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. గృహనిర్మాణశాఖాధికారులు ఇంటి నిర్మాణాల విషయంలో క్షేత్రస్థాయిలో ఎందుకు పరిశీలన చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల నిర్మాణ సామాగ్రిని తరలించుకుపోతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా..?అని ప్రశ్నించారు. గత ఐదేళ్ళ కాలంలో డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవకతవకలను సరిచేయాలన్నారు. విద్యుత్‌శాఖాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంచాయితీ కార్యాలయాల్లో ప్రొటోకాల్ పాటించి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు పెట్టాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులు నడుచుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు అవినీతికి దూరంగా ఉండాలన్నారు. అవినీతి అధికారులను క్షమించే ప్రశ్నేలేదన్నారు. అవినీతి, మాఫియాలతో వచ్చిన చెడ్డపేరును పోయే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు కోరుకున్న మార్పును అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ మత్తులో నుంచి అధికారులు బయటకు రావాలని ఘాటుగా హెచ్చరించారు. సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్, ఎంపిడిఓ పిన్నింటి రత్నజ్యోతి, గృహనిర్మాణశాఖ డిఇ కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థినికి పీహెచ్‌డీ

పొన్నూరు, జూన్ 24,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన టి.నాగమల్లేశ్వరి అనే విద్యార్థినికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డోపింగ్ ఇండ్యూస్డ్ మోడిఫికేషన్ ఇన్ ఎన్నీల్డ్ జింక్ ఆక్సైడ్




నానోస్ట్రక్చర్స్ ఏ మల్టిఫేసిటెడ్ స్టడీ ఆన్ స్ట్రక్చరల్, ఆప్టికల్ మ్యాగ్నటిక్ అండ్ మెకానికల్ ప్రాపర్టీస్ అనే అంశంపై విద్యార్థిని పరిశోధన చేసిందని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ పిజిక్స్ విభాగంలోని ప్రొపెసర్ జాలాది నిశ్చల్ కిరణ్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన టి.నాగమల్లేశ్వరిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## అవినీతి మయం....పట్టణ ప్రణాళికా విభాగం

పొన్నూరు, జూన్ 24,ప్రభాతవార్త: పట్టణ ప్రణాళికా విభాగం పూర్తి అవినీతి మయంగా మారిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశాక నరేంద్రకుమార్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆకస్మింగా పర్యటించారు. ఏ వార్డులో చూసినా పారిశుధ్యం పడకేసి ఉండడడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువలన్నీ ప్లాస్టిక్ వస్తువులు, వివిధ రకాల వ్యర్థాలతో నిండిపోయి మురుగునీరు పారుదల కాక దుర్గంధం వెదజల్లడాన్ని నరేంద్రకుమార్ స్వయంగా పరిశీలించారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం పక్కన పోరంబోకు స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకొని నివాసాలుంటున్నారు. అయితే ఈ ఇళ్ళమధ్యలో నుండి



మురుగునీరు పారుదల అయ్యే కాలువ ఉంది. కాలువలోని సిల్ట్‌ను తొలగించేందుకు అవకాశం లేకుండా పోయింది. పారిశుద్ధ్య కార్మికులతో ఈ కాలువలను శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ ప్రసాద్‌ను ఆదేశించారు. కాలువల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపించే విధంగా ఉంది. దీంతో నరేంద్రకుమార్ మునిసిపల్ అధికారులు అసలు పనులు చేస్తున్నారా..?లేదా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ అధికారులు పద్దతులు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల హాజరులో అవకతవకలు ఉన్నట్లు గుర్తించారు. విధులకు వచ్చినారానట్లుగా నమోదు చేయడాన్ని ప్రశ్నించారు. అధికారులు కార్మికులను డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయని, ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోకపోతే చర్యలు వేరే విధంగా ఉంటాయన్నారు. పారిశుధ్యం పట్టణంలో పూర్తిగా పడకేసిందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా కాలువలను శుభ్రం చేయాలన్నారు. మెప్మాశాఖ పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రూపుల వద్ద వసూళ్ళ పద్ధతిని ఆపాలన్నారు. కొత్తగా వేసిన రోడ్లు త్వరగా పాడైతే సంబంధిత కాంట్రాక్టర్లపై ఏమీ చర్యలు తీసుకొన్నారో అందుకు సంబంధించిన వివరాలను అందజేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సచివాలయం అనేది ప్రతి వార్డులో అందుబాటులో ఉండాలన్నారు. రెండు, మూడు వార్డులకు కలిపి ఒకేవార్డులో సచివాలయం ఉండడం సరికాదన్నారు. సచివాలయ సిబ్బంది తమ ఆలోచనా దోరణి మానుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది రాజకీయనాయకుల్లా వ్యవహరించకుండా ఉద్యోగుల్లా పనిచేయాలన్నారు. పొన్నూరు మునిసిపాలిటీ బాగుంది అనే పేరు తెచ్చే విధంగా పనిచేయాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, గృహనిర్మాణశాఖ డిఈ మోహనరావు, డిఈ తదితరులున్నారు.

## చివరి పంట పొలాలకు నీరు అందేలా చూడాలి: ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, జూన్ 24, ప్రభాత వార్త: నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు పదిరోజుల్లో వ్యవసాయ పనులు మొదలుపెడతారని, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు కాలువల్లో ఉన్న తూటికాడ, గుర్రపు డెక్కను పూర్తిగా తొలగింపుకు చర్యలు తీసుకొని చివరి పంట భూములకు



కూడా నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కూచిపూడి లాకు వద్ద ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో సోమవారం వేమూరు నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ అధికారులు ఖరీప్‌లో రైతులకు సాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో తెనాలి, రేపల్లె ఇఇలు మల్లికార్జునరావు, పి.వెంకటరత్నం, దుగ్గిరాల, రేపల్లె, పొన్నూరు, తెనాలి డిఇఇలు ఎన్‌కెవి ప్రసాద్, దీన్‌దయాళ్, ధనలక్ష్మి, ఎం. అనీల్‌కుమార్, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## విశేషంగా కొనసాగుతున్న నక్షత్రశాంతి యజ్ఞపూజలు

తెనాలి, జూన్ 24, ప్రభాతవార్త : క్రోధి నామ సంవత్సరం ప్రారంభం నుండే ఏర్పడుతున్న గ్రహకూటముల నేపథ్యంలో 27నక్షత్రాలకు శాంతి అనివార్యమని ఆ దిశగానే నవగ్రహ సహిత నక్షత్రశాంతి హోమములను ఏర్పాటు చేసినట్లు శ్రీ విద్యాపీఠం నిర్వాహకులు శ్రీబాలస్వామిజీ అన్నారు. సోమవారం ఉత్తరాషాఢ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆ నక్షత్ర జాతకులు స్వయంగా యజ్ఞపూజల్లో పాల్గొన్నారు. యాగ్నిక బ్రహ్మ ఎల్లాప్రగడ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గణపతిపూజ, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమం, మృత్యుంజ హోమం, ఉత్తషాఢ నక్షత్ర శాంతి హోమ పూజలు విశేషంగా నిర్వహించారు. జులై 11వరకు నక్షత్రశాంతి హోమ పూజలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. శ్రీవిద్యాపీఠం, శ్రీసాలిగ్రామ మఠం సంయుక్త నిర్వహణలో గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు భక్తులు విశేషంగా హాజరై తమ నక్షత్రానికి శాంతి పూజలు జరుపుకుంటున్నారు.

## 'ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలి'

బాపట్ల, జూన్24, ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో ని స్పందన సమావేశపు మందిరంలో సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిధిగా పాల్గొన్న జెసి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేధికలో వచ్చిన అర్జీలన్ని అన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. గత నెలలో అన్‌లైన్ లో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టే కారనయక్రమం పై అధికారులు నిర్లిప్తత ప్రదర్శిచరాదన్నారు. డయేరియా వ్యాది వ్యాప్తిని అరికట్టడానికి పరిశుభ్రమైన శుద్ధ జలాలను సరఫరా చేయాలని సూచించారు. మలేరియా,డెంగ్యూ ,చికెన్‌గున్యా వంటి వ్యాదులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. గృహాల మద్య వర్షపు నీరు కుంటలలో మురుగు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రజలంతా దోమల తెర వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు. తన పరిదిలోని వాటికి అక్కడిక్కడే ఆయన పరిష్కారం మార్గం చూపారు. తన పరిదిలో లేనివాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'చట్టబద్ధంగా ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి'

బాపట్ల, జూన్24, ప్రభాతవార్త: చట్టబద్దంగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను అదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ వృద్దులు, మహిళల పిర్యాదులకు మొదటి ప్రాదాన్యనిస్తూ చట్టబద్దంగా ఫిర్యాదిదారుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. జిల్లా నలుమూలల నుంచి పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 45 పిర్యాదులు అందాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేధికకార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను చట్టపరిదిలో వేగంగా పరిష్కరించాలన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయవచ్చునన్నారు. వాటిని చట్ట పరిదిలో వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి విఠలేశ్వరరావు, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## సముద్ర తీర ప్రాంతాలకు యాత్రికుల అనుమతి తాత్కాలికంగా నిషేధం

బాపట్ల, జూన్24, ప్రభాతవార్త: సముద్ర తీరంలో సుడులు ఏర్పడటం వలన వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, యాత్రికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా బాపట్ల జిల్లాలో సముద్రతీర ప్రాంతాలకు యాత్రికులను అనుమతి నిషేదించం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్‌ప్రదాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కాలంలో బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలలో సముద్రంలో సుడిగుండాలు ఏర్పడి గుంటలు ఉండటంతో యాత్రికులు తరచు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ మద్య కాలంలో సూర్యలంక, ఓడరేవు, రామాపురం బీచ్ లలో వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడంతో యాత్రికులు మృతి చెందారన్నారు. ఈ వరుస ఘటనలను దృష్టిలో ఉంచుకుని యాత్రికుల శ్రేయస్సు కోసం కొంత కాలం వరకు తాత్కాలికంగా బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు యాత్రికులకు అనుమతి నిషేదించడం జరిగిందన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో సుడుల ఉధృతి తగ్గిన తర్వాత తదుపరి అదేశాలను జారీ చేయడం జరుగుతుందన్నారు. అప్పటి వరకు యాత్రికులు బాపట్లజిల్లాలోని సముద్రతీర ప్రాంతాలకు రావద్దని ఆయన తెలిపారు.

## 'గ్రామస్థాయిలో సమస్యలకు పరిష్కారం'

కర్లపాలెం, జూన్24, ప్రభాతవార్త: గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మండల అదికారుల నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహశీల్దార్ బాబా అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నూతన ప్రభుత్వంలో మొదటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా తహశీల్దార్ బాబా



మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నేతాజి, ఏపిఎం శ్రీనివాసరెడ్డి, ఏఈ దీలిప్, శ్రీనివాసరావు, ఈవోపిఆర్డీ ఎలిషాబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువల ఆధునీకరణ జరిగేనా?

కర్లపాలెం, జూన్24, ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో సాగునీరు కాలువలు ఆధునీకరణ జరిగి చాలా కాలమైంది, కాలువలు సరిగ్గా లేక పోలాలకునీరు రాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్లపాలెం మండలానికి ప్రధానంగా సాగునీరు అందజేయడానికి రెండు ప్రధాన కాలువలు ఉన్నాయి, పీటి చానల్, లంక కాలువ, ఈ కాలువల ద్వారానే సాగునీరు కర్లపాలెం మండలానికి వస్తాయి, అయితే ఈ కాలువల ఆధునీకరణ జరగక తీరగ్రామాలకు సాగునీరు రాక రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పంట కాలువల కట్టలు బలహీనంగా ఉండటం, రిటైనింగ్ గోడలు అసలు లేకపోవడం అనదికారిక తూములు ఏర్పాటు చేసుకోవడం వలనసాగునీరు తీరగ్రామాలకు రావడం లేదు, దీనిపై అధికారులు దృష్టి సారించి వర్షాలు రాకముందే పంట కాలువల అధునీకరణ పనులు చేపట్టి నీరు అందించాలని రైతులు కోరుతున్నారు. అంతేకాకుండా పూర్తి స్దాయిలో అధునీకరణ పనులు జరగకపోయినా కనీసం మరమత్తులైన చేసి సముద్రతీర గ్రామాలకు సాగునీరు అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన చర్చిప్రతిష్ఠ మహోత్సవంలో 'పనబాక'

పిట్టలవానిపాలెం, జూన్24, ప్రభాతవార్త: మండల పరిదిలోని ఖాజీపాలెం పంచాయితీ పరిదిలో గడ్డంవారిపాలెంలో నూతన చర్చి ప్రతిష్ట మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజి కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన పనబాకను బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాదె మదుసూధనరెడ్డి కలిసి యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. వీరి వెంట గోవతోటి విజయ్, కుంచాల వీరరాఘవరెడ్డి, మద్దాల డేవిడ్, దేగల రవిరెడ్డి, మారుబోయిన శ్రీనివాసరెడ్డి, గాదె గోపిరెడ్డి, అలవల అశోక్ రెడ్డి, కుంచల కిరణ్ కుమార్‌రెడ్డి, పులిసాయి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'అసమానతలు తావులేని సమానత్వ సాధనే ఏకరూప దుస్తుల లక్ష్యం'

పిట్టలవానిపాలెం, జూన్24, ప్రభాతవార్త: : విద్యార్థులలకు అసమానతలకు తావులేని సమానత్వ సాధనే లక్ష్యంగా మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యూనిఫామ్ లను అందిస్తుందని మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యూనెట్ సొపాటి అన్నారు. మండల పరిదిలోని సంగు పాలెం పరిషత్ ఎలిమెం టరీ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ



సమానత్వంకు నియోజకవర్గంల ఓ ఎంతో ప్రాదాన్యత కల్పిస్తున్నారన్నారు, పాఠశాలలో విద్యార్థులు సంతోషంగా చక్కగా చదువుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కర్యాక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మికుమారి, బర్మా పీటర్‌పాల్, నియోజకవర్గ రైతు కమిటి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రాములమ్మ ఈజ్ బ్యాక్



**ఎన్‌కెఆర్21** మూవీ టాలీవుడ్ సీనియర్ నటి విజయశాంతి కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే విజయశాంతి పుట్టిన రోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. టాలీవుడ్ స్క్రీన్ లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయాలు అందుకున్న నటి విజయశాంతి. హీరోలకు దీటుగా యాక్షన్ ఎపిసోడ్స్‌లో నటించి సంచలనం సృష్టించారు. లేడీ అమితాబ్, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు సంపాదించుకున్నారు. అయితే ఆమె నటించిన పలు హిట్ చిత్రాల్లో కర్తవ్యం కూడా ఒకటి. తెలుగు తెరపై ఒక చరిత్ర సృష్టించిన ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్ వైజయంతిగా నటించి విజయశాంతి సూపర్‌స్టార్ అయ్యారు. అప్పటి వరకు పోలీసు పాత్రలో ఇతర ఏ నటి కూడా అంత పవర్‌ఫుల్‌గా నటించలేదు. కానీ విజయశాంతి మాత్రం నటించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆ సినిమా అప్పట్లో ప్రేక్షకులపై చాలా ప్రభావం చూపించింది. ఎందరికో స్ఫూర్తిని కూడా ఇచ్చింది.

అయితే ఇప్పుడు చాలా యేళ్ల తర్వాత మళ్లీ విజయశాంతి పోలీసు ఆఫీసర్ వైజయంతిగా కనపడనున్నారు. అది నందమూరి కళ్యాణ్‌రామ్ చిత్రం కోసం. డెవిల్ సక్సెస్ తర్వాత నందమూరి కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎన్‌కెఆర్21. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ చిత్రంతో ప్రదీప్ చిలుకూరి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అయితే విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. 'వైజయంతి ఐపీఎ. తన పట్టుకుంటే పోలీసు తుపాకీకి ధైర్యం వస్తుంది. వేసుకుంటే యూనిఫామ్‌కు పౌరుషం వస్తుంది. తనే ఒక యుద్ధం. నేనే తన సైన్యం అంటూ విజయశాంతిని ఉద్దేశిస్తూ కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా, సినిమాను అశోక క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా, సినిమాను అశోక్ క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ ఫస్ట్ లుక్ కూడా ప్రేక్ష కులను ఆకట్టు కుంటుం ది.

# 'భారతీయుడు 2' ట్రైలర్ విడుదల

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీబడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈచిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్రయూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో నేడు 'భారతీయుడు 2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ హిందీ భాషల్లో విడుదలైంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సిడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. 'భారతీయుడు 2' ట్రైలర్ అనౌన్స్ మెంట్ డేట్‌ను తెలియజేస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో ముసలి పాత్రలోని కమల్‌హాసన్ ట్రాలీబ్యాగ్‌తో మెట్లు ఎక్కుతున్నారు. అంటే పోస్టర్‌తో ట్రైలర్ వచ్చేస్తుందనే విషయాన్ని సింబాలిక్‌గా చక్కగా చెప్పినట్లుంది పోస్టర్ చూస్తుంటే, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా 'భారతీయుడు' చిత్రంలో కమల్ హాసన్ మెప్పించారు. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా 'భారతీయుడు 2' రానుంది. మూవీపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సీఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారోనంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'భారతీయుడు 2' సినిమాపై ఉన్న అంచనాలకు అనుగుణంగా ప్రమో షనల్ ప్లానింగ్ టీమ్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది. కమల్‌హాసన్ టైటిల్‌పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్‌అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనురుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తు రాజ్‌గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబి లన్ వైరముత్తు, లక్ష్మీ శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ కలయిక ప్రేక్షకులకు తిరుగులేని సినిమాటిక్ ఎక్స్ పీరియెన్స్‌ను అందిస్తుందనటంలో సందేహం లేదు. భారీ బడ్జెట్ తో 'భారతీయుడు 2' లో క్రియే టివ్ బ్రిలియన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇది సినిమా ప్రపంచంలో ఓ సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. సినిమా చూసి ప్రేక్షకుల్లో గొప్ప ఆలోచన రేకెత్తించేలా సినిమాలు చేస్తూ తన అభి రుచి చాటుకుంటున్న లైకా ప్రొడ క్షన్స్ అధినేత సుభాస్కరన్ జులై 12న ఇండియన్ 2 పేరుతో తమిళంలో, భారతీయుడు 2 పేరుతో తెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# షారుక్ సరసన సమంత?



'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్ నటిగా వెలుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తిస్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్లుగా తెలుస్తోంది. 'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్‌నటిగా వెలుగుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తి స్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్ హీరోగా ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ 'డంకీ'ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పుడిదే కాంబినేషన్‌లోనే మరో సినిమా పట్టాలెక్కనున్నట్లు సమాచారం. షారూక్ సరసన నటించేందుకు సమంతను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దేశభక్తి నేపథ్యంలో, యాక్షన్ కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నటించేందుకు సమంత ఆసక్తి చూపిస్తున్నట్లు సన్నిహితవర్గాల్లో చర్చ జరు గుతోంది. ఇంకా పేరు ఖరారు కాని ఈచిత్రం స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయట. వచ్చే ఏడాది ఈ సినిమాని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి.

# తెలుగు సినీ నిర్మాతల సమావేశం

తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో సినీ రంగం విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను శ్రీపవన్ కళ్యాణ్



గారికి నివేదించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌గారు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌గారితో సమావేశానికి హాజరైన నిర్మాతలు అల్లు అరవింద్, శ్రీ సిఅశ్వినీద్, ఏ.ఎం. రత్నం, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్‌రాజు, బోగవల్లి ప్రసాద్, డివి.వి.దానయ్య, శ్రీమతి సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీవాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ తదితరులున్నారు.

# 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' లాంచ్

ఈటీవీ విన్ తన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'ఎఐఆర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్' అనౌన్స్‌మెంట్‌తో మరో సారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. వెబ్ సిరీస్ ఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్లాట్‌ఫారమ్‌లో పెరుగుతున్న ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా క్వాలిటీ కంటెంట్‌కి ఇది ప్రామిస్ చేస్తోంది. సందీప్‌రాజ్ షో రన్నర్‌గా వున్న ఈ సిరీస్‌కి జోసెఫ్ క్లింటన్ రైటర్, డైరెక్టర్. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్రముఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మాత ఎస్కేఎన్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సిరీస్‌కి ఒక ఇంట్రస్టింగ్ టోన్‌ని సెట్ చేస్తుంది. 'ఎఐఆర్: ఆల్ ఇండియా రాంకర్స్' ఫ్యాన్ డ్రామా అండ్ ఇంటెన్సిటీ వున్న సిరీస్‌ని హింట్ ఇస్తోంది. 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' ఒక థ్రిల్లింగ్ వెంచర్‌గా రూపొందుతోంది.



# ఆహాలో న్యూ ఏజ్ ఫిల్మ్ 'లవ్ మౌళి' స్ట్రీమింగ్

100% తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా తిరుగులేని వినోదాన్ని అందించటంలో ఎల్లప్పుడు ముందుంటుదనటంలో సందేహం లేదు. ప్రతీ వారం కొత్త సినిమాలు, సిరీస్‌లు, షోస్‌ను అందిస్తోంది. అందులో భాగంగా నవదీప్ లేటెస్ట్ ఫిల్మ్ 'లవ్ మౌళి' ఈ లిస్టులో చేరింది. ఈ న్యూ ఏజ్ యూత్ ఫుల్ డ్రామా ఆహాలో ప్రేక్షకులను జూన్ 27 నుంచి అలరించనుంది. అవనీంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని సీ స్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ నిర్మించాయి. జూన్ 7న 'లవ్‌మౌళి' చిత్రం థియేటర్స్‌లో విడుదలైంది. ఓ డిఫరెంట్ కంటెంట్‌ను అందించిన విధానం, నేటి జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. నవదీప్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫామెన్స్‌ను అందించారు. ఆయనలోని నటుడ్ని 2.0 వెర్షన్‌లో చూపించిన చిత్రమిది. వైవిధ్యమైన సినిమాలు చూడాలనుకునే ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఈ అద్భుతమైన సినీ ప్రయాణాన్ని వీక్షించే అవకాశాన్ని వదులుకోవద్దు. జూన్ 27న ఆహాలో లవ్ మౌళి చిత్రాన్ని చూడటానికి సిద్ధం కండి.



నటీనటులు: నవదీప్, పంఖురి గిద్వాని, భావనసాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు. సాంకేతిక వర్గం నిర్మాతలు: సీస్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్, డైరెక్టర్: అవనీంద్ర, మ్యూజిక్: గోవింద్ వసంత్, బ్యాగ్రౌండ్ స్కోర్: క్రిష్ణ, పాటలు: అనంత్ శ్రీరాం, ఆర్ట్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: అజయ్ శివశంకర్, కాస్ట్యూమ్స్: అన్ని గుప్తా, డిఐ: పొయెటిక్ స్టూడియోస్ (కొచ్చి), వి.ఎఫ్.ఎక్స్: నాగు, సౌండ్ డిజైన్: ధ్వని స్టూడియోస్.




# రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు మూవీ!

దర్శకధీరుడు రాజమౌళి–మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? అంటూ మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీపై





ఎం.ఎం కీరవాణి మాట్లాడుతూ, ఈ వారమే స్టోరీ లాక్ అయిందని, టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయని, జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ స్టార్ట్ చేస్తా' అని చెప్పుకొచ్చారు. కాగా తాజాగా వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం, ఈ సినిమాలో నటించే క్యారెక్టర్ ఆర్టిస్టల ఎంపికపై ప్రస్తుతం రాజమౌళి ఫోకస్ పెట్టాడు అని, వారి కోసం ప్రస్తుతం టెస్ట్ షషూట్స్ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నట్టు టెస్ట్ షూట్స్ కోసం కేవలం తెలుగు నటీనటులనే కాకుండా, హిందీ, తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులను కూడా పిలుస్తున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్టల ఎంపిక పూర్తి అయ్యాక, ప్రధాన పాత్రలపై జక్కన్న ఫోకస్ పెడుతారు. కాగా ఈ మూవీలో ఓ హీరోయిన్‌గా చెల్సీ ఎలిజబెత్ ఇస్లాన్ నటించనున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి.

# ఫ్యాన్‌కు శృతి సీరియస్ వార్నింగ్

విశ్వనాయకుడు కమల్‌హాసన్ నటవారసురాగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తనకంటూ స్పెషల్ స్టార్‌డమ్ సంపాదించుకుంది. హీరోయిన్ శ్రుతిహాసన్. నటిగా, సింగర్‌గా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు, హిందీ తమిళ భాషలలో స్టార్ హీరోలతో జతకట్టి సూపర్ హిట్స్ అందుకుంది. ఎప్పుడూ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉండే ఈ బ్యూటీ, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గానే ఉంటుంది. తన అప్డేట్స్‌ను ఫొటోస్ అండ్ వీడియోస్‌ను షేర్ చేస్తూ వైరల్ అవుతూనే ఉంటుంది. ఇక ఈ క్రమంలోనే తాజాగా తన ఫాలోవర్లతో ఇన్ స్టాచిట్ చాట్ నిర్వహించింది ఈ బ్యూటీ. అయితే ఈ చిట్‌చాట్‌లోనే ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నకు స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. ఆస్క్ మీ సమ్‌థింక్ అని తన అభిమానులతో శృతి మొదలెట్టిన చిట్‌చాట్లో.. ఓ ఫ్యాన్ సౌత్ ఇండియన్ ఆక్సెంట్‌లో ఏదైనా చెప్పాలని శృతిని రిక్వెస్ట్ చేశాడు. అయితే ఈ రిక్వెస్ట్‌కే సీరియస్ అయిన శృతి ఈ రకమైన జాతి వివక్షను తాను అసలు సహించను అంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది. అంతేకాదు మమ్మల్ని ఇడ్లీ, సాంబర్ అంటూ పిలిస్తే ఊరుకునేది లేదని చెప్పింది. మీరు మమ్మల్ని ఎప్పటికీ అనుకరించలేరని, కాబట్టి సౌత్ ఇండియన్స్‌లా ఉండాలని ఎప్పటికీ ట్రై చేయకండి



అనసీరియస్ అయింది. ఎలా పడితే అలా పిలిస్తే దాన్ని కామెడీగా తీసుకోమని, సౌత్ ఇండియన్ భాషలో ఏదైనా చెప్పమని అడిగావు కదా.. నోరుమూసికుని వెళ్ల అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. తన రియాక్షన్ అండ్ సీరియస్ రిప్లైతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# నా జీవితంలో మర్చిపోలేని చిత్రం

## హీరోయిన్ చాందిని

దాదాపు రెండు దశాబ్దాల క్రితం కన్నడలో సంచలన విజయం సాధించిన చిత్రం 'ఎ'. అప్పట్లో దాదాపు 365 రోజులు కన్నడలో ప్రదర్శింపబడి ఆశ్చర్యపరిచిన 'ఎ' తాజాగా మూడు వారాల క్రితం రిలీజ్ అయ్ అంతే సంచలనాన్ని క్రియేట్ చేసింది. దాదాపు మార్నింగ్ నుంచి బారులు తీరి జనాలు ఈ సినిమాను వీక్షించారు. తాజాగా ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో రీ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ బిజెపి లీడర్ రామచంద్రరావు, లింగం యాదవ్, సురేష్‌లతో పాటు హీరోయిన్ చాందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఎ' చిత్రంలో నేను నటిస్తారని ఊహించ లేదు. దాదాపు 300 మంది ఆర్టిస్టు లను సెలెక్ట్ చేసి లాస్ట్‌లో నన్ను తీసుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నన్ను ప్రేక్షకులు ఈ చిత్రంలో హీరోయిన్‌గానే గుర్తించడం నాకు ఆనందంగా ఉంది. మా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఈ చిత్రాన్ని 4కె చేసి ఇన్నేళ్ల తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులకు మరోసారి ఈ చిత్రాన్ని అందించినందుకు థ్యాంక్స్ చెప్తున్నాను. అలాగే మాకు ఇంతటి విజయాన్ని దశాబ్దాల నుంచి అందించిన ఈ చిత్రం సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాము. మా హీరో ఉపేంద్రతో కూడా చర్చలు జరిగాయి. మా రైటర్స్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా సీక్వెల్ విషయాలు త్వరలో మీకు అఫీషియల్‌గా వెల్లడిస్తాను అన్నారు.



25-6pg5f.qxd:25-6pg5f.qxd 01/01/01 6:27 AM Page 1



# శక్తిమంతమైన పార్టీగా బిజెడి



## రాజ్యసభ సభ్యులతో ఒడిశా మాజీ సిఎం

**భువనేశ్వర్,జూన్ 24:** రాజ్యసభలో పటిష్టమైన శక్తివంతమైన పార్టీగా కొనసాగాలని మనం ఎవ్వరికీ మద్దతు ఇవ్వవద్దని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ తన ఎంపిలకు ఉద్భోదించారు. పార్టీనుంచి కొనసాగుతున్న తొమ్మిది మంది రాజ్యసభ ఎంపిలతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మనం శక్తివంతమైన బిజెడి ఎంపిలుగా కొనసాగాలని ఆయన సూచించారు. సమావేశాలు ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశంలో పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలను ఎక్కువ ప్రస్తావించాలని సూచించారు. సమావేశం తర్వాత ఎంపి సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ బిజెడి ఎంపిలు ఈసారి కేవలం అంశాలపై మాట్లాడటమే కాకుండా అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ఒడిశా ప్రయోజనాలు నిర్లక్ష్యంచేస్తే పోరాటంచేస్తామని చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు మొబైల్ కనెక్టివిటీ సామర్థ్యం పెంచడం, బ్యాంకు శాఖలు ఎక్కువగా లేకపోవడం వంటి వాటిని లేవనెత్తాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బొగ్గుపై ఇచ్చే రాయల్టీని సమీక్షించాలని, గత పదేళ్లుగా ఒకే రాయల్టీ కొనసాగుతోందని, దీనివల్ల రాష్ట్రానికి భారీ నష్టం కలుగుతోందని చట్టపరంగా వచ్చే వాటాను సాధించుకోలేకపోతున్నామని చెప్పారు.
పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటంచేసే శక్తివంతమైన పార్టీగా బిజెడి సభ్యులు కొనసాగాలని నవీన్ పట్నాయక్ సూచించారని సస్మిత్ పాత్రా చెప్పారు. బిజెడి గతంలో కొనసాగించిన వైఖరినే ఇపుడు కూడా కొనసాగిస్తుందని, బిజెపిఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఇకపై ఎలాంటి మద్దతు ఉండదని కేవలం ప్రతిపక్షంగా మాత్రమే కొనసాగుతామని చెప్పారు. ఒడిశా ప్రయోజనాలకోసం ఏస్థాయికయినా వెళతామన్నారు. బిజెపికి మద్దతిచ్చే ప్రశ్నేలేదని బిజెడి అధ్యక్షుడు పటిష్టమైన శక్తివంతమైన ప్రతిపక్షంగా కొనసాగాలనే సూచించారన్నారు. ఒడిశా డిమాండ్లను నిర్లక్ష్యంచేస్తే ఖచ్చితంగా పోరాడతామని చెప్పారు. రాజ్యసభలో బిజెడికి తొమ్మిది మంది ఎంపిలున్నారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. 1997లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి పార్టీ భారీ నష్టం చవిచూసింది.
రాష్ట్రంలో కూడా బిజెడి అధికారం కోల్పోయింది. 24ఏళ్ల బిజెడి పాలనను ఈసారి బిజెపి చేజిక్కించుకుంది. గడచిన కొన్నేళ్లుగా బిజెడి పార్లమెంటులో కొన్ని అంశాలపై బిజెపికి మద్దతివ్వలేదు. అయితే 2019, 2024లో అశ్వినివైష్ణవ్ రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు మాత్రం సహకరించింది. మెజార్టీ మార్కుకు అదనంగా నాలుగు సీట్లు గెలుచుకున్నదని అసెంబ్లీలోప్రభుత్వం ఏర్పాటుచేసిన బిజెపి కేంద్రంలోకూడా సొంతంగా మెజార్టీలేదని అందువల్ల మనం మరింత సమైక్యంగా కష్టపడి పనిచేయాలని పార్టీని మరింతశక్తివంతంచేయాలని కోరారు.


సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంవద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘావల్, మరికొందరు మంత్రులు

## క్షీణిస్తోన్న అతిశీ ఆరోగ్యం!



**న్యూఢిల్లీ, జూన్ 24:** హరియాణా ఢిల్లీకి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న ఆప్ నేత అతిశీ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హరియాణా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగోరోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. అతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెరస్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరఫున పోరాడతాను. హరియాణా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాన్ను అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హరియాణా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతిశీ దీక్షను మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

## 10 రోజులు నీళ్లతో ప్రాణాలు కాపాడుకొని..!

### శాంతాక్రజ్ పర్వతాల్లో నడవడానికి వెళ్లి దారితప్పాడు

**న్యూయార్క్, జూన్ 24:** సరదాగా మూడు గంటలపాటు హైకింగ్‌కు (కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు ఆ వ్యక్తి. కానీ, అతడి టైమ్ బాగోలేదు.. మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటకు రావడానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి ఈ నెల 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడుగంటలపాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు. ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడి కుటుంబసభ్యులు ఈ నెల 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన మెక్లిష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అమెరికాలోని ఇలాంటి చిక్కడి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

## ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోరు?



### ముంబయి అధికార యంత్రాంగంపై హైకోర్టు చురకలు

**ముంబయి, జూన్ 24:** ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు వచ్చే సమయంలో ఆ ఒక్కరోజు పర్యటనకోసం ఫుట్‌పాత్‌లు, మార్కెట్‌వీధులు అన్నీ ఖాళీచేయించే అధికారులు ప్రతినిత్యం అలా ఎందుకు చేయరని బాంబే హైకోర్టు చురకలువేసింది. స్పష్టంగా నిర్జనంగా ఉన్న ఫుట్‌పాత్‌పై సురక్షితంగా నడిచేవిధంగా చేయడం ప్రజలకున్న ప్రాథమిక హక్కు అని రాష్ట్ర అధికారులు విధిగా ఈ ఏర్పాట్లుచేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్‌జస్టిస్‌లు ఎంఎస్ సోనక్, కమల్‌ఖాతాలు పేర్కొన్నారు. అలాగే అనధికారిక హాకర్లు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, నగరంలో ఈ విధానంపై అధికారులు ఎందుకు స్పందించరని న్యాయమూర్తులుప్రశ్నించారు. గత ఏడాది హైకోర్టు సుమోమోటోగా దాఖలయిన పిటిషన్‌ను స్వీకరించింది. అక్రమంగా, అనధికారికంగా ఫుట్‌పాత్‌లను హాకర్లు, వెండార్లు నగరంలో ఆక్రమిస్తుండటంపై పిటిషన్ దాఖలయినసంగతి తెలిసిందే. సోమవారం బెంచ్ పిటిషన్ విచారణలోన్యాయమూర్తులు స్పందిస్తూ ఈ సమస్య తీవ్రమైనదని తెలుసునని, రాష్ట్ర ఇతర ఉన్నతాధికారులు స్థానిక మునిపల్ అధికారులు అలా వదిలివేస్తే సమస్య మరింత తీవ్రం అవుతుందని, అందువల్లనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి లేదా మరికొందరు వివిఐపిలు వస్తున్న సమయంలో వీధులు,ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీచేయిస్తారని, వారున్నతంసేపు రోడ్లపై ఈగలు కూడా తిరగనీయనంతగా బందోబస్తు ఉంటుందని, అప్పుడు చేయగలిగిన అధికారులు ప్రతినిత్యం ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలు పన్నులు చెల్లించేవారని వారికి నడిచేందుకు సరైన ఫుట్‌పాత్, నడిచేందుకు రక్షణపూర్వక వాతావరణం ఉండాలని సూచించారు. బృహన్‌ముంబయి మున్సిపసల్‌కార్పొరేషన్ తరఫున సీనియర్ కౌన్సెల్‌ఎస్‌యు కాందార్ వాదనలు వినిపించారు.
ఒక నిర్దిష్ట ప్రణాళికప్రకారం చర్యలు తీసుకుంటున్నారరని, వెండార్లు, హాకర్లను ఖాళీచేయించినా మళ్లీ అక్కడికే వస్తున్నారన్నారు. అందుకోసమే ఇపుడు బిఎంసి అండర్‌గ్రౌండ్ మార్కెట్లు ఏర్పాటుకు యోచిస్తోందన్నారు. బెంచ్ ఈవివరణపై స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఈసమస్యను అండర్‌గ్రౌండ్‌లో సమాధి చేస్తున్నదన్నారు. అలాగే వెండార్లు, హాకర్లపై విధిస్తున్న జరిమానా సహేతుకంగా లేదని, రోజువారి వారి విక్రయాలు ఎక్కువే ఉంటాయని, అందుకు తగినట్లుగా జరిమానా వేయాలని సూచించారు.
చిన్న మొత్తాలు వారికిలెక్కలేదని, జరిమానా చెల్లించి మళ్లీ వ్యాపారాలు చేస్తారన్నారు. ఇలాంటి హాకర్లు, వెండార్ల డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఒకసారి ఖాళీచేసిన తర్వాత మళ్లీ ఆప్రాంతానికి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. తదుపరి విచారణను జులై నెల 22వ తేదీ కొనసాగిస్తామని బెంచ్ వాయిదా వేసింది.

## హజ్‌యాత్రలో 1,301 మంది మృతి..

### అధికారికంగా ప్రకటించిన సౌదీ



**కైరో, జూన్ 24:** ముస్లింల పవిత్ర హజ్‌యాత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మృతి చెందారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు వేల సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యాత్రకు వచ్చిన వారిలో 1,301 మంది చనిపోయారని సౌదీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వారిలో 83 శాతం మంది అనధికారికంగా హజ్ చేయడానికి వచ్చారని తెలిపింది. కాగా, అస్వస్థతకు గురైన 95 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు ఉన్నారు.
ఈ యేడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టునుంచి మరో 10 లక్షలకు పైగా ముస్లింలు తరలివచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే అధిక ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారని పేర్కొంది. ఉక్కపోతతో ఊపిరాడక వారంతా చనిపోయారని వెల్లడించింది. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 125 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు చెప్పారు.
హజ్ యాత్రలో 98 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ యేడాది 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపింది. అనారోగ్యం, వృద్ధాప్యం వంటి సహజ కారణాల వల్లే వీరంతా మరణించారని వెల్లడించింది. అయితే గతంలో కన్నా ఈ యేడాది మృతుల సంఖ్య తగ్గిందని, గత యేడా 187 మంది మరణించినట్లు పేర్కొంది.

## పన్నారైతుకు దొరికిన రూ.25 లక్షల వజ్రం!

**భోపాల్, జూన్ 24 :** వజ్రాలకు ప్రఖ్యాతి గాంచిన మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఓ రైతుకు తాను లీజు తీసుకున్న గనిలో విలువైన వజ్రం దొరికింది. రాత్రికి రాత్రి రూ.25 లక్షలు కలిసిరావడంతో ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పట్టి బజారియా గ్రామానికి చెందిన దేశ్‌రాజ్ అనే రైతుకు లీజుకు తీసుకున్న గనిలో 6.65 క్యారెట్ల ఈ డైమండ్ దొరికింది. వెంటనే ఆ వజ్రాన్ని పన్నా డైమండ్ ఆఫీసులో దేశరాజ్ డిపాజిట్ చేశాడు.
త్వరలో జరగనున్న వజ్రాల వేలంలో దీనిని ఉంచుతామని పన్నా డైమండ్ ఆఫీసుల అధికారులు తెలిపారు. వేలంలో ఈ వజ్రం సుమారు రూ.25 లక్షల వరకు పలుకుతుందని అంచనా వేశారు.

## బెండ రూ.650, కాకర రూ.1000



### బ్రిటన్‌లో కూరగాయల ధరలు

**లండన్, జూన్ 24:** కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు వింటుంటే గుండె హడలిపోతుందా? రేట్లు ఇలా మండిపోతుంటే తినేది ఎలా అని భయమేస్తుంది కదా? ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా ఈ పరిస్థితి ఉన్నది మాత్రం బ్రిటన్‌లోని భారతీయ స్టోర్స్‌లో. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరుకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియో పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె కూరగాయల ధరలను వెల్లడించారు.
ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది. అక్కడి కరెన్సీని మన రూపాయల్లో పోల్చి చూస్తే ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు.
వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.

## బిజెపిరాజ్యసభా పక్షనేతగా జెపి నడ్డా



**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజ్యసభలో అధికారపక్ష నాయకుడిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా నియమితులయ్యారు. అలాగే వైద్యఆరోగ్య శాఖతోపాటు జెపినడ్డా కేంద్ర కేబినెట్‌లోని రసాయనాలు ఎరువుల శాఖను కూడా చేపట్టారు. పియూష్‌గోయల్ స్థానాన్ని ఇపుడు జెపినడ్డాతో కేంద్రం భర్తీచేసింది. ప్రధాని మోడీ రెండో హయాంలో గోయల్ రాజ్యసభా పక్ష నేతగా కొనసాగిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి 2020లో ఆయన జాతీయ అధ్యక్షపదవిని చేపట్టారు. అయితేప్రస్తుతానికి నడ్డా బిజెపి అధ్యక్షపదవిలో కొనసాగుతారని చెపుతున్నారు. సంస్థాగత ఎన్నికలు 50శాతానికిపైగా అన్ని రాష్ట్రాల్లోను పూర్తయిన తర్వాత మాత్రమే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మరో ఆరునెలల్లో పూర్తవుతుందని అంచనా. కొత్త అధ్యక్షుడి ఎన్నిక వచ్చే డిసెంబరు జనవరి నెలల్లో ఉండవచ్చని అంచనా. నడ్డా న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు కూడా. ఆయన రాజ్యసభకు 2012లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు 2014లో ఎన్నికయ్యారు. అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనే ఆయన బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యునిగా ఎంపికయ్యారు. అంతకుముందు నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో ఎమ్మెల్యేగాకూడా కొనసాగారు. బిలాస్‌పూర్ స్థానంనుంచి మూడుసార్లు అంటే 1993, 1998,2007 ఎన్నికల్లో గెలిచారు. 1998 నుంచి 2003 మధ్యకాలంలో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగాకూడా పనిచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన గుజరాత్‌నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎన్నికయ్యారు.

# ప్రశ్నపత్రం ప్రెస్ నుంచే లీక్

## యుపిలో మరో ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు



**న్యూఢిల్లీ, జూన్ 24:** కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిరాశే మిగులుతోంది. వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు నీట్ యుజి 2024 ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లు లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తులో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయట పడ్డాయి. మొత్తం రెండు చోట్ల పేపర్ లీకైనట్లు విచారణలో తేలింది. ప్రయాగ్‌రాజ్‌లోని బిషప్ జాన్సన్ గర్ల్స్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష ప్రారంభానికి 4 గంటల ముందే ప్రశ్నపత్రం బయటికొచ్చినట్లు అధికారులు తేల్చారు. అర్పిత్ వినీత్, యశ్వంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసి కొందరు అభ్యర్థులకు చేరవేసినట్లు విచారణలో రుజువైంది.దీంతో అర్పిత్‌తోపాటు మరో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టిన అధికారులు విస్తుపోయే నిజాలను వెల్లడించారు.
ప్రశ్నపత్రం ప్రింటింగ్ కేంద్రంలోనే లీకేజీ జరిగినట్లు గుర్తించారు. దీనికి నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు రాజీవ్ నారాయణ్ మిశ్రా, సునీల్ రఘువంశీ, విశాల్ దుబే, సుభాష్ ప్రకాశ్‌లను కారకులుగా తేల్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీలదూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాని నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్ లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు.
ఆర్‌వో, ఏఆర్‌వో ప్రశ్నాపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. క్వశ్చన్ పేపర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి పేపర్‌ను చించేసినట్లు నటించి అధికారుల కళ్లుగప్పి రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. ఈ లోగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బీహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు అభ్యర్థులను గుర్తించి వారి ఉద్యోగ హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలుచేశారు. ఫిబ్రవరి 8న ఓ హోటల్‌కు వారిని పిలిపించి కొంత సమయం తరువాత కీ తయారుచేయించాడు. కీ ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరినీ హోటల్‌లో ఉండమన్నాడు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు. రాజీవ్ నారాయణ్ మిశ్రా.. ప్రశ్నపత్రం ఫొటోలను రవి అత్రి మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశాడు. అతడు మరికొందరికి పంపడంతో సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశామని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని యుపి పోలీసులు తెలిపారు.
యుపి పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నప త్రాన్ని కూడా రాజవ్ నారాయణ్‌మిశ్రా, రవి అత్రిలే లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీ క్షకు 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 60 వేల యుపి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం 47లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్లు రుజువు కావడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా చదివిన విద్యార్థుల భవితవ్యం ఆగమ్యగోచరంగా మారింది.

## కేరళ పేరును మార్చేందుకు అసెంబ్లీ తీర్మానం



**తిరువనంతపురం, జూన్ 24:** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీలో సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇకపై కేరళను కేరళంగా మార్చాలని ఏడాదికాలంగా కేరళ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వల్ప దిద్దుబాట్లతో కేరళ అసెంబ్లీ మళ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు చేసిన తీర్మానాన్ని కేంద్రం వెనక్కి తిప్పి పంపించింది. కొన్ని సవరణలు తప్పులు ఉన్నాయంటూ కేంద్రం కేరళకు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని 3వఅధికరణం ప్రకారం కేరళ పేరును అధికారికంగా కేరళంగా మార్చాలని, రాజ్యాంగంలోని మొదటి అధికరణలో చేర్చాలని కోరుతూ తీర్మానం సభలో చదివారు. ఐయుఎంఎల్ ఎమ్మెల్యే ఎన్ షంశుద్దీన్ మాట్లాడుతూ మరింత స్పష్టత ఇచ్చేందుకు కేరళంలోని పదాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అయితే సభ ఆయన ప్రతిపాదనలను తిరస్కరించింది. తొలుత గత ఏడాది ఆగస్టులో ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తప్పులు లోపాలను చూపిస్తూ సరిచేసి మళ్లీ పంపించాలని తిప్పి పంపించింది. తాజాగా మళ్లీ సవరణలుచేసిన కేరళ ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. మళయాళంలో కేరళ పదాన్ని కేరళం అని పిలుస్తారని అందువల్లనే కేరళ సామాజిక స్వభావాలకు అనుగుణంగా కేరళం అని మార్చాలని ప్రతిపాదించినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు.

# పామిడి పెన్నానది పరీవాహక ప్రాంతంలో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- పెన్నానది పరివాహక ప్రాంతంలో ట్రిప్పర్ల జాతర
- అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయటంలో అధికారయంత్రాంగం విఫలం



.పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుక తవ్వకాలతో గుంతలమయమైన దృశ్యం.

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి** పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా యథేశ్చగా కొనసాగుతోంది. ఫలితంగా పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రిప్పర్లతో జాతరను తలపిస్తోందన్నది పలువురి వాధన. ఇసుక అక్రమరవాణాపై ప్రభుత్వం పటిష్టమైన విధానాన్ని అమలు చేయకపోవటం కారణంగా మామూళ్ళ మత్తులో తూలుతున్న సంబందిత అధికారుల అండదండలతో అక్రమ ఇసుకాసురులు ట్రాక్టర్లతో యథేశ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన పామిడి పెన్నాపరివాహక ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న ఇసుకాసురులు పదులసంఖ్య ట్రాక్టర్లతో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బందికి నెలవారిగా మామూళ్ళను ముట్టజెప్పి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను యథేశ్చగా కొన సాగించిన ఇసుకాసురులు ప్రస్తుత నేపద్యంలో ఏకంగా ట్రిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రకృతి ప్రసాదించిన ఇసుక కనుమరుగైతే భూగర్భజలాలు అడుగంటిపోయి రాబోవు కాలంలో త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి చుక్కనీటి కోసం అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు నెలకొనడం ఖాయమని ప్రజలు భ యాం దో ళన చెం దు తున్నా రు. పెన్నా నది పరి వాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇసుక కోసం పెన్నానదిలోనికి ప్రవేశం లేదని గతంలో ప్రకటించిన అధికారులు పర్యవేక్షణను మరిచారాన్నది జగమెరిగిన సత్యం. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రికి రాత్రి ట్రాక్టర్లతో భారీగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా నియత్రించాల్సిన అధికార యంత్రాంగం మీనవేశాలను లెక్కిస్తుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నెలకొనకుండా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు.

పామిడి పెద్దవడుగూరు పోలీసుల దాడులు.. 16 ట్రిప్పర్ల స్వాదీన పామిడి పెన్నానది పరివాహక ప్రాంతం నుండి గత వారం రోజులుగా రోజుకు వంద ట్రిప్పర్ల ఇసుకను యథేశ ్చగా కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నారని ఇసుక అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక ప్రజలు వత్తిడి తీసుకురావటంతో పామిడి పెద్దవడుగూరు పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి ఇసుకను తరలిస్తున్న 16 ట్రిప్పర్లను స్వాదీనం చేసుకుని 9 ట్రిప్పర్లను పామిడి, 7 ట్రిప్పర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించిన తెలంగాణ మంత్రులు భట్టి, జూపల్లి



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్24,ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు తెలంగాణా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు,మరియు మంత్రి జూపల్లి కృష్ణరావు శాసన సభ్యులు వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, మేఘా రెడ్డి, కసి రెడ్డి నారాయణ రెడ్డిలు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఈఓ డి.పెద్దిరాజు,ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.అనంతరం విలేఖర్లతో ఉపముఖ్యమంత్రి మాట్లడుతూ రెండు తెలుగు రా ష్ట్రల ప్రజలు సుఖశాంతులుతో ఉండాలని సమృద్ధిగా పాడిపంటలు పండాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు.తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యాక్యనించారు.ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విధ్యూత్ ఉత్పత్తి ్తకి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు.నాటి కాంగ్రేస్ పెద్దల ముందుచూపుతో నిరి ్మంచిన బహుళార్థక సాదక ప్రాజెక్టుతో మన జీవీతాల్లో వెలుగులు నిండాయన్నారు.శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యదిక స్థాయిలో విధ్యూత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటునా ్నమన్నారు.తెలంగాణా రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని పేర్కొన్నారు.తెలుగు రా ష్ట్రల అబివృద్ధికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలకు పూర్తి భరోసాను ఇచ్చే దిశలో రాష్ట్ర ప్రభుత్వం

## - సమాచార శాఖ మంత్రి కొలను పార్థసారధి

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షను పెంపు ద్వారా ప్రభుత్వంపై రూ.810కోట్లు భారం

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులకు అనుగుణంగా అడుగులు ముందుకు వేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుంటుందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలసు పార్ధసారధి స్పష్టం చేసారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పేరుతో భయంకరమైన చట్టాన్ని తీసుకునివచ్చిందన్నారు.ఈ యాక్ట్ పేరు చెబితే భూయాజమానులు తమపై పిడుగుపాటు పడ్డట్లు ఫీలయ్యారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి తీవ్ర వైరుద్యాలున్నట్లు తెలిపారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మంత్రివర్గం సమావేశంలో వివరించారు.ల్యాండ్ టైటింగ్ యాక్టులను కేబినేట్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.జూలై1నుంచి నెలకు



రూ.4వేలుకు పెన్షన్‌ను పెంచి ఇవ్వడం వలన ఏడాదికి రూ.33,709కోట్లు ఇస్తామన్నారు.నెలకు 810కోట్లు భారాన్ని ప్రభుత్వ భరి స్తోందన్నారు. పెన్షన్లను గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు అందజేస్తుందన్నారు.జూలై1న బకాయిలతో కలిపి పెన్షన్ దారులకు రూ.7వేలు ఇస్తామన్నారు.ఆగస్టు నుంచి రూ.4వేల పెన్షన్ అందుతుందన్నారు.అన్న క్యాంటీన్‌లను గత ప్రభుత్వ 203ని మూసి వేసిందని, వీటి ద్వారా రూ.5కే పౌష్టికాహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు.దమ్మాలపాటి శ్రీనివాస్‌ను హైకోర్టులో అడ్వొకేట్ జనరల్‌గా తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందన్నారు. ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఏ పథకాలను అయితే అమలు చేస్తామన్నారు.ప్రజల ప్రతి సమస్యపై నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. వెంటనే వాటిని పరిష్క రిస్తామని స్పష్టం చేసారు.

గత ప్రభుత్వం సంక్షేమం ముసుగులో ప్రజలను మోసగించిం దన్నారు.అన్ని వర్గాలను తెలివిగా పక్కదోవ పట్టించాలని సూచించారన్నారు. మద్యం విషయంలో పలు దుర్మార్గాలకు గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృ త్వంలో ప్రజా ప్రభుత్వం మంచి అభివృద్దిని సాధిస్తోందన్నారు.

# సింగరేణి ఉత్తర తెలంగాణ గుండెకాయ

బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలి.. లేదంటే ఉద్యమిస్తాం

వైఖరి మార్చుకునేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒప్పించాలి

టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయిన సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సోమవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో టీజేఎస్ నేతలు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, బైరి రమేశ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల మాఫియాను నియంత్రించడానికి 1973లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటు చట్టం ద్వారా జాతీయం చేశారన్నారు. సింగరేణి గనులతో వేలాది మంది జీవితాలు బాగుపడ్డాయనీ, కోల్‌బెల్ట్ ఏరియాలో వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. సింగరేణి బొగ్గు గనుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని ఆర్జించడమే కాకుండా రూ.7000 కోట్లను సెస్సులు, రాయితీల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నదని చెప్పారు. సింగరేణి చరిత్రను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ప్రతి పాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల తవ్వకాన్ని సింగరేణి సంస్థ సమర్థవంతంగా నిర్వహిస్తోందనీ, అందువల్ల ఆ సంస్థనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. గనుల్ని కచ్చితంగా సుప్రీం కోర్టు చెప్పలేదనీ, సింగరేణిని ఈ చట్టం నుంచి మినహాయించాలని సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేస్తే తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ బిడ్డ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను విరమించుకునేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సింగరేణి పరిరక్షణ కోసం ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# జులై14న దుర్గమ్మకు బోనాలు

## - ఇఒను కలిసిన మహంకాళి బోనాల ఉత్సవాల దేవాలయాల కమిటీ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాత'వార్త' :** జూలై 14న అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ను సమర్పిస్తామని శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య, కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావును వారు కలిసి ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కోరారు. జూలై 14 ఆదివారం ఉదయం బ్రాహ్మణవీధిలో 1000 మందిపైగా బృందంతో అత్యంత వైభవంగా, కన్నులపండువగా బోనాల జాతర ఊరేగింపుగా శ్రీ కనకదుర్గమ్మవారి దేవస్థానం చేరుకుంటామని అక్కడ దుర్గమ్మకు సామూహిక బోనాలు సమర్పిస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆనవాయితీగా తాము ఈబోనాలను అందిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు పడి పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లాలనే ఆకాంక్షతో దుర్గమ్మ పట్టువస్త్రాలు బోనాలు సమర్పిస్తున్నామన్నారు.



హరిజవహర్‌లాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



ఎలక్షన్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా కు దుర్గమ్మజ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ముఖేష్‌కుమార్ మీనా దంపతులు, రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి ఎం హరి జవహర్‌లాల్ లు దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి రాగావారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా సోమవారం శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద సుందరాకాండ పారాయణ వైభవంగా జరిగింది. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ఎం సులోచన నేతృత్వంలో భజన బృందాలు శ్రావ్యయుక్తంగా ముక్తకంఠంతో శ్రావ్యంగా సుందరాకాండ పారాయన చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉచితవిద్యుత్ పథకాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు : మంత్రి గొట్టిపాటి



విద్యుత్ సరఫరా తీరుపై సమీక్షిస్తున్న విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, జూన్ 24, ప్రభాతవార్త :** వ్యవసాయానికి ఇస్తున్న 9గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని మెరుగుపరచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శనివారం పదవీబాద్యతలు తీసుకున్న ఆయన సోమవారం ఉదయం సచివాలయంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పై ఉన్నతస్థాయిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఇస్తున్న 9గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరుకాలం కష్టించి పండించిన పంటలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాద్యత అందరిపై ఉందన్న ఆయన వ్యవసాయవిద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తితే వెంటనే పరష్కరించాలని ఆదేశించారు. రైతులకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తే వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గృహాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. లోవోల్టేజి సమస్యను పరిష్కరించటంతోపాటు, దెబ్బతిన్న విద్యుత్ స్తంబాలను తక్షణమే మార్చాలని, విద్యుత్ తీగలు కిందకు వేలాడకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆదేశించారు. వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు లైన్‌మెన్ నుండి చైర్మన్ వరకు అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. చాలా వరకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని కొన్ని చోట్ల విద్యుత్ లైన్‌ల నిర్మాణం ఇబ్బందికరంగా మారటంతో అటువంటి గ్రామాలకు సోలార్ ప్యానల్ ్స ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తుఫాన్‌ల వల్ల ఇబ్బంది కలుగకుండా విశాఖపట్నంలో భూగర్భ కేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాల గురించి మంత్రికి వివరించారు. ఈకార్యక్రమంలో జెన్‌కో యండి. కెవిఎన్.చక్రధరబాబు, ఏపిఈపిడిసిఎల్ సియండి ఐ.పృధ్వీ, సంతోషరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా 11 డయేరియా కేసులు

చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో కొనసాగుతున్న వైద్యశిబిరాలు



ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న జిల్లా వైద్యాదికారిణి డాక్టర్ సుహాసిని

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నీటి కాలుష్యం, పారిశుద్ధ్య నిర్వహణ లోపాలతో విస్తరించిన డయేరియా కేసులు ప్రభుత్వా సుపత్రికి చేరుతూనే ఉన్నాయి. సోమవారం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగా 11 మంది డయేరియా లక్షణాలతో చేరారని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని తెలిపారు. తాను జగ్గయ్యపేటలోనే ఉండి ఎప్పటికప్పుడు బాధితుల చికిత్స, కేసుల నమోదు అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేట గ్రామాల్లో వైద్యశిబిరాలను కొనసాగిస్తున్నామని, పరిస్థితి అదుపులో ఉందని ఆమె స్పష్టంచేశారు. ఇప్పటికే జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిలో 18 మందికి స్వస్థత చేకూరిందని, వారిని సోమవారం డిశ్చార్జి చేశామని వివరించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ డయేరియా నివారణ చర్యలు చేపట్టామన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ బిసికె నాయక్, డిసిఎంఓ డాక్టర్ నవీన్, ఏపి డిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, డాక్టర్ బాలాజీ, డాక్టర్ వాసంతి, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ హరీష్, ఆర్ఆర్‌టి బృందం, జిల్లా ఎపిడిమిక్ విభాగ సిబ్బంది ప్రత్యేక విధుల్లో ఉన్నారని తెలిపారు. డయేరియాతో పలు గ్రామా ల ప్రజలు వాంతులు, విరోచ నాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండగా సోమవారం సిపిఎం, సిపిఐ నాయకులు బాధితులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. షేర్ మహ్మద్ పేట గ్రామంలోని మండలపరిషత్ పాఠశాలను, గ్రామ వీధుల్లోని డ్రైనేజీ, మంచినీటి సరఫరాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది. అలాగే జిల్లా సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్ డయేరియా బాధితులను పరామర్శించారు. డయేరియా మృతుల కుటుం బాలకు రూ.10 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం అందించాలన్నారు.



# సెయింట్ మాథ్యూస్ ఓల్డ్ స్టూడెంట్స్ అధ్యక్షునిగా జగదీష్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త** ఎన్ సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లూరి వెంకట జగదీశ్ ఎన్నికయ్యారు. విజయవాడలో సోమవారం పాఠశాల ప్రాంగణంలో అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కురేటి జయనారాయణ, జూనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా అర్జా జైదీప్, సెక్రటరీగా గుర్జిత్ సింగ్ సహాని, సీనియర్ సెక్రటరీగా ఏషా, జూనియర్ సెక్రటరీగా సుహృత్ దుర్భ, కోశాధికారిగా కోవతా వెంటక సుబ్బారావు ఎన్నికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ రాయప్పరెడ్డి కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు, ఈ నూతన కార్యవర్గం 2027 సంవత్సరం మార్చి 31వ వరకూ అమల్లో ఉంటుంది. సభ్యుల నమోదు కార్యక్రమాన్ని 31 మార్చి 2025 వరకూ నిర్వహించనున్నారు. దేశ విదేశాలోల్లోని ఓల్డ్ స్టూడెంట్స్‌ను సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించారు. కాగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో పూర్వపు విద్యార్థులతో స్పోర్ట్స్, కల్చరల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన బదలీ

## పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఇవి నరసింహారెడ్డి నియామకం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారుల బదలీలు జరిగాయి. భారీగా జరిగిన బద లీల్లో పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేనను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేశారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్ బాధ్యతలతో పాటు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న మల్లయ్య భట్టును తన పేరెంట్ శాఖ అయిన బీసీ సంక్షేమ శాఖకు బదలీ చేశారు. పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీపై వచ్చిన ఈవీ నరసింహారెడ్డి ఒకప్పుడు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 1989లో జడ్పీహెచ్ఎస్ మునిగడప, జగదేవ్‌పూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం 1997లో గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన 2017లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా ఉన్న ఆయనను పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు.

# టూరిజం శాఖ భూములను రియల్‌ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలి

## సిఎం రేవంత్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ లేఖ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టూరిజం శాఖకి చెందిన భూములను రియల్ ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత అనేకసంవత్సరాల క్రితం హైదరాబాద్ పట్టణంలోని బాబుఘాట్, లంగార్ హౌజ్ వద్ద ఉన్న సర్వే నంబర్ 5/2, 15/2, 13/2లో గల ఒక ఎకరం 8 గుంటల భూమిని టూరిజం అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం టూరిజం శాఖకు కేటాయించారని చాడ తన లేఖలో గుర్తు చేశారు. ఆ భూమిని దేవుని గుడి పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని.. అట్టి వారిపై టూరిజం అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొ న్నారు.

25-6P7exHMNWJQE.qxd:25-6P7exHMNWJQE.qxd 01/01/01 7:10 AM Page 1





మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

# మార్కెట్ కమిటీల పదవులు ప్రకటించలేదు

## పుకార్లు నమ్మకండి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలోని నాలుగు మార్కెట్ కమిటీలకు సంబంధించి పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్‌లను, డైరెక్టర్లను అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నట్లు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు తెలిపారు.

ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించి నామినేటెడ్ పోస్టుల గురించి ప్రతిపాదించిన పేర్లను అందించారు. అనంతరం బండారు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలుపుకుపోయి నామినేటెడ్ పోస్టుల గురించి చర్చించాలన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తన అనుచర వర్గానికే నామినేటెడ్ పోస్టులను కట్టబెడుతున్నారని, అందుకే మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

ఆయన వెంట టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కప్పర భానుప్రకాష్‌రావు, బయ్యారం మల్లారెడ్డి, కొమ్ము విజయ్, వెంకట్రాంరెడ్డి, రాచకొండ ప్రశాంత్, శ్రీనివాస్‌గుప్త, వడ్లకొండ రవీందర్‌గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అన్యాయమెక్కడ జరిగితే అక్కడ నేనుంటా

## మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో చెంచుల గూడెం రేపు వెళ్ళుతున్నా అక్కడ చెంచులకు జరిగిన అన్యాయం పై వాస్తవాలు తెలుసుకుంటా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనుంటా అని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నా రు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ త్వరలో దేశవ్యాప్తంగా తిరుగుతా తెలంగాణ,ఆంధ్రాలో ముందుగాల పర్యటిస్తా రాహుల్‌గాంధీ భారత్‌జోడో భారత్‌న్యాయ్‌యాత్రసందేశాన్ని అందరికిచేరవేస్తా అని హనుమంతరావు తెలిపారు. కొద్దితేడాతోనే ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రాలేకపోయిందని అయినా బడుగుబలహీన వర్గాల కోసం రాహుల్‌గాంధీ ఆలోచన విధానం మరింతపెదను పెడుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే కులగణ మొదటచేపట్టేవారని ఇప్పటికైనా కులగణ చేపట్టాలని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో నిలదీయాలని నేను ఆయనకు లేఖరాస్తున్నానని హనుమంతరావు తెలిపారు. రాహుల్‌గాంధీ తప్పకుండా కులగణ బిల్లుకోసం పోరాడుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగాలంటే అది కేవలం రాహుల్ గాంధీతోనే సాధ్యమని ఆయన అన్నారు.

# ఘాన్సీమియాగూడలో చిరుత?

## హైనాగా కొందరి అనుమానం

## ఆందోళనలో గ్రామస్తులు

**హైదరాబాద్ (శంషాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివరులోని శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సీమియా గూడలో సంచరి స్తున్న వింత జంతువు చిరుతపులి అని గ్రామస్తులు అనుమానిసస్తుండగా అయినా అధి చిరుతపులి కాదు హైనా అని అటవీశాఖ అధికారులు పేర్కొం టున్నారు. ఆదివారం ఘాన్సీమియా గూడలో గ్రామ శివారులోని ఓ లేగ దూడపై, మరో కుక్కపై వింత జంతువు దాడిచేసి హతమార్చింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఇది చిరుత పులి అని పేర్కొంటూ అటవీ శాఖ అదికారులకు ఫిర్యాదు చేశారు. లేగదూడ కుక్కపిల్ల మరణించిన పరిసర ప్రాంతాలను సిసి కెమెరాలు పరిశీలించగా అక్కడికి వచ్చిన జంతువు అసంపూర్తిగా కనిసిస్తున్నది. జంతువు రూపం పూర్తిగా కనిపించకపోవడంతో అది చిరుతపులా? లేక హైనా నా అని అయోమయానికి గురవుతున్నారు. ఇటీవల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చిరుత పులి సంచరించడంతో ఐదు రోజులపాటు వల పన్నీ అటవీశాఖ అధికారులు దానిని బంధించారు. కాగా ఆ సమ యంలో చిరుత పులితో పాటు మరో రెండు కూనలు కూడ ఉన్నట్లు ప్రచారం జరిగింది.



పులి ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

అటవీ శాఖ అధికారులు మాత్రం ఆ సమయంలో చిరుత పులిని మాత్రమే బంధిం చారు. అప్పట్లో తప్పిం చున్న చిరుత కూనలు అటవీ ప్రాంతంలో సంచ రిస్తూ ఘాన్సీమియా గూడ గ్రామానికి చేరుకున్నాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇది హైనా అయి ఉండవచ్చునని వారు అనుమానిస్తున్నారు.

# సైదాబాద్‌లో గాల్లోకి పోలీసు కాల్పులు

**హైదరాబాద్ (సైదాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** పాత నేరస్తుడైన చైన్ స్నాచర్ తిరుగుతున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడకు వెళ్లి నేరస్తుడిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టివేసి పారిపోవడానికి ప్రయత్నిం చాడు. దీంతో పారిపోతున్న నేరస్తుడిని పట్టుకోవడానికి పోలీసులు వెంటపడ్డారు. ఈ క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఆదివారంరాత్రి 11 గంటల ప్రాంతంలో శంకేశ్వర్ బజార్‌లో పాత చైన్ స్నాచర్ అమీర్ అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్నాడన్న సమాచారం సైదాబాద్ పోలీసులకు అందింది. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లు వెంటనే అక్కడకు చేరుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న అమీర్‌ను గుర్తించి తనిఖీ చేయడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టి వేసి అక్కడ నుంచి పరుగెత్తాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే హెచ్చరికగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. కాగా సంఘటన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం.

# రైతుల రుణమాఫీ ఇష్టపడని కెసిఆర్, కెటిఆర్

## సన్న,చిన్నకారు రైతులకు రైతుబంధు ఇవ్వని గత పాలకులు
## ధరణి పోర్టల్‌తో లక్షల మందిని రోడ్డున పడేసిన కెటిఆర్
## జగదీశ్‌రెడ్డి వందల ఎకరాలు కబ్జా చేశాడు
## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం కెసిఆర్, కెటిఆర్‌లకు ఇష్టం లేనట్లు ఉంది మంచి విషయాన్ని కూడా జీర్ణించుకోలేక పోతున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేటిఆర్ ఒక కోతల మాస్టర్ కోతిలాగ మాట్లాడుతుండు అని ఎద్దేవాచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫి చేసిండు అని ఆయన అన్నారు. ఇది నిజానికి చారిత్రాత్మక నిర్ణయం అధికారం కోల్పోయినా కెటిఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మీ నిర్వాకం వల్ల 18లక్షల ఎకరాల భూమిని పార్ట్ బిలో పెట్టింద్రు అనిఆయన గుర్తుచేశారు. కెటిఆర్ మంత్రిగా ధరణిపోర్టల్ రూపొందించి ఆయన చేసిన నిర్వాకం వల్లే లక్షల కుటుంబాలు బజారులో పడ్డాయని అన్నారు. కెసిఆర్ నిమజమై సన్నాచిన్నకారురైతులకు రైతుబంధు ఇవ్వలేదు ఆ నిర్వాకానికి కెటిఆర్ కూడా బాధ్యుడే అని ఆయన ఆపాదించారు. రైతుభరోసా లబ్ది కలిగించేందుకు వాస్తవాలనుతెలుసుకోవడానికి కమిటీ వేస్తే కెసిఆర్ కెటిఆర్‌లకు ఏం ఇబ్బంది అని ఆయన ప్రశ్నించారు. వేల కోట్ల ప్రజాసొమ్మును దుర్వినియోగం చేసింద్రు అని ఆయన ఆరోపించారు. నల్లగొండ మాజీమంత్రిజగదీష్ రెడ్డి ధరణిలో పెట్టి నల్లగొండ జిల్లాలో వందల ఎకరాలను కబ్జాపెట్టిండు త్వరలో జగదీష్ రెడ్డి బండాం బయటపెడుతాం అనిఆయన హెచ్చరించారు. ధరణిలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తాం అని ఆయన తెలిపారు.

# విద్యార్థులు బిజెపిని బొందపెట్టుడు ఖాయం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి అక్రమాలను సహించని నిరుద్యోగులు బిఆర్‌ఎస్‌ను మొన్నటి ఎన్నికల్లో బొందపెట్టారని ఇక నీట్ అక్రమాలకు విద్యార్థుల సమాధానం చెప్పడమే కాదు బిజెపిని దేశంలో బొంద పెడుతారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత అన్నారు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సోమవారం ఇందిరాభవన్‌లో మొగిలి సునీతరావు అధ్యక్షత జరిగింది. నీట్ పరీక్ష అక్రమాలను అరికట్టడానికి ఈ నెల 27న ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడిలో తెలంగాణ మహిళలు పోరాటం చేసి విద్యార్థులకు న్యాయం చేస్తారని ఆమె తెలిపారు.

**బిజెపి కార్యాలయం ముట్టడికి ప్రయత్నం.. తీవ్రఉద్రికత్త**

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలను నిలదీసి విద్యార్థులకు న్యాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నాయక త్వంలో కొంగునడుము చుట్టుకొని బిజెపి కార్యాయలం ముట్ట డికి మధ్యాహ్నం బయలు దేరారు. అంతకు ముందు ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది.

33 జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, సెక్రటరీరలు, మండల, బ్లాక్ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున ఇందిరా భవన్ నుంచి బిజెపి ఆఫీసుకు బయలుదేరారు. పోలీసులు పెద్ద ఎత్తున ఇందిరాభవన్ వద్దకుచేరుకొని మహిళా కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రికత్తత నెలకొంది.

# నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సురభిద్వివేది

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నీట్ పరీక్షను రద్దుచేసి ఎన్‌టిఏను రద్దుచేసి మళ్ళీ ఏదైనా ప్రఖ్యాత యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అఖిల భారత యూత్ కాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ సురభి ద్వివేది డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ నీట్ మెడకల్ విద్యను అభ్యసించాలనుకొనే విద్యార్థులకు అతి ముఖ్యమైన ప్రవేశ పరీక్ష ఆ పేపర్ లీకేజి అయినట్లు తెలిసి కూడా ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం బాధకరం అని ఆమె అన్నారు. విద్యార్థులు తమకు న్యాయం చేయాలని నేడు నిరసనచేస్తుంటే పోలీసులు లాఠీలు ప్రయోగించి వారిని అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని చదువుకోలేదు అందుకే విద్య ప్రాధాన్యత విద్యార్థుల ఆవేదన పట్టించుకోవడం లేదని సురభిద్వివేది ఆరోపించారు.

చలో ఢిల్లీతో దేశంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను దేశరాజధానికి తరలించి నీట్ అక్రమాలపై నిగ్గుతేల్చడానికి పోరాటం చేస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడించి నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరాటం చేశారు.తెలంగాణ నుంచి భారీగా ఢిల్లీకి తరలిపోతున్నామని ఆయన తెలిపారు.

విద్యార్థులను అనేక ఇబ్బందులు పెడుతూ విద్యావ్యవస్థను నాశనం చేసిన బిజెపిని గద్దెదించాలని 24లక్షల మంది విద్యార్థులు తిరుగబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మతాలను రెచ్చగొట్టిఅధికారంలోకి వచ్చిన బిజెపి అన్ని వ్యవస్థలను దెబ్బతీస్తూ కార్పొరేటు శక్తులకు ధనవంతులకు అన్ని అవకాశాల వచ్చేలా కుట్రలు చేస్తున్నదని శివసేనా రెడ్డి ఆరోపించారు.

# సరకుల వ్యాపారం పేరిట రూ.4.09 కోట్ల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల వ్యాపారం నిర్వహిస్తున్న తమ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వచ్చేలా చూస్తామని పలువురిని నమ్మించి నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు మోసం చేసిన ఓ కేడీని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత సోమవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన సింధూజతో పాటు మరికొందరిని కర్నాటకలోని ఉడిపి ప్రాంతానికి చెందిన మడివాల రాజేష్ అనే వ్యక్తి నిత్యావసర సరుకుల వ్యాపారంలో వున్న తమ కంపెనీలు దీక్షా ట్రేడర్స్, ప్రహనేషా ట్రేడర్స్‌లో పెట్టుబడులు పెట్టాలని నమ్మించాడు. తమ కంపెనీలు మంచి లాభాలు గడిస్తున్నాయని, అతి తక్కువ వ్యవధిలోనే 50 శాతం లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించాడు. ఈ లాభాలను ఐదు నెలల వ్యవధిలో 20 విడత లుగా ఇస్తామని నమ్మించాడు. కాగా ఇతని మాటలను నమ్మిన సింధూజ సహా ఇతరులు నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలను గత ఏడాది డిసెంబర్ నెల నుం చి ఈ ఏడాది ఏప్రిల్ వరకు పలు దఫాలుగా పెట్టుబడులుగా పెట్టారు. అయితే దీని తరువాత రాజేష్ పత్తా లేకుండా పోయాడు. దీంతో బాధితులు ఏప్రిల్ నెల ఒకటవ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సిసిఎస్ వైట్ కాలర్ ఎసిపి కిరణ్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం సదరు నేరగాడు రాజేష్‌ను ఆదివారం నాడు హైదరాబాద్‌లోని హబ్సిగూడలో అరెస్టు చేసింది. నిందితుడిపై తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇతగాడు బాధితుల డబ్బులను ఏం చేశాడనే కోణంలో విచారిస్తున్నారు.



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

# ఈశ్వరమ్మ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నాగం కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలానికి చెందిన చెంచుమహిళ ఈశ్వరమ్మను చిత్రహింసలుపెట్టి అత్యాచారం, హత్యాయత్నం చేసిన నిందితుల కేసును పాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని ,భవిష్యత్‌లో ఆదివాసీ, దళితులు, మహిళలపై దాడులు జరగకుండా చూడాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమ వారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి కుటుంబసభ్యులతో మాట్లాడారు. నిందితులు వారి భూమి కాజేడానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు తెలిసిందని నిందితులు ఆక్రమించిన చెంచుల భూములతో పాటు నిందితుల భూములు స్వాధీనం చేసుకుని బాధిత కుటుంబానికి ఇవ్వాలని చెన్నయ్య డిమాండ్ చేశారు.

# రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ టిజిపిఎస్సీ ముట్టడి

## రాజారాంయాదవ్, ఎల్చాల దత్తాత్రేయను అరెస్టు చేసిన ఒయు పోలీసులు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హామి ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఓ.యూ నిరుద్యోగ సమాఖ్య ఆధ్వర్యంలో ఓ.యూ విద్యార్థి నాయకులు, సంఘాల ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఓ.యూ నుంచి ర్యాలీగా వెళుతుండగా వారిని ఓ.యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజారాంయాదవ్, ఓ.యూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లకోసమే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం రేవంత్ ఇచ్చిన హామి ఏమైందని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేసే కార్యక్రమంలో బిజీగా ఉన్న రేవంత్ నిరుద్యోగులను పట్టించుకోవడంలేని పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీ, గ్రూప్..2, డీఎల్ ఉద్యోగాల భర్తీ ఏమైందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి రాజు, విద్యార్థి జేఏసీ నాయకులు మన అశోక్ యాదవ్, లింగం, శాలివాహన, జక్కుల మధుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు ఇచ్చిన 11 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలి

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని భట్టి విక్రమార్కకు ప్రతిపక్షహోదా కూడా లేకుండా కుట్ర చేసిందని ఇప్పుడు కాంగ్రెస్‌లో ఆపార్టీ ఎమ్మెల్యేలు చేరడాన్ని తప్పుపట్టడం ఏంటని తెలంగాణ ప్రభుత్వసలహాదారు మహ్మద్‌షబ్బీర్ అని ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ శాసనమండలిలో కూడా నా ప్రతిపక్షహోదాను తగ్గించారని గతంను గుర్తుచేసుకున్నారు. మాపార్టీ ఎంఎల్ ఏలను ఎమ్మెల్సీలను చేర్చుకొని ఇప్పుడు అనర్హత వేటు గురించి మాట్లాడుతున్నారని షబ్బీర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాల్లో డిపా జిట్లు కోల్పోయిందని బిఆర్‌ఎస్ ఖతమైందని కోకాపేటలో ఆ పార్టీకి ఇచ్చిని 11 ఎకరాల భూమిని వెనక్కితీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ భూమిని వెనక్కితీసుకొని జర్నలిస్టులకు పంపిణీ చేయాలని లేదా ఆ భూమిని వేలంపాటలో విక్రయించి రుణమాఫి చేయాలని ఆయన సూచించారు. బిఆర్‌ఎస్‌కు ఇప్పుడు ఉన్న ఆఫీసు ఎక్కువ కాంగ్రెస్‌పార్టీకి ఇప్పటికి ఆఫీసులేదని ఆయన అన్నారు. తెలంగాణని అంగరి బజారులో అమ్మకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పెట్టారని షబ్బీర్ దుయ్యబట్టారు.

# మల్లన్న ఆలయంలో ఉద్యోగుల ఘర్షణ

## ఇఒ ఎదుటే కొట్టుకున్న వైనం

## మెమో జారీ చేసిన ఇఒ

**కొమురవెల్లి, జూన్ 24, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న అలయం వివాదాలకు నిలయంగా మారింది. భక్తుల సౌకర్యాలు కల్పించడంలో అలయ అధికారులు, సిబ్బంది విలఫమవుతున్నారు. అక్రమార్జననే లక్ష్యంగా కొంత మంది అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారన్న అరోపణలు సైతం ఘాటుగానే వినిపిస్తున్నాయి. తాజాగా ద్వితీయ శ్రేణి ఉద్యోగులు సకాలంలో హాజరు కాకపోవడం నెలలో పది. పదిహేను రోజులకు మించి హాజరు కావడం లేదని తెలుస్తుంది. ఈ విషయంలో ఇద్దరు ఉద్యోగుల మధ్య ఘర్షణ జరిగింది.ఇదంతా అలయ ఈవో ఎదుటే జరిగిన అయన ప్రేక్షక పాత్ర వహించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా అదివారం మల్లికార్జున స్వామి వారి అలయంలో పని చేస్తున్న అలయ ఉద్యోగి ఏఈ బ్రహ్మోండ్లపల్లి అ ంజన్నపై ఏఈవో గంగ శ్రీనివాస్ ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్ దాడి చేశారు. అని అంజయ్య అన్నారు. తెలిపిన వివరాల ప్రకారం మల్లన్న అలయంలో ఏఈవోగా పని చేస్తున్న తనను ఏఓ గంగ శ్రీనివాస్, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌లు కలిసి కొట్టారను. అలయ అధికారి అలూరి బాలాజీ శర్మ ముందే నాపై దాడి చేశారన్నారు.30 యేండ్లుగా దేవాదాయశాఖలో పని చేస్తున్నానన్నారు. తనపై ఇప్పటి వరకు ఎలాంటి అరోపణలు లేవన్నారు. ఇప్పుడు అలయంలో జరుగుతున్న విషయాలన్ని పత్రిక ప్రతినిధులకు నా ద్వారా తెలుస్తుందని అనుమానంతో నాపై దాడి చేశారన్నారు.ఇద్దరు వ్యక్తులు ఇదంతా అలయ అధికారి బాలాజీశర్మ ముందే అయన కార్యాలయంలో జరిగిన సంఘటన అని ఇదంతా జరుగుతున్నప్పటకీ కూడా చూస్తూ కూర్చున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అవేదన వక్తం చేశారు. అలయంలో పని చేస్తున్న తనకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని వాపో యారు. వారిపై చర్యలు తీసుకోవా లన్నారు.



మల్లన్న ఆలయం

**మెమో జారీ చేసిన అలయ ఇఒ**

ఏఈఓ గంగ శ్రీనివాస్, ఏఈ అంజయ్య, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌కు దుర్భాషలాడుతూ దాడి చేసుకున్న విషయంలో సంజాయిషీలు కోరుతూ మెమోలు జారీ చేశామని ఈవో బాలాజీ తెలిపారు.

# ఆదివాసీ మహిళ కుటుంబానికి ప్రభుత్వం అండ

## నిందితులపై కఠినచర్యలు తీసుకుంటాం..
## మంత్రి జూపల్లితో కలసి బాధిత మహిళను పరామర్శించిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ఆదివాసీ బాధిత మహిళను, ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందించి ఆదుకుం టుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి జూపల్లితో కలసి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఆదివాసీ బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను ఇరువురు మంత్రులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొల చింతలపల్లికి చెందిన చెంచు ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచార ఘటన అమాన వీయమని యావత్ సమాజం దీనిని ఖండించాలన్నారు. బాధితురాలిన పరామర్శించిన అనం తరం మంత్రి జూపల్లితో కలసి మీడియాతో మాట్లాడారు. ఘటన సమచారం తెలిసిన వెంటనే మంత్రిజూపల్లి కృష్ణారావు బాధితురాలిని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని మెరుగైన చికిత్సకోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్ళారని వివరించారు. ఎంత ఖర్చు అయినా సరే బాధితురాలు పూర్తిగా కోలుకునే వరకుఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీయం తెలిపారు.ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటు అంతవరకు చదివిస్తామన్నారు. సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్నిచర్యలు చేపడతామన్నారు. ఈ ఘటనలో సమీపబంధువులైన బావ, అక్కతో పాటు బయట ఒకరి ద్దరు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. నిందితులను ఇప్పటికే రిమాండ్‌కు తరలించారని, ఈ ఘటనలోపూర్తి సమాచారం సేకరించి బాధ్యు లైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశిం చినట్లు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో బాధితురాలితో పాటు ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్యులకు సూచించారు.

# ఎమ్మెల్యే నాగేందర్ అనర్హత వేటుపై ఉత్కంఠ

## 27న హైకోర్టులో విచారణ
## న్యాయం జరగకపోతే సుప్రీంకు..
## బిఆర్‌ఎస్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నఎమ్మెల్యేల అనర్హత విషయంలో బీఆర్‌ఎస్ సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ విషయంలో బీఆర్‌ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టిపెట్టి ఆయనను అనర్హుడుగా చేయడానికి న్యాయ పరంగా ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించడానికి ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలోచేరి మూడు నెలలు పూర్తికానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు గడప తొక్కేందుకు ఆ పార్టీ న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు సమా చారం. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవలసిన నిబంధన ఉంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో పేరా నంబర్ 30,33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఈ నెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ ఉంది. హైకోర్టు వెంటనే నింబంధనల ప్రకారం నిర్ణయం తీసకోనిపక్షంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఇప్పటికే బిఆర్‌ఎస్ న్యాయబృందం తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.




# టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## జింబాబ్వే 5 మ్యాచ్‌ల సిరీస్‌కై జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** జింబాబ్వే పర్యనకు టీమిండియా సిద్ధమవుతోంది. వచ్చే నెలలో 6న జరగనున్న ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ ఆడేందుకు 15 మందితో కూడిన భారత్ జట్టును సోమవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టుకు యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డికి తొలిసారి టీమిండియాలోకి తీసుకున్నారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్‌రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో మంచి ప్రదర్శన కనపరిచారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. నితీశ్‌రెడ్డి 303 పరుగులు, అభిషేక్ 484 పరుగులు, రియాన్ పరాగ్ 573 పరుగులు చేశారు. దీంతో వీరిని జింబాబ్వేతో ఆడే సిరీస్‌కు భారత్ జట్టులోకి తీసుకున్నారు. అలాగే రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. ఈ భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్‌రెడ్డ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అమ్మద్, ముఖేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. జింబాబ్వేతో తొలి టీ 20 జూలై 6న, రెండో మ్యాచ్ 7న, మూడో మ్యాచ్ 10న, నాలుగో మ్యాచ్ 13న, ఐదో మ్యాచ్ 14న హరారేలోని స్పోర్ట్స్ మైదానంలో జరగనున్నాయి. కాగా ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో టీమిండియా జట్టులోని సీనియర్లకు రెస్ట్ ఇవ్వనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు బిసిసిఐ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత వీరంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

# దక్షిణాఫ్రికా సెమీస్‌కు వరుణుడి హెల్ప్

## డక్‌వర్త్‌లో 3 వికెట్ల తేడాతో సఫారీల గెలుపు

## ఉత్కంఠ పోరులో ఓడిన వెస్టిండీస్






**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024లో భాగంగా 10వ సూపర్-8 మ్యాచ్‌లో వరుణుడు సహకరించడంతో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీంతో గ్రూప్ 2 నుండి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. వివైన్ రిచ్‌హర్డ్స్ స్టేడియంలో సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 136 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 ఓవర్లను కుదించారు. అనంతరం దక్షిణాఫ్రికా 17 ఓవర్లలో 124 పరుగులతో లక్ష్యాన్ని అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికా బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ 52 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించగా, కైల్ మేయర్స్ 35 పరుగులతో పర్వాలేదనిపించాడు. వీరిద్దరూ మినహా విండీస్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు. హోప్, రూథర్ ఫోర్డులు ఒక్క పరుగూ చేయలేకపోయారు అలాగే పూరన్ 1 పరుగు, రోవ్‌మన్ పావెల్ 1 పరుగు, రసెల్ 15 పరుగులు, అకీల్ హోసేన్ 6 పరుగులతోనే సరిపెట్టి ఘోరంగా విఫలమయ్యారు. అల్జరీ జోసఫ్ 11 పరుగులతో నాటౌట్‌గాను, మోటీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 10 పరుగులు ఎగ్రస్ట్రాల రూపంలో వచ్చాయి. తబ్రేజ్ షంషి తన స్పిన్ మాయాజాలాన్ని ప్రదర్శించి విండీస్‌ను దారుణంగా దెబ్బకొట్టాడు. షంషి 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. షంషికి జతగా సఫారీ బౌలర్లంతా రాణించారు. జన్సెన్, మార్క్రమ్, కేశవ్ మహారాజ్, రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఆటకు వరుణుడు రాకతో ఆటంకం ఏర్పడింది. అప్పటికే సఫారీల స్కోర్ 2 ఓవర్లలో 15/2 వద్ద ఉండగా, వర్షం మొదలైంది. దీంతో అక్కడే మ్యాచ్‌ను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలవాలంటే మరో 18 ఓవర్లలో 121 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ఈ దశలో దక్షిణాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 పరుగులకు కుదించారు. చివరలో జేన్‌సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. ఫలితంగా లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 124 పరుగులు చేసి గెలుపు సాధించింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 3 వికెట్లు, రస్సెల్, జోసెఫ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రమాదం లో ప్లేయర్‌కు తీవ్ర గాయాలు**

ఈ మ్యాచ్ జరుగుతున్న కీలక సమయంలో ఓ ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. మార్క్రమ్ బౌలింగ్ కైల్ మేయర్స్ కొట్టిన సిక్సర్‌ను క్యాచ్‌గా మలిచే క్రమంలో మార్కో జన్సెన్, రగిసో రబాడ తీవ్రంగా గాయపడ్డారు. బౌండరీ లైన్ వద్ద రబాడ, జన్సన్ ఒకరినొకరు దారుణంగా ఢీకొట్టుకున్నారు. ఈ ఘటనలో జన్సన్ తీవ్రంగా గాయపడగా, రబాడ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-3లో భారత్ ఆర్చర్ల పతకాల వేట కొనసాగుతోంది. ఆంటల్యలో జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో భారత్ ఆర్చర్లు భజన్ కౌర్-బొమ్మదేవర ధీరజ్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ రికర్వ్ ఈవెంట్‌లో 5-3తో మెక్సికన్ ఆర్చర్లు వలెన్సియా-గ్రాండెపై భజన్ కౌర్, ధీరజ్ ద్వయం విక్టరీ సాధించారు. అలాగే పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లోనూ 22 ఏండ్ల ధీరస్ 7-3తో ఇటీకి చెందిన నెస్పోలిపై గెలిచికాంస్యం సాధించాడు. ఈరికర్వ్ టోర్నీలోభారత్‌కుఇది నాలుగవ పతకం.




# వరల్డ్ టైటిల్ నెగ్గిన తొలి భారత్ అమ్మాయి

## తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ సరికొత్త చరిత్ర

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ఈవెంట్‌లో తెలంగా యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీలో సింగిల్స్ టైటిట్ నెగ్గిన తొలి భారతీయ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కింది. నైజీరియాలోని లాగోస్‌లో జరిగిన ఫైనల్స్‌లో శ్రీజ 4-1 (10-12, 11-9, 11-6, 11-8, 11-6)తో చైనా యువ సంచలనం డింగ్ యిజిపై నెగ్గి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మహిళల డబుల్స్‌లోనూ శ్రీజ-అర్చన ద్వయం 3-0తో భారత్‌కే చెందిన దియా-యశస్విని జంటపై గెలిచి విజేతగా నిలిచింది. ఇక పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోమానవ్ ఠక్కర్-హర్మీత్ దేశాయ్ ద్వయం 3-0 (11-8, 11-9, 11-8)తో నైజీరియాకు చెందిన ఒమొటయొ-సోలంకె జోడీపై గెలిచింది.

# అగ్రశ్రేణి జట్లకు అఫ్ఘాన్ షాక్

## 45 దేశాలపై జైత్రయాత్ర




**ఢిల్లీ:** ఒకప్పటి పసి కూన నేడు ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను ఒణికిస్తోంది. ఇప్పటి వరకూ 45 దేశాలపై విజయం సాధించి క్రికెట్ ప్రపంచంలో నబీ సరికొత్త చరిత్రను సృష్టించింది. గత ఏడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనే ఆఫ్ఘనిస్థాన్ సంచలన ప్రదర్శన చేసింది. బలమైన పాకిస్థాన్, శ్రీలంక జట్లను ఓడించి తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చాటుకుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు ఆతిధ్యం ఇస్తున్న టీ 20 ప్రపంచ కప్-2024లో రెండు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియాను మట్టి కరిపించింది. ఈ విజయంతో ఆ జట్టు వెటరన్ ఆల్ రౌండర్ మహ్మాద్ నబీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర రికార్డు చేశాడు 45 దేశాలపై జట్టు సాధించిన విజయాలలో భాగమయ్యాడు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ ఇలా క్రికెట్ ఆడే పదే పది దేశాలకు అత్యంత ప్రాధాన్యతన ఉంది. అలాంటిది ఏకంగా 45 దేశాలపై ఆఫ్ఘనిసాథన్ జట్టు విజయాలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. ఆఫ్ఘనిస్థాన్ జట్టు విజయాలు సాధించిన 45 దేశాల్లో ఐర్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, శ్రీలంక, బంగ్లాదేవ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పూర్తి స్థాయి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో సభ్య దేవాలు కావడం గమనార్హం. డెన్మార్క్, బహ్రెయిన్, మలేషియా, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, ఇరాన్ తదితర అన్ని దేశాలతోనూ తలపడడం, విజయం సాధించడం జరిగింది.

# క్లిష్ట దశలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎల క్ట్రానిక్స్ విడిభాగాల దిగుమతు లు పెరుగుతుండడం వల్ల దేశీయ సంస్థల ఉత్పత్తి ప్రమా దంలో పడుతుందని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) హెచ్చరించింది. దీనివల్ల స్థానిక కంపెనీల స్థిరత్వంపై ప్రభావం పడుతుందని నివేదికలో పేర్కొంది. సిఐఐ తెలిపిన వివరాల ప్రకారం 'భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ క్లిష్ట దశ లో ఉంది. దిగుమతి ఆధారిత ఉత్పత్తులు పెరుగు తున్నాయి. విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు బదులుగా దేశీయంగా తయారవుతున్న పరికరాలను వినియోగించుకోవాలి. ఈ రంగంలో దేశీయ విలువ జోడింపు 15శాతం వద్దే ఉంది. దీన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ పరిశ్రమ ఊపందుకునేందుకు యేటా 6-8శాతం చొప్పున వృద్ధి నమోదవ్వాలి. ఎంపిక చేసిన విడిభాగాలను స్థానిక కంపెనీలు వినియోగించేలా, అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించేలా పథకాలను రూపొందించాలి. 25-40 శాతం సబ్సిడీతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్ల తయారీని ప్రోత్స హించడానికి ఒకప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కెమెరా మాడ్యూల్స్, డిస్ప్లే మాడ్యూల్స్ తయారీకి అవసర మయ్యే కాంపోనెంట్స్ దిగుమతి సుంకాలను తగ్గించాలి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న నిపుణులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.




# ఎఫ్‌పిఒను భగ్నం చేయాలనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** అమెరికా షార్ట్‌సెల్లర్ గత యేడాది అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు కుట్రపూరితమైనవని చైర్మన్ గౌతమ్ అదానీ పునరుద్ఘా టించారు. తమ మలిదశ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ)ను భగ్నం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ 32వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల వెనక రాజకీయశక్తులు కూడా ఉన్నా యని అదానీ ఆరోపించారు. వీటిని మీడియాలోని ఒక వర్గం మరింత ఎక్కువ చేసి చూపేందుకు ప్రయత్నిం చిందన్నారు. తద్వారా తమ గ్రూప్ ప్రతిష్ఠను దిగజార్చి కంపెనీల మార్కెట్ విలువను కుంగదీయాలని చూశార న్నారు. తమ కంపెనీలను అప్రతిష్ఠ పాల్జేసి ఆర్థికంగా హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే అలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తద్వారా తమ గ్రూప్‌పై మార్కెట్ వర్గాల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశా రని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ నిరాధార ఆరోపణలన్నింటినీ తాము సమర్థంగా ఎదుర్కొన్నామని అదానీ తెలిపారు.



రూ.17,500 కోట్ల రుణ వాయిదాలను ముందస్తుగా చెల్లించి ఇన్వెస్టర్లు, రుణదాతల విశ్వాసాన్ని నిలబెట్టు కోగలిగామని పేర్కొన్నారు. ఎఫ్‌పిఒ విషయంలోనూ తమ కంపెనీ నైతిక విలువలకు కట్టుబడి వ్యవహరించిందని తెలి పారు. రూ.20వేల కోట్లు సమీకరించినప్పటికీ, వాట న్నింటిని తిరిగి ఇచ్చేశామని గుర్తుచేశారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, విలువలతో కూడిన వ్యాపారంపై తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. తమస్థానం లో ఇంకో కంపెనీ ఉన్నా, తిరిగి కోలుకోవడం సాధ్యం అయ్యేది కాదని అదానీ అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఉన్న అధిక ద్రవ్యలభ్యతే తమని కాపాడిందని తెలి పారు. నగదునిల్వలను మరింత పెంచుకోవడం కోసం రూ.40వేల కోట్లు అదనంగా సమీకరించినట్లు వెల్లడిం చారు. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరలినన కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిం దని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు పాల్పడిన ట్లు పేర్కొంది. పన్నల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరీబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రి స్తోందని తెలిపింది.

# హిందూజా ఫ్యామిలీకి జైలు శిక్ష అవాస్తవం!



**ముంబై, జూన్ 24:** హిందూజా కుటుం బానికి ఎటువంటి జైలు శిక్ష పడలేదని వారికి సంబంధించి న అధికార ప్రతినిధి తెలిపారు. హిందూజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందూజా, ఆయన భార్య కమల్ హిందూజా, కుమారుడు అజయ్, కోడలు నమ్రత తమ జెనివా నివాసంలో పనిచేసే భారతీయ వలస దారు సిబ్బందిని వేధించారంటూ స్విస్ కోర్టులో పిటి షన్ వేయగా కోర్టువారికి జైలుశిక్ష విధించినట్లు వార్తలు వచ్చాయి. అయితే హిందూజా కుటుంబంలోని నలు గురు సభ్యులను జైల్లో పెట్టలేదని, వారిపై మానవ అక్రమ రవాణా అభి యోగాలను కోర్టు కొట్టివేసినట్లు హిందూజా అధికార ప్రతినిధి ఒక ప్రక టనలో తెలిపారు. 'స్విస్ పౌరులైన హిందూజా కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు కమల్, ప్రకాశ్ హిందూజా, నమ్రత, అజయ్ హిందూజాలకు ఎలాంటి జైలు శిక్ష, నిర్బంధం విధించలేదు' అని పేర్కొన్నారు. మిగిలిన అభియోగాల్లో దిగువ కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో తాము అపీల్ చేసినట్లు హిందూజా ప్రతినిధి చెప్పారు. 'స్విస్ చట్టాల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పు వచ్చేంత వరకు నిర్దోషిత్వ భావన చాలా ముఖ్యమై నది కాబట్టి దిగువ కోర్టు తీర్పు పని చేయదు' అని వివరిం చారు. తమకు అర్థం కాని స్టేట్‌మెంట్లపై సంతకాలు చేయించారని బాధిత సిబ్బంది కోర్టులోప్రకటించారని, హిందూజా కుటుం బం తమను గౌరవంగా, హుందాగా, కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారని వారంతాసాక్ష్యం చెప్పా రని వివరించారు. స్విస్ న్యాయ ప్రక్రియపై తమకు పూర్తి విశ్వాసంఉందని, సత్యం గెలుస్తుం దని పేర్కొన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఐసిఐసిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. నిఫ్టీ 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 77,341 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.30 పాయింట్లు పెరిగి 23,547 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 43 పాయింట్లు పెరిగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 148 పాయింట్లు పెరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఆటో రంగానికి చెందిన షేర్లు లాభాల్లో కొనసాగడం మార్కెట్లను తిరిగి పుంజుకోవడంలో దోహదపడింది. ఎన్ఎస్ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, హీరోమోటోకార్ప్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బ్రిటానియా, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48గా ఉంది.



# 'హీరో మోటోకార్ప్' ధరల పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన వాహనాల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలు పెంచుతున్నట్లు హీరోమోటోకార్ప్ సోమవారం తెలిపింది. గరిష్టం 1500 రూపాయల వరకు ఈ పెంపు చేపడుతున్నట్లు పేర్కొంది. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరిగినందునే ధరలు పెంచా ల్సి వచ్చిందని హీరో ఓ ప్రకటనలో తెలిపింది. మోడల్‌ను బట్టి, మార్కెట్‌ను బట్టి ఈ పెంపు ఉంటుందని తెలి పింది. హీరోసంస్థ స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, గ్లామర్ వంటి మోటార్ సైకిళ్లతో పాటు జూమ్, డెస్టినీ 125 ఎక్స్‌టెక్ వంటి స్కూటర్లను విక్రయిస్తోంది. హీరో మోటోకార్ప్ షేరు స్వల్ప లాభంతో 5,477 రూపాయల వద్ద ట్రేడవుతోంది.




# వాణిజ్యం

## జిపి ఎకో సొల్యూషన్స్ ఐపిఒ భేష్

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లో జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో బంపర్ లిసింగ్ నమోదు చేసింది. కంపెనీ 298శాతం ప్రీమి యం ధరకు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.375 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దరఖాస్తు చేసుకున్నప్పుడు షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఊహించని రాబడులను సోమవారం అందుకు న్నారు. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సోలార్ కంపెనీ షేర్లు మార్కెట్లో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్ల ధర రూ.393.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత ఐపిఒపై




బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్ల సొమ్ము కేవలం నిమి షాల్లోనే 4 రెట్లు పెరిగింది. వాస్తవానికి ఐపిఒ జూన్ 14న ప్రారంభించబడి జూన్ 19న ముగి సింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొ నేందుకు లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించిన విషయం విదితమే. దీని కింద పెట్టుబడి పెట్టాలంటే ఎవరైనా ఇన్వెస్టర్ కనీసం రూ.1,12,800 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్లను విజ యవంతంగా సమీకరించగా, ఇందుకోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. కంపెనీ జూన్ 13న యాంకర్ ఇన్వె స్టర్ల నుంచి రూ.8,30 కోట్లను సమీకరించింది. ఐపిఒ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉన్న మూడు రోజుల్లో 1187.72 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. చివరి రోజున 856.21 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. రిటైల్ విభాగంలోని ఐపిఒ చివరి రోజున 793 సార్లు సభ్యత్వం పొందగా, మొదటి రోజు 61.92 సార్లు, రెండ వ రోజు 269.59 సార్లు సబ్‌స్క్రిప్షన్ అందు కుంది. కంపెనీప్రమోటర్లు దీపక్ పాండే, అంజు పాండే, ఆస్తిక్‌మణి త్రిపాఠిలకు ఐపిఒకిముందర కంపెనీలో 86.40శాతం వాటా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14